అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 16-2-2023
సమగ్ర తెలుగు దినపత్రిక

పశ్చిమ త్రిపురలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమైన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు...

సంపుటి : 8 సంచిక : 351 Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam www.navatelangana.com 10 పేజీలు వెల : 6.50

బీబీసీ కార్యాలయం ముందు పోలీసుల పహారా...

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌పై విశ్వసనీయత కన్నా ఎక్కువే..

- ఐటీ దాడులు..ఆమోదనీయం కాదు : ప్రముఖ పాత్రికేయుడు ఎన్.రామ్
- ఇవి కచ్చితంగా ప్రతీకార దాడులే..

న్యూఢిల్లీ : బీబీసీపై ఐటీ దాడుల్ని ప్రముఖ పాత్రికేయుడు, 'ద హిందూ' మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ ఎన్.రామ్ తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌కు ఉన్న విశ్వసనీయత కన్నా..బీబీసీ విశ్వసనీయత చాలా చాలా గొప్పదని చెప్పారు. ప్రపంచ మీడియాలో బీబీసీ లాంటి సంస్థ మరోటి లేదన్నారు. ఇంతటి ప్రముఖ సంస్థను ఐటీ దాడులతో బెదిరించటాన్ని, వేధించటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 'ఇండియా : ద మోడీ క్వశ్చన్' డాక్యుమెంటరీ విడుదలను సహించలేక, కేంద్రం బీబీసీపై ప్రతీకారదాడులకు దిగిందని అన్నారు. బుధవారం ప్రముఖ ఆంగ్ల న్యూస్ వెబ్‌పోర్టల్ 'ద వైర్'తో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. బీబీసీని లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థలు సాగిస్తున్న ఐటీ సర్వే..ప్రతీకారం, కక్ష్యసాధింపు తప్ప మరోటి కాదన్నారు. "ఇదెంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదు. ఐటీ సర్వే, సోదాల పేరుతో జరిగేదంతా కూడా మీడియాపై సెన్సార్‌షిప్ తప్ప మరోటి కాదు. బీబీసీని బెదిరించడానికి జరిగిన దాడి. ఇలాంటి చర్యలకు బెదిరిపోయే సంస్థ కాదు బీబీసీ. సెన్సార్‌షిప్ కోసం జరుగుతున్న తతంగం ఇది. మూర్ఖుల

...5లో

కష్టజీవులపై దాడి

మోడీ సర్కార్ విధానాలపై ప్రజలు తిరగబడాలి

- విస్తృత పోరాటాలతోనే సామాన్యుల మనుగడ
- వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభలో వక్తలు

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ హౌరాలోని జ్యోతిబసునగర్ (శరత్‌చంద్ర ఆడిటోరియం)లోని కుమార్ షిరాల్కర్, సారంగధర్ పాశ్వాన్ వేదికపై బుధవారం ఘనంగా ప్రారంభమయ్యింది. అంతకుముందు సంఘం పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షులు రాఘవన్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. బెంగాల్లో వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రారంభమైన అమరవీరుల టార్చ్ ర్యాలీలు ప్రదర్శనగా ఉదయం సభా ప్రాంగణానికి చేరుకున్నాయి. వాటిని నాయకులు విజయరాఘవన్, బిమన్‌బసు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య ఏఐకేఎస్ నాయకులు హన్నన్ మొల్లా, విజూకృష్ణన్, సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అందుకున్నారు.

మాట్లాడుతున్న విజయరాఘవన్

హౌరా నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

కార్మికవర్గం పేదలపై కేంద్రం నిరంతరం దాడి చేస్తున్నదనీ, దేశాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెడుతూ కార్మికులు, వ్యవసాయ కార్మికులను అణగదొక్కుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్ విమర్శించారు. అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న కుట్రపూరిత విధానాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. అప్పుడే సామాన్య ప్రజల మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కరోనా కాలాన్ని ప్రధాని మోడీ పెట్టుబడిదారులకు లాభాలు కుమ్మరించుకునేందుకు ఉపయోగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

మాట్లాడుతున్న వెంకట్

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ప్రతినిధులు

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మహాసభ నిర్వహణ కమిటీలను ప్రతిపాదించి వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. నాలుగు సంఘాల నుంచి సౌహార్ద్ర ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయరాఘవన్ అధ్యక్షోపన్యాసం చేశారు. మోడీ విధానాలతో దేశవ్యాప్తంగా పేదలు మరింత అట్టడుగు స్థాయికి వెళ్లిపోతున్నారనీ, బిలియనీర్లు అంతకంతకూ పెరుగుతున్నారని తెలిపారు. ఉపాధిలేనివారి సంఖ్య 17 కోట్ల నుంచి 35 కోట్లకు చేరిందని వివరించారు. కోవిడ్ కాలం పేదల జీవనంపై తీవ్ర ప్రభావం చూపిందనీ, పెట్టుబడిదారులు దోచుకునేందుకు మోడీ ప్రభుత్వం ఈ కాలాన్ని ఉపయోగించిందని అన్నారు. పేదలు, కూలీలు నరకయాతన అనుభవించారనీ, వారిని కేంద్రం ఆదుకోకపోగా వారిపట్ల అమానవీయ పద్ధతులు అనుసరించిందని విమర్శించారు. ఉపాధి కోల్పోయిన పేదలకు రాయితీలు ఇవ్వకపోగా వారి మరణాలకు కారణమైందని అన్నారు. ఇదేకాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ధనవంతుడిగా అదానీ ఎదిగాడని, మోడీ పూర్తి సహాయ సహకారాలతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను దెబ్బతీస్తున్నదనీ, ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. ప్రపంచీకరణ విధానాలను మరింత వేగవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగాన్ని పూర్తిగా అమ్మేస్తున్నారనీ, ఒకరిద్దరి చేతుల్లో పెడుతున్నారని అన్నారు. దీనికోసం పార్లమెంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు.

మతోన్మాద ఎజెండాతో దోపిడీకి..

ఆర్‌ఎస్‌ఎస్ దాని అనుబంధ సంఘాలను అన్ని రంగాల్లోకి జొప్పిస్తున్నారని తెలిపారు. దోపిడీకి సహకరిస్తున్న బీజేపీ ప్రభుత్వం దాన్ని బయటకు రానీయకుండా ఉండేందుకు మత ఘర్షణలు రెచ్చగొడుతోందని వివరించారు. ఒకవైపు దేశంలో బీజేపీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే కేరళలోని వామపక్ష ప్రభుత్వం అక్కడి ప్రజలను ఆదుకునేందుకు ముందుకొచ్చిందని గుర్తుచేశారు. నగదు బదిలీ ద్వారా ఆకలి సమస్య లేకుండా చేసిందనీ, ఉపాధి కల్పించిందని అన్నారు. దీన్ని కూడా కేంద్రంలోని బీజేపీ తట్టుకోలేకపోతున్నదనీ, రకరకాల వేధింపులకు దిగుతున్నదని తెలిపారు. బీజేపీని గద్దె దించడమే ఏకైక ఎజెండాగా వ్యవసాయ కార్మికులు పోరాటం నిర్వహించాలనీ, ఈ క్రమంలో అందరినీ

...10లో

కొండగట్టుకు రూ.500 కోట్లు

ప్రపంచాన్ని ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుతాం..

- 850 ఎకరాల్లో విస్తరణ పనులు.. 86ఎకరాల్లో సువిశాల పార్కింగ్
- వేలాది మంది ఒకేసారి దీక్ష విరమించేలా వసతులు
- ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణానికి సూచనలు
- 25ఏండ్ల తరువాత తొలిసారి కొండగట్టును దర్శించుకున్న సీఎం కేసీఆర్
- కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు... మీడియా సహా అందరికీ అనుమతి నిరాకరణ

నవతెలంగాణ - కరీంనగర్
ప్రాంతీయ ప్రతినిధి / మల్యాల

"ప్రపంచాన్నే ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా కొండగట్టు అంజన్న కేంద్రాన్ని రూపుదిద్దుతాం.. దేశంలో అతిపెద్ద హనుమాన్ క్షేత్రం ఎక్కడ ఉందంటే కొండగట్టు పేరు తలుచుకునేలా మారుస్తాం. మరో రూ.500 కోట్లు మంజూరు చేస్తాం. వేలాది మంది ఒకేసారి దీక్ష విరమింపజేసేలా వసతులు కల్పిస్తాం. 850 ఎకరాల్లో ఆలయ విస్తరణ, అభివృద్ధి చేపడుతాం. సువిశాలమైన పార్కింగ్ కోసం 86 ఎకరాలు కేటాయిస్తాం. ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణం సహా పుష్కరిణీ, అన్నదాన సత్రం,

...5లో

త్రిపురలో స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలి

వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలి

- ఆస్తులు కోల్పోయినా, హత్యలకు గురైనా కార్యకర్తలు, ప్రజలు ఎర్రజెండాను వదల్లేదు
- వారి నుంచి మనమంతా స్ఫూర్తి పొందాలి : తమ్మినేని వీరభద్రం

త్రిపురలో వామపక్షాలపై బి.జె.పి. హింసాదాడులను అరికట్టాలి
స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరపాలి
సి.పి.ఎం. సభ
CPM

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్రిపురలో నేడు జరిగే ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరపాలని కేంద్ర ఎన్నికల కమిషనర్‌ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలన్నారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలోని దొడ్డి కొమరయ్య హాల్‌లో సభ జరిగింది. నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తమ్మినేని మాట్లాడారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో బీజేపీ ప్రభుత్వం త్రిపురలో అప్రజాస్వామిక పద్ధతులు అనుసరిస్తోందని, ఆ పార్టీ దమనకాండను అరికట్టాలన్నారు. త్రిపురలో ప్రతిపక్షాలతోపాటు వారిని అడ్డుకునే శక్తులను లేకుండా చేయాలని బీజేపీ దుర్మార్గపు ఆలోచన చేస్తుందన్నారు. ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి పట్టిన గతే బీజేపీ చీకటి పరిపాలనకు పడుతుందని హెచ్చరించారు. అదానీ ఆర్థిక అవకతవకలపై హిండెన్ బర్గ్ వెల్లడించినా.. బీజేపీ

...5లో

అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ : అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశించాలంటూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఈ తరుణంలో కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకూర్ వేసిన పిటిషన్‌నూ పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం ఈ నెల 17న విచారించేందుకు అంగీకరించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరుతూ ఆమె తరుపు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్,

...5లో

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

మార్చి 13న పోలింగ్

- ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్ల నియామకం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం జారీచేయనున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 23న నామినేషన్లకు చివరి తేదీ కాగా, 24న స్క్రూట్నీ, 27న నామినేషన్ల

...5లో

టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

కర్నాటక బీజేపీ చీఫ్ నళిన్ కుమార్ కాతీల్ విద్వేష ప్రసంగం

- వారిని వెంటాడి...అడవులకు తరిమేయాలని పిలుపు



న్యూఢిల్లీ : కర్నాటకలో విద్వేష ప్రసంగాలకు బీజేపీ నాయకులు ఆజ్యం పోస్తున్నారు. ఒక వర్గం వారిని లక్ష్యంగా చేసుకొని హిందువుల్ని రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్‌ను వెంటాడి..వెంటాడి చంపాలని కర్నాటక రాష్ట్ర చీఫ్ నళిన్ కుమార్ కాతీల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొప్పాల్ జిల్లాలో యెల్‌బుర్గాలో బుధవారం జరిగిన ఒక సభలో కాతీల్ మాట్లాడుతూ, "మనమంతా శ్రీరాముడి భక్తులం. టిప్పు సుల్తాన్‌కు కాదు. మీరంతా టిప్పు సుల్తాన్‌ను ఆరాధిస్తారా? శ్రీరాముడ్ని ఆరాధిస్తారా? చెప్పండి. ఈ రాష్ట్రానికి కావాల్సింది హనుమంతుడి భక్తులు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ కాదు. టిప్పు సుల్తాన్ భకులు, ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు. వెంటాడి చంపేయండి" అంటూ తీవ్రమైన

...5లో

పట్టాలు తప్పిన గోదావరి

తప్పిన పెనుముప్పు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అంకుషాపూర్‌వద్ద ఘటన

నవతెలంగాణ - ఘట్కేసర్

గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727) రైలుకు పెను ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న రైలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్‌కు చేరుకోగానే పట్టాలు తప్పింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులంతా ఊపిరిపీల్చుకున్నారు. వివరాల్లోకెళ్తే.. మంగళవారం సాయంత్రం 5.25 గంటలకు విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం ఉదయం 6.09 గంటలకు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని అంకుషాపూర్ వద్దకు చేరుకోగా ప్రమాదవశాత్తు 6 బోగీలు అదుపు తప్పాయి. ఎస్1 నుంచి ఎస్4 తో పాటు 2 జనరల్ బోగీలు పట్టాలు తప్పాయి. రైలు పట్టాలు తప్పగానే పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులంతా ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. సమాచారం తెలుసుకున్న రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అదుపు తప్పిన 6 బోగీలను ఉదయం 8 గంటలకు రైల్వే అధికారులు విడదీసి

...5లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

బిజినెస్

ఎగమతులు డీలా

- ఎగిసిన వాణిజ్య లోటు

న్యూఢిల్లీ: భారత ఉత్పత్తులకు విదేశాల్లో గిరాకీ తగ్గిపోతోంది. మరో వైపు ప్రపంచ దేశాల ఉత్పత్తులతో పోటీ పడలేకపోవడం, గ్లోబల్ డిమాండ్ లోనూ స్తబ్దత నేపథ్యంలో ప్రస్తుత ఏడాది జనవరిలో దేశ ఎగుమతులు 6.58 శాతం పతనమై 32.91 బిలియన్ డాలర్లకు పరిమిత మయ్యాయి. దిగుమతులు 3.63 శాతం తగ్గి 50.66 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. దీంతో దేశ వాణిజ్య లోటు 17.75 బిలియన్ డాలర్ల కు ఎగిసి.. 12 మాసాల గరిష్ట స్థాయికి చేరింది. 2022 జనవరిలో వాణిజ్య లోటు 17.42 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఏప్రిల్ నుంచి జనవరి కాలంలో భారత సరుకు ఎగుమతులు 8.51 శాతం పెరిగి 369.25 బిలియన్ డాలర్లుగా నమోద య్యాయి. ఇదే సమయంలో దిగుమతులు ఏకంగా 21.89 శాతం ఎగిసి 602.20 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో గడిచిన పది మాసాల్లో దేశ వాణిజ్య లోటు 233 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. 2022 డిసెం బర్‌లో ఎగుమతులు 12.2 శాతం తగ్గి 34.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గడిచిన పది మాసాల్లో ముఖ్యంగా ఇంజనీరింగ్, ముడి ఇనుప ఖనిజం, ప్లాస్టిక్, లినోలియమ్, రత్నాలు, అభరణాల ఎగుమతుల్లో ప్రతికూల వృద్ధి చోటు చేసుకుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. గడిచిన ఏప్రిల్- జనవరి కాలంలో బంగారం దిగుమతులు 11.26 శాతం తగ్గి 29 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో పసిడి దిగుమతులు 40.35 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

రుణాలపై వడ్డీ రేట్లు పెంపు

- ఎఫ్డీలపైనా సవరింపు
- ఎస్బీఐ వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) రుణాలపై వడ్డీ రేట్లను పెంచింది. అదే విధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా వడ్డీ రేట్లను సవరించుతూ నిర్ణయం తీసుకుంది. గతవారం ఆర్బీఐ రెపోరేటును మరో 25 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఎస్బీఐ జారీ చేసిన రుణాలపై వడ్డీరేటును 10 బేసిస్ పాయింట్లు (0.10%) పెంచింది. ఈ రేట్లు తక్షణమే అమల్లోకి వస్తాయని ఎస్బీఐ బుధవారం వెల్లడించింది. దీంతో మూడు నెలల గడువు గల రుణాలపై ఎంసీఎల్ఆర్ 8 నుంచి 8.10 శాతానికి పెరిగింది. ఆరు నెలలు, ఏడాది గడువు గల రుణాలపై ఎంసీఎల్ఆర్ 8.40, నుంచి 8.50 శాతానికి చేర్చింది. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ఈ రేట్లు అమల్లో ఉంటాయి. సిబిల్ స్కోర్ ఆధారంగా ఆయా వ్యక్తులకు బ్యాంక్‌లు వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. సిబిల్ స్కోర్ 800 పాయింట్లు అంతకంటే ఎక్కువగా ఉంటే గృహ రుణాలపై కనీస వడ్డీరేటు 9.15 శాతం అమలు అవుతుంది. రిస్కు పెరిగినా కొద్ది వడ్డీ రేట్లు పెరుగుతాయి. సిబిల్ స్కోర్ 750 -799 మధ్య ఉంటే వడ్డీరేటు 9.25 శాతం, సిబిల్ స్కోర్ 700-749 మధ్య ఉంటే వడ్డీరేటు 9.35 శాతం, 650-699 మధ్య ఉంటే వడ్డీరేట్లు 9.45 శాతంగా నిర్ణయిస్తుంది. మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక ఆఫర్లలో వడ్డీ రేట్లలో తగ్గుదల ఉంటుంది.ఫిక్స్‌డ్ డిపాజిట్ల(ఎఫ్‌డీ) ను ఆకర్షించడానికి కూడా ఎస్బీఐ వడ్డీ రేట్లను పెంచింది. రూ.2 కోట్ల లోపు ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. బ్యాంకు 400 రోజుల నిర్దిష్ట కాలవ్యవధి ఎఫ్‌డీ పథకంపై గరిష్టంగా 7.10 శాతం వడ్డీ అందించనున్నట్లు వెల్లడించింది. ఈ పథకం 2023 మార్చి 31 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల కాలవ్యవధి గల ఎఫ్‌డీలపై 3 శాతం నుంచి 7 శాతం వరకు వడ్డీని అందిస్తోన్నట్లు ఎస్బీఐ పేర్కొంది. సీనియర్ సిటిజన్లకు గరిష్టంగా 7.5 శాతం వడ్డీ రేటును అందించాలని నిర్ణయించింది.

రెండేండ్లలో బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ విలీనం

న్యూఢిల్లీ : వచ్చే ఏడాది ముగింపు నాటికి ప్రభుత్వ రంగ టెలికం కంపెనీలు బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌ల విలీన ప్రక్రియ పూర్తి కావొచ్చని టెలికం శాఖ తెలిపింది. ఇందుకోసం న్యాయ సమస్యలను ఎదుర్కోవడానికి కన్సల్టింగ్ సంస్థ అడ్వైజర్‌ను నియమించుకోనున్నట్లు తెలిపింది. ఈ విలీన ప్రక్రియ ముందుకు సాగడానికి ఎంటీఎన్ఎల్‌ను డిలిస్టింగ్‌ను చేయనున్నట్లు పేర్కొంది. ఈ రెండు సంస్థలను విలీనం చేయడానికి దశాబ్ద కాలం నుంచి టెలికం శాఖ ప్రయత్నిస్తోంది. ఎంటీఎన్ఎల్ ప్రస్తుతం ఢిల్లీ, ముంబయిలో మొబైల్ నెట్‌వర్క్ సేవలనందిస్తుంది.

దక్షిణాఫ్రికా టూరిజంలో హైదరాబాద్ కీలకం

హైదరాబాద్ : దక్షిణాఫ్రికా పర్యాటకాభివృద్ధిలో హైదరాబాద్ కీలకంగా ఉందని దక్షిణాఫ్రికా టూరిజం ఎంఈఈఎస్ఏ హబ్ హెడ్ నీలిస్వా ఎన్కాని పేర్కొన్నారు. భారత దేశ మార్కెట్‌లో తమకు హైదరాబాద్ మూడో అతిపెద్ద ఆధారంగా ఉందని పేర్కొన్నారు. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. దక్షిణాఫ్రికా 2022లో భారతీయులకు ప్రముఖ ప్రయాణ గమ్యస్థానాలలో ఒకటిగా అవతరించిందన్నారు. తమ దేశాన్ని తదుపరి సాహస గమ్యస్థానంగా ఎంచుకుంటున్నారన్నారు. గత ఏడాదితో పోలిస్తే భారత్ నుంచి ప్రయాణికులు 200 శాతానికి పైగా పెరిగారన్నారు. గతేడాది నవంబర్ వరకు దాదాపు 50,000 మంది భారతీయులకు స్వాగతం పలికామన్నారు. ఈ వృద్ధిని మరింత పెంచడానికి, దక్షిణాఫ్రికా టూరిజం ఫిబ్రవరి 13 నుంచి 16 మధ్య ప్రధాన నగరాలైన కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, ముంబయిలలో రోడ్ షోలను నిర్వహిస్తుందన్నారు.

పిట్టీ ఇంజనీరింగ్ లాభాల్లో వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో పిట్టీ ఇంజనీరింగ్ నికర లాభాలు 5 శాతం పెరిగి రూ.12.13 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.11.60 కోట్ల లాభాలు నమోదు చేసినట్లు ఆ కంపెనీ పేర్కొంది. ఇదే సమయంలో రూ.265 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ3లో 10 శాతం తగ్గి రూ.239 కోట్లుగా చోటు చేసుకుంది. కాగా ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.1.50 డివిడెండ్‌ను ప్రతిపాదిస్తూ కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు.

మేక్ మై ట్రిప్ 300 పైగా ప్యాకేజీలు

న్యూఢిల్లీ : ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ మేక్ మై ట్రిప్ పెళ్లైన దంపతుల కోసం 300 పైగా కస్టమైజ్డ్ హనీమూన్ ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా 26 గమ్యస్థానాలు ఉన్నాయని పేర్కొంది. ఇందులో విభిన్నరకాల బడ్జెట్ ప్యాకేజీలున్నాయని పేర్కొంది. దేశీయంగా రూ.24,999 నుంచి, అంతర్జాతీయంగా రూ.44,999 నుంచి ప్యాకేజీలు ప్రారంభమవుతాయని పేర్కొంది.

పెరిగిన ఐస్‌మేక్ రిఫ్రిజరేషన్ అమ్మకాలు

హైదరాబాద్ : ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ 2022 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 248.87 శాతం వృద్ధితో రూ.4.43 కోట్ల లాభాలు సాధించినట్లు తెలిపింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో 1.27 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.48.86 కోట్లుగా ఉన్న నికర అమ్మకాలు.. క్రితం త్రైమాసికంలో 36.48 శాతం పెరిగి రూ.66.68 కోట్లకు చేరాయి.

ధరణి పేరుతో భూ దందాలు

సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలి

- దొంగల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి : హాత్ సే హాత్ పాదయాత్రలో రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ డెస్క్

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ సుపరిపాలన అందించే దుకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రాబోవు ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, కొత్తవాడ, ధర్మాపురం, విసునూరు, పాలకుర్తి వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మోసగాళ్లు, దొంగలు పాలిస్తున్నారని ఆరోపించారు. పౌరుషాల గడ్డ పాలకుర్తి నేడు అవమానానికి గురవుతుందని అన్నారు. టీడీపీలో అన్ని పదవులు అనుభవించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు.. నమ్మిన వ్యక్తులను, పార్టీని మోసం చేయడంలో ఘనుడని విమర్శించారు.

ధరణి పేరుతో భూ దందాలకు పాల్పడి వేలాది ఎకరాల భూములను ఆక్రమించుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ జెండాను పాలకుర్తిలో ఎగురవేసి ఎర్రబెల్లిని ఇంటికి సాగనంపాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన రిజర్వాయర్ పనులు నేటికీ పూర్తి కాలేదని, కమిషన్ల కోసమే నిధులను రెట్టింపు చేశారని ఆరోపించారు. పాలకుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తే ఇక్కడ యువతకు ప్రశ్నించేతత్వం వస్తుందనే అక్కసుతో మంజూరుకు కృషి చేయడం లేదన్నారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేస్తామని, ఏకకాలంలో రూ.2 లక్షల పంట రుణాలను మాఫీ చేస్తామని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్స్ అందిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇస్తామని, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. యాత్రలో.. పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి బాలలక్ష్మి, శోభారాణి, కుమార్‌రావు, డీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, టీపీసీసీ మెంబర్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, సీనియర్ నాయకులు దొమ్మాటి సాంబయ్య, బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లఖింపూరి ఖేరి కేసు

మరో 8మందికి మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ : లఖింపూరి ఖేరి కేసులో 8మంది నిందితులకు అలహాబాద్ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అక్టోబర్ 3, 2021న లఖింపూరి వద్ద చోటుచేసుకున్న హింసలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు హత్యకు గురయ్యారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 8మంది నిందితులకు లక్నో బెంచ్ ధర్మాసనం మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. కేంద్ర సహాయ మంత్రి కుమారుడు, ప్రధాన నిందితుడు ఆశిష్ మిశ్రా సైతం ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నాడు. ఉత్తరప్రదేశ్, న్యూఢిల్లీలో ఉండరాదని సుప్రీంకోర్టు అతడికి నిబంధనలతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. తాజాగా బెయిల్ పొందిన వారిలో మాజీ కేంద్రమంత్రి అఖిలేష్ దాస్ మేనల్లుడు అంకిత్ దాస్ కూడా ఉన్నాడు. ఆశిష్ మిశ్రాకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల్ని ఆధారంగా చేసుకొని నిందితులు అలహాబాద్ కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రాజేశ్ సింగ్ చౌహాన్ ధర్మాసనం 8మంది నిందితులకు కూడా మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేసింది. బాధితుల తరపు వాదనలు వినిపించిన న్యాయవాదుల బృందం నిందితులకు బెయిల్ ఇవ్వరాదంటూ కోర్టును కోరాయి. కేసుపై తదుపరి విచారణలో మధ్యంతర బెయిల్‌పై విచారణ జరుపుతామని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు నిందితుల బెయిల్ గడువు పెంచాలా? లేదా? అన్నది నిర్ణయిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా లఖింపూరి వద్ద అక్టోబర్ 3, 2021న రైతులు పెద్ద సంఖ్యలో నిరసనలు చేపట్టారు. శాంతియుతంగా నిరసనలు చేపడుతున్న రైతులు, అక్కడికి వచ్చిన జర్నలిస్టులపైకి కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా, అతడి అనుచరులు దాడికి తెగబడ్డారు. తాను నడుపుతున్న మహింద్రా థార్ వాహనంతో నిరసనకారులపైకి దూసుకెళ్లాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ అనేకమంది రైతులు చనిపోయారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొని..పెద్ద ఎత్తున హింసకు దారితీసింది. ఈ కేసులో ఆశిష్ మిశ్రా, ఆయన మద్దతుదారుల్ని నిందితులుగా పేర్కొంటూ పోలీసులు అరెస్టు చేశారు.

ఇటుక బట్టీల్లో దారుణం

- బాలికలపై లైంగిక వేధింపులు
- జీతాలివ్వకుండా ఇబ్బందులు
- 72 మంది ఒడిషా లేబర్‌తో వెట్టిచాకిరీ
- ఒడిషా సీఎంఓకు ఫిర్యాదు చేసిన కార్మికులు
- అక్కడి నుంచి సంగారెడ్డి కలెక్టర్‌కు ఈ-మెయిల్
- విచారించిన లేబర్ అధికారులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇటుకబట్టీల్లో దారుణం జరిగింది. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం దర్గాతండాలో ఇటుకబట్టీ నిర్వహించే యజమాని దాష్టీకానికి ఒడిషా కార్మికులు బలిపశువులయ్యారు. కార్మికులతో వెట్టి చేయిస్తూ ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. చైల్డ్ ప్రొటెక్షన్, కార్మిక శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్గా తండాకు చెందిన సర్పంచ్ ఎస్ఆర్‌కే బ్రిక్స్ పేరిట నిర్వహించే ఇటిక బట్టీల్లో పనిచేసేందుకు ఒడిషాకు చెందిన 72 మంది కార్మికులను తీసుకొచ్చారు. ఏడు నెలలుగా బట్టీల్లో పనిచేయిస్తు న్నారు. నాలుగు నెలలుగా కార్మికులకు జీతాల్వికుండా యజమాని ఇబ్బందులకు గురి చేశారు. ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికుల కుటుంబాల్లో మైనర్ పిల్లలు కూడా ఉన్నారు. వేతనాలివ్వకపోవడమే కాకుండా మైనర్లు అయిన ఆడపిల్లలపై లైంగికంగా వేధింపులకు పాల్పడటంతో విసుకు చెందిన కార్మికులు ఒడిషా సీఎంఓకు పిర్యాదు చేశారు.

కార్మికుల ఫిర్యాదుకు స్పందించిన ఒడిషా అధికారులు.. తెలంగాణ రాష్ట్ర సీఎస్, కార్మిక శాఖ అధికారులకు మెయిల్ రూపంలో ఫిర్యాదు చేశారు. దీంతో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.శరత్‌కు రాష్ట్ర అధికారుల నుంచి మెయిల్ వచ్చింది. వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా లేబర్ అధికారులు, స్త్రీ సంక్షేమ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు యాదయ్య, రత్నం, నవనీతతో పాటు నారాయణఖేడ్ పోలీసులు బుధవారం ఇటుకబట్టీ వద్ద విచారించారు. ఒడిషా కార్మికుల్ని కలిసి యజమాని పెట్టిన ఇబ్బందుల గురించి ఆరా తీశారు. జీతాలివ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం, బెదిరించడమే కాకుండా ఏడుగురు బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు కార్మికులు వివరించారు. విచారణకు వచ్చిన అధికారుల ముందు బాధిత కార్మికులు గోడు వెళ్లబోసుకున్నారు. కార్మికులు చెప్పిన వివరాలను పరిశీలించిన అధికారులు ఎస్ఆర్‌కే బ్రిక్స్ ఇటుకబట్టీని సీజ్ చేశారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి నవనీత ఫిర్యాదు మేరకు ఇటుకబట్టీ యజమానితో పాటు మరో ముగ్గురిపై బాల కార్మిక చట్టాల ఉల్లంఘనతో పాటు లైంగిక వేధింపులకు సంబంధించిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇటుకబట్టీలో పనిచేస్తున్న 72 మంది కార్మికుల్ని అధికారులు ఒడిషాకు పంపారు.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో గౌతమ్ మల్హోత్రాకి కస్టడీ

14 రోజుల పాటు రిమాండ్

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ కేసుపై రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరిగింది. గౌతమ్ మల్హోత్రాకి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మనీ లాండరింగ్ కేసులో బుధవారంతో ఈడి కస్టడీ ముగియడంతో గౌతమ్ మల్హోత్రాని కోర్టులో హాజరు పర్చారు. కేసు దర్యాప్తు పురోగతిని కోర్టుకు వివరించి మల్హోత్రాని 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది.

ఈడీ వాదనతో ఏకీభవించిన రౌస్ అవెన్యూ కోర్టు, 14 రోజుల కస్టడీ విధించింది. అనంతరం తీహార్ జైలుకు గౌతమ్ మల్హోత్రాను పోలీసులు తరలించారు. తదుపరి విచారణ మార్చి 1కి వాయిదా వేశారు. ఫిబ్రవరి 8న గౌతమ్ మల్హోత్రాని ఈడీ అరెస్ట్ చేసింది.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా అటవీ కార్యాలయం, వరంగల్

ఇ-టెండర్ ప్రకటన

అటవీ అధికారి వరంగల్ 20222-23లో నర్సంపేట రేంజ్ వరంగల్ జిల్లా అశోక్నగర్ సెక్షన్లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్/ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ క్వార్టర్ నిర్మాణం కోసం ఇ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. పూర్తి టెండరు ప్రకటన కొరకు, ఆన్ లైన్ లో పాల్గొనుటకు https://tender.telangana.gov.in వెబ్ సైట్ ను తేది 16.02.2023 నుండి 24.02.2023 వరకు సంప్రదించగలరు. ఇతర వివరముల కొరకు సూపరింటెండెంట్ - 98485 19551, టెక్నికల్ అధికారి - 9398810058 చూడగలరు.

సం/- జిల్లా అటవి అధికారి
వరంగల్

DIPR R.O.No. 3519 - DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంబి ఇన్‌ట్రా డివిజన్ వారి కార్యాలయం, నాగర్‌కర్నూల్

ఎన్ఐటి నెం.01 నుండి 02/2022-23 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు** తేది:09-02-2023

1)దిగువ పేర్కొన్న రెండు (02) పనుల నిమిత్తం టెండర్లను ఆహ్వానిస్తున్నాం. నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి మండలంలోని గుడ్లనార్వ గ్రామంలోని ఎంపియుపిఎస్‌లో మౌలిక వసతుల కల్పనతో పాటుగా మరమ్మతులను రూ.41.78 లక్షల అంచనా వ్యయంతో (మొదటి కాల్) చేపట్టాల్సి ఉంటుంది. 2)నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి మండలంలోని సల్కర్‌పేట్ గ్రామంలోని ఎంపియుపిఎస్‌లో మౌలిక వసతుల కల్పనతో పాటుగా మరమ్మతులను రూ.41.10 లక్షల అంచనా వ్యయంతో (మొదటి కాల్) చేపట్టాల్సి ఉంటుంది. బిడ్ యొక్క అప్‌లోడ్ 17-02-2023, మధ్యాహ్నం గం.3-00కు ప్రారంభమవుతుంది మరియు 24-02-2023, సాయంత్రం గం.5-00కు ముగుస్తుంది. పూర్తి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ యొక్క మార్కెట్ ప్లేస్ యొక్క వెబ్‌సైట్ www.tender.telangana.gov.in నుండి పొందవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఎంబి-ఇన్‌ట్రా-ఎన్‌జికెఎల్

DIPR R.O.No.3518-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఎన్ఐటి నెం. 08/డిఐ/ఎడిడ్/ఇఇ/ఆర్&బి/పిఎన్ఎల్‌జి/2022-23 తేది:09-02-2023

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐడిఓసిలో ఆడియో సిస్టమ్ ఏర్పాటుతో పాటు ఇన్‌స్టలేషన్ చేసేందుకు రూ.50.00లక్షల అంచనా వ్యయంతో, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐడిఓసిలో వీడియో సిస్టమ్ ఏర్పాటుతో పాటు ఇన్‌స్టలేషన్ చేసేందుకు రూ.12.00లక్షల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఆన్‌లైన్ ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నాం. పూర్తి వివరాల కోసం టెండరర్లంతా టెండర్ షెడ్యూల్‌ను https://tender.telangana.gov.in వెబ్‌సైట్ వద్ద సందర్శించి డౌన్‌లోడ్ చేసుకోవాలి. టెండర్లను స్వీకరించుటకు చివరి తేది:20-02-2023, మధ్యాహ్నం గం.3-30 వరకు.

సం/- డిస్ట్రిక్ట్ (ఆర్&బి) అధికారి, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), జయశంకర్ భూపాలపల్లి: ములుగు

DIPR R.O.No.3516-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, గద్వాల్

55 నుండి 56/2022-2023, **ఇ.ప్రొక్యూర్మెంట్ టెండర్** తేది:8-2-2023

1) ఆర్ డి ఎస్ గొండిమల్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం స్టేజ్-I కు 35 HP VT పంప్ సెట్స్ ప్యానెల్ బోర్డు, కేబుల్స్ మరియు స్టేజ్-II కు కొత్త 35 HP HCF పంప్ సెట్స్, ప్యానెల్ బోర్డు మరియు Suction పైప్స్ మార్పుల గురించి 2) జవహర్ నెట్టెంపాడు ప్రాజెక్ట్ కు లైట్స్ ఏర్పాటు చేయుట గురించి (2 పనులు) అంచనా విలువ : 62.14 లక్షల టెండర్ డాక్యుమెంట్ లభించు తేది: 16.02.2023 ఉదయం 11.00 గంటల నుండి. సంబంధిత పర్యవేక్షక ఇంజనీర్ వారి చిరునామా: పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్ గద్వాల్ మిగతా వివరములకు తెలంగాణ రాష్ట్ర "ఇ" ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in ను చూడగలరు.

సం/- పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్ గద్వాల్ - 509 125

DIPR R.O.No.3514-DP/CL/ADVT/1/2022-23

HDFC BANK
We understand your world

రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్(వెస్ట్), ముంబయి-400 013 మరియు దీని యొక్క ఒక్క కార్యాలయం : రిటైల్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ ఎట్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, మొదటి అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కంజూర్‌మార్గ్ (ఈస్ట్), ముంబయి-400 042.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వద్ద తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన సమాచారం మరియు బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("ద బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ స్వభావం/సెక్యూరిటీలపై ఓవర్‌డ్రాఫ్ట్‌ల రూపంలో రుణ సౌకర్యం పొందిన సెక్యూరిటీలకు సంబంధించి దిగువ విధంగా చూపబడినవి.

లోన్ అగ్రిమెంట్ ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణంగా, దిగువ పేర్కొన్న రుణ ఖాతా నెంబర్లు డెలిన్క్వెంట్ స్టేటస్‌గా మారాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ నుంచి అనేక నోటీసులు పంపడం జరిగింది, చివరిగా దిగువ చూపబడిన తేదీల్లో సేల్ నోటీసు పంపబడింది. దిగువ పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని 7 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్లయితే బ్యాంక్ వారు ఇకపై ఎలాంటి నోటీసు జారీ చేయకుండా తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించనున్నారు.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు పట్టించుకోలేదు మరియు విఫలమయ్యారు కాబట్టి లోన్ అగ్రిమెంట్ ప్రకారం రుణగ్రహీత బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూరిటీలను తమకు ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకొని **23, ఫిబ్రవరి,2023** లోపు బకాయిలను రాబట్టుకునే క్రమంలో విక్రయించనున్నారు/డిస్పోజ్ చేయనున్నారు. రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా ఏ క్షణంలోనైనా బ్యాంక్ వారు తనఖాపెట్టిన సెక్యూరిటీల విలువ స్టాక్ మార్కెట్ అనుగుణంగా తగ్గినట్లయితే ఒక (1) రోజు లోపు సదరు సెక్యూరిటీలను ఎలాంటి నోటీసు ఇవ్వకుండా విక్రయించే అధికారం బ్యాంక్ వారికి ఉంటుందని తెలియజేయనైనది. తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించిన తర్వాత కూడా బ్యాంక్‌కు రావాల్సిన బకాయి మొత్తం సరిపోకపోయినట్లయితే మిగతా మొత్తాన్ని రుణగ్రహీత/లు బ్యాంక్‌కు చెల్లించాల్సి ఉంటుంది.

క్ర సం.	లోన్ అకౌంట్ నెంబర్	రుణగ్రహీత పేరు	12, ఫిబ్రవరి,2023 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.ల్లో	సేల్ నోటీసు తేదీ
1	XXXX3004	పల్లపోతు సత్యనారాయణ రావు	75,159.67	14. ఫిబ్రవరి,2023
2	XXXX3099	తోట వెంకట నాగ భాస్కర రావు	306,585.13	14. ఫిబ్రవరి,2023
3	XXXX0276	ఎస్ సోమశేఖర్	90,714.61	14. ఫిబ్రవరి,2023
4	XXXX1483	ప్రవీణ్ కుమార్ సిద్ధాంతి	2,025.15	14. ఫిబ్రవరి,2023
5	XXXX0115	అంబికా ప్రసాద్ సాంఘి	311,319.81	14. ఫిబ్రవరి,2023
6	XXXX2570	కుమార్ శ్యామ్‌సుందర్ అశ్వాని	123,270.48	14. ఫిబ్రవరి,2023
7	XXXX9329	గొల్ల తేజ	70,677.97	14. ఫిబ్రవరి,2023
8	XXXX2406	సనత్ కుమార్ మహేశ్వరి	696,922.30	8. ఫిబ్రవరి,2023
9	XXXX4797	ఎస్ సి గీతా సుధా	248,377.03	14. ఫిబ్రవరి,2023
10	XXXX2692	పొన్న పల్లవి	1,774,376.40	14. ఫిబ్రవరి,2023

తేది: 16-02-2023
ప్రదేశం: తెలంగాణ

సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి 27, జి బ్లాక్, బంద్రా కుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జెనెరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

వేలం- ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు దిగువ సూచించినట్లు బంగారు ఆభరణాలు/వస్తువుల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. రుణగ్రహీత/లు వాయిదాలు మరియు బాకీయున్న బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు ఫలితంగా ఏదైతే బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/లను కోరుతూ బ్యాంకు నోటీసులను జారీచేసింది. అయితే, రుణగ్రహీత/లు వారి బాకీయున్న బకాయిలను తిరిగిచెల్లించుట/క్లియర్ చేయుటలో విఫలం చెందియున్నందున, బ్యాంకుపేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేస్తుంది. దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం దిగువ ఇచ్చిన ప్రదేశాల వద్ద నిర్వహించబడును.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం ఇచ్చట నిర్వహించబడును:

తేది: 24 ఫిబ్రవరి-2023 & 27 ఫిబ్రవరి-2023 & 28 ఫిబ్రవరి-2023 సమయం: ఉ.11.00 గం.లు, ప్రదేశం: సంబంధిత బ్రాంచి ఆవరణలలో

ApplApac	వినియోగదారుని పేరు	రాష్ట్రం	సబ్ లోకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2162232	అగర్వాల్ అభిషేక్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్ పటేల్ రోడ్	151.20	28-Feb-23
GLN2386095	అన్నెబోయిన రాజు	తెలంగాణ	హైదరాబాద్	అర్మూర్	45.50	24-Feb-23
GLN2096190	బాచు చిన శ్రీనివాస రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫోర్డు ప్లాజా	15.70	28-Feb-23
GLN2151933	బండ వెన్నెల	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	45.70	27-Feb-23
GLN2304685	చెన్నారెడ్డి దీపిక	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	23.20	27-Feb-23
GLN2320412	చెరుకుపల్లి ప్రేమ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్ నగర్	18.80	24-Feb-23
GLN2078477	ధోని సురేష్	తెలంగాణ	హైదరాబాద్	అర్మూర్	11.70	24-Feb-23
GLN2200952	ఎలేగేటి స్వప్న	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	30.60	27-Feb-23
GLN2265152	ఫర్హీన్ బేగం	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	14.60	28-Feb-23
GLN2167835	గజ్జల మధుసూధన్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	24.20	24-Feb-23
GLN2412661	కాట్రపల్ శ్రీను	తెలంగాణ	హైదరాబాద్	ఎఎస్‌రావు నగర్	20.40	27-Feb-23
GLN2257519	కొల్లిబోయన ఉషా	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	37.00	28-Feb-23
GLN2125943	మల్గాని మమత	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	122.60	28-Feb-23
GLN2125962	మల్గాని మమత	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	137.20	28-Feb-23
GLN2418503	మారం పవన్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	398.10	24-Feb-23
GLN2395251	మహ్మద్ ఉస్మాన్ పాషా	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	37.50	24-Feb-23
GLN2396769	మహ్మద్ జైనుద్దీన్	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	116.10	27-Feb-23
GLN2338837	ముంద్రు శ్యామ్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	38.40	28-Feb-23
GLN2409815	నడిపల్లి రాజ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	హిమాయత్ నగర్	68.50	28-Feb-23
GLN2415047	నక్కి సాయి రాం	తెలంగాణ	హైదరాబాద్	పటాన్‌చెరు	9.70	24-Feb-23
GLN2268883	నూనె పిలుపు	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	26.30	24-Feb-23
GLN2354843	పి. అరుణ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	18.50	28-Feb-23
GLN2213809	పానుగంటి శిరీష	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	19.90	27-Feb-23
GLN2150985	పోట్లూరి వీర నాగ సతీష్	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	45.10	27-Feb-23
GLN1883215	ఆర్. రాజ్ కిరణ్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్‌ఇఎల్ టౌన్స్	35.70	24-Feb-23
GLN2211377	సాల్మోన్ రాజు ఉలన్‌కోట	తెలంగాణ	హైదరాబాద్	కావేరి హిల్స్	28.90	24-Feb-23
GLN2235974	శేషగిరి రావు సాంతి	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	39.30	27-Feb-23
GLN1656900	శివ్ గణేష్ అగర్వాల్	తెలంగాణ	హైదరాబాద్	హిమాయత్ నగర్	48.30	28-Feb-23
GLN2315080	శ్రీనివాస్ సిందం	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	41.20	27-Feb-23
GLN2419262	శ్రీనివాస్ సిందం	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	51.50	27-Feb-23
GLN2237137	సుధాకర్ తిరవియం	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్‌ఇఎల్ టౌన్స్	13.10	24-Feb-23
GLN2365625	సునిల్ కుమార్ పట్నాయక్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్ పటేల్ రోడ్	11.10	28-Feb-23
GLN2267545	సయ్యద్ ఖుదా బక్ష్ మహాదేవి	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	32.50	27-Feb-23
GLN2402620	తాడి జ్యోతిప్రియ	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్‌ఇఎల్ టౌన్స్	14.00	24-Feb-23
GLN2060540	ఏదుల్ల రాధిక	తెలంగాణ	హైదరాబాద్	అర్మూర్	27.10	24-Feb-23
GLN1792487	వి. నర్సింగ్ రావు	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	63.52	28-Feb-23
GLN1731774	బొజ్జ రవి	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	258.70	27-Feb-23
GLN1766536	బొజ్జ రవి	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	80.00	27-Feb-23
GLN2388310	చిల్లకూరి సాయి సంజన రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	258.80	27-Feb-23
GLN2349850	చిరుమామిళ్ల చక్రవర్తి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	43.10	24-Feb-23
GLN2411039	దూదేకుల జాఫర్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్‌ఇఎల్ టౌన్స్	14.50	24-Feb-23
GLN2112538	ఫర్హాన్ అలీ రజ్వి మీర్	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	49.60	27-Feb-23
GLN2437270	జి. శ్రీలత	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	24.00	27-Feb-23
GLN2265524	జి. మహేష్	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	28.90	28-Feb-23
GLN1755122	గండె నాగరాజు	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	45.30	28-Feb-23
GLN2429468	గణేష్ బండారి	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	63.30	27-Feb-23
GLN2431260	గొడిసెల నాగార్జున	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	68.60	27-Feb-23
GLN2375463	గుట్టల శివ	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	13.90	28-Feb-23
GLN2165760	కె. వెంకటయ్య	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	32.90	27-Feb-23
GLN2275082	కనపర్తి పవన్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్‌ఇఎల్ టౌన్స్	20.40	24-Feb-23
GLN2179376	కంద్రేకుల సత్యఫణికుమార్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	37.30	28-Feb-23
GLN2345557	కప్పెర సురేష్ బాబు	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	22.00	27-Feb-23
GLN2188610	కటింగు వంశీ	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	24.30	24-Feb-23
GLN2312387	కంది యాదిరెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	68.70	27-Feb-23
GLN2261029	కోట ప్రసాద్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	30.80	28-Feb-23
GLN2261014	కోట ప్రసాద్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	85.00	28-Feb-23
GLN2012084	కుంతిపురం లక్ష్మీనర్సింహ్మా వరప్రసాద్	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	18.70	28-Feb-23
GLN1710035	మేడిశెట్టి రామచంద్రం	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	155.10	27-Feb-23
GLN2294072	మేడిశెట్టి రామచంద్రం	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	139.20	27-Feb-23
GLN2406961	మేడిశెట్టి రామచంద్రం	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	269.20	27-Feb-23
GLN2399911	మరుపల్లి ప్రవీణ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	31.20	28-Feb-23
GLN2443675	మరుపల్లి ప్రవీణ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	33.10	28-Feb-23
GLN2268362	మహ్మద్ సమీర్	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	32.90	28-Feb-23
GLN2387507	మహ్మద్ గఫూర్	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	17.50	27-Feb-23
GLN2451661	మూడావత్ మోహన్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	23.20	28-Feb-23
GLN2197978	మూల సంకీర్త్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	82.10	27-Feb-23
GLN2291717	ముష్కిద్దీన్ అహ్మద్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	214.10	27-Feb-23
GLN2267960	నైదన బుజ్జి	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	24.80	27-Feb-23
GLN2301046	నరసింగ శ్రీకాంత్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	కావేరి హిల్స్	99.10	24-Feb-23
GLN2323380	నీలారపు అనిల్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	60.00	24-Feb-23
GLN2447698	నీలారపు అనిల్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	28.20	24-Feb-23
GLN2433427	నోముల సునిత	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	53.50	27-Feb-23
GLN2321712	పటాన్ రహీం ఖాన్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	23.40	28-Feb-23
GLN2450299	పట్లూరి శివశంకర్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	52.10	28-Feb-23
GLN2368053	పిల్ల సురేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	30.00	27-Feb-23
GLN2442486	పిల్ల సురేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	25.10	27-Feb-23
GLN2419971	ప్రియాంక అర్వపల్లి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	41.60	28-Feb-23
GLN2262410	పుల్లం అలేఖ్య	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట	78.10	27-Feb-23
GLN1991968	రేష్మా జెసాని	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	96.10	28-Feb-23
GLN2236343	సబీన బిబి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	111.30	28-Feb-23
GLN2008781	షేక్ అబ్దుల్ కరీమ్	తెలంగాణ	హైదరాబాద్	అర్మూర్	22.70	24-Feb-23
GLN2367631	శేరి పెద్ద మల్లయ్య	తెలంగాణ	హైదరాబాద్	మహబూబ్‌నగర్	23.00	24-Feb-23
GLN2346409	శివలింగం గణేష్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	11.80	24-Feb-23
GLN2444623	సిద్దం సుజాత	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	50.90	27-Feb-23
GLN2345948	సయ్యద్ అక్బర్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	28.24	28-Feb-23
GLN2363266	సయ్యద్ అక్బర్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	41.00	28-Feb-23
GLN2437247	సయ్యద్ అక్బర్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	15.20	28-Feb-23
GLN2295498	సయ్యద్ లతీఫున్నీసా	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	125.00	28-Feb-23
GLN2375647	తటిరే సంతోష్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	35.90	27-Feb-23
GLN1946992	తాళ్ళప్రగడ సూర్యనారాయణ మూర్తి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	41.60	28-Feb-23
GLN1955830	తాళ్ళప్రగడ సూర్యనారాయణ మూర్తి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	25.50	28-Feb-23
GLN2205156	తాళ్ళప్రగడ సూర్యనారాయణ మూర్తి	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	16.00	27-Feb-23
GLN2442824	తప్పెట వెంకట శివా రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	180.80	27-Feb-23
GLN2420267	తుద్రం రామలక్ష్మీ	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	41.00	28-Feb-23
GLN2135444	వగిరి ఉదయ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	99.10	27-Feb-23
GLN2133288	వింజమూరి సంతోష్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	16.40	27-Feb-23
GLN2185843	వినుకొండ ధీరజ్	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	18.10	24-Feb-23
GLN2190484	వినుకొండ ధీరజ్	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	27.60	24-Feb-23
GLN2222820	విష్ణువర్ధన్ రెడ్డి పట్లోళ్ల	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	32.10	24-Feb-23
GLN2337821	విష్ణువర్ధన్ రెడ్డి పట్లోళ్ల	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	26.20	24-Feb-23

వేలం రోజున రెండు ఇటీవలి ఫోటోగ్రాఫులతోపాటు వెరిఫికేషన్ కొరకు వారి ఒరిజినల్‌తోపాటు వారి ఫోటో-గుర్తింపు, సంతకం మరియు నివాస రుజువు యొక్క కాపీని దాఖలు చేయవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది. బిడ్డరుదారులకు ఏ విధమైన నోటీసు ఇవ్వకుండానే వేలం నిర్వహించు యొక్క వేదిక/ తేది/ సమయం మార్చుచేయు లేదా రద్దుచేయు అధికారాలను బ్యాంకు కలిగియుంటుంది.

వేలం ప్రక్రియ యొక్క ఖర్చును వినియోగదారుని ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. ఖాతా మొత్తానికి బిడ్ మొత్తం సరిపోని విషయంలో మిగతా మొత్తాన్ని వినియోగదారుని నుండి రికవరీచేయు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.

వేలం యొక్క నియమ & నిబంధనలకు సంబంధించి ఏదేని తదుపరి వివరాల కొరకు, మీరు దిగువ పేర్కొన్న వ్యక్తి/లను సంప్రదించవలసిందిగా కోరబడుచున్నది.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
ఫోన్: 9700699936

'ఎమ్మెల్సీ' ఫైట్..

హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

- 29,591 ఓటర్ల గుర్తింపు
- టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యే ప్రధాన పోటీ
- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి : మాణిక్‌రెడ్డి
- ఉద్యమ నాయకుడు మాణిక్‌రెడ్డిని గెలిపించండి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఓటర్ లిస్టును తయారు చేసి ఎన్నికల నియమావళిని ప్రకటించగా.. గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎన్నికల్లో 29,591 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవాలన్న లక్ష్యంతో టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి పోటీలో ఉండగా.. పీఆర్టీయూ, మరికొన్ని ఇతర ఉపాధ్యాయ సంఘాలు సైతం ఎన్నికల బరిలో నిలుస్తున్నాయి. ప్రజాసంస్థలను కాపాడుకోవాలని ఉద్యమాలు చేసే సంఘం యూటీఎఫ్ సంఘమని నాయకులు తెలిపారు.

హైదరాబాద్- రంగారెడ్డి - మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ రానుండటంతో ప్రచారం తారాస్థాయికి చేరుకున్నది. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో 29,501 ఓటర్లు ఉన్నారు. ప్రతి మండలానికీ ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.మార్చి 13న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రధాన ఉపాధ్యాయ సంఘాల నాయకులు చాలా రోజుల నుంచి ప్రచారాన్ని చేస్తున్నారు. టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి, పీఆర్‌టీయూ నుంచి చెన్నకేశవరెడ్డి ప్రచారంలో ఉన్నారు. ఎస్టీయూ నుంచి భుజంగరావు, తాజాగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్ధన్ రెడ్డి సైతం తలపడనున్నారు. ఇంకా హర్షవర్ధన్‌రెడ్డి. మరికొంత మంది పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. చివరి నిమిషంలో బీజేపీ తన అభ్యర్థిగా వెంకట నారాయణరెడ్డిని ప్రకటించింది. ఎంతమంది పోటీ చేసినా టీఎస్ యూటీఎఫ్, పీఆర్‌టీయూ మధ్యనే ప్రధాన పోటీ ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగం బలోపేతం కోసం కృషి చేయనున్నారు. ఇప్పటికే యూటీఎఫ్ నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయనకు తోడుగా మాణిక్‌రెడ్డిని శాసన మండలికి పంపిస్తే.. విద్యారంగానికి విశేష సేవలు అందించే అవకాశాలుం టాయని ఉపాధ్యాయ నాయకులు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని మాణిక్‌రెడ్డి కోరారు.

విద్యారంగ పరిరక్షణకు కృషి: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

ఉపాధ్యాయ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్సీలు విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలి. ముఖ్యంగా బడ్జెట్లో అధిక నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. విద్యారంగానికి కేరళ తరహాలో బడ్జెట్లో నిధులు అధికంగా కేటాయించాల్సి ఉంది. ముఖ్యంగా కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల్లో విద్యార్థిలోకం విలవిల్లాడుతోంది. లక్షల్లో ఫీజులు చెల్లించలేని దుస్థితిలో విద్యార్థులు ఉన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు కౌన్సిల్ సమావేశంలో విద్యారంగానికి అధిక నిధులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి.

కొండగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు.. లారీ ఢీ
- బస్ కండక్టర్ మృతి.. 8మందికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- జగిత్యాల టౌన్

కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున జగిత్యాల జిల్లా మల్యాల మండలం బస్వంతాపూర్ క్రాస్ రోడ్డుపై ఆర్టీసీ బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్ కండక్టర్ అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు. ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారు జామున జగిత్యాల డిపో ఆర్టీసీ బస్సు వరంగల్‌కు బయలుదేరింది. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు కలప లోడ్‌తో వెళ్తున్న లారీ మల్యాల మండలంలోని బస్వంతాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లికి చెందిన బస్ కండక్టర్ బొల్లం సత్తయ్య(55) అక్కడికక్కడే మృతిచెందారు. బస్సులో ఉన్న ఎనిమిది మందికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108లో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా.. కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సీఐ రమణమూర్తి ఘటనా స్థలంలో పరిశీలించారు. రోడ్డుకు అడ్డుగా పడిన వాహనాలను జేసీబీ సహాయంతో తొలగించారు. మృతుని కొడుకు బొల్లం ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం కండక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే..

చర్చలకు పిలవాలి

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ గ్రామ పంచాయతీ
ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్
యూనియన్ (సీఐటీయూ)

నవతెలంగాణ-జనగామ డెస్క్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే ముఖ్యమంత్రి పాదయాత్ర బృందాన్ని చర్చలకు పిలవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బుధవారం జనగామ పట్టణానికి చేరుకుంది. జనగామ కలెక్టరేట్ వద్ద పాదయాత్ర బృందానికి గ్రామపంచాయతీ కార్మికులతో పాటు ఆయా ప్రజా సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల కార్మికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బృంద సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన జరిగిన సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడారు. జనగామ జిల్లాలో నాలుగు రోజులపాటు మూడు నియోజకవర్గాల్లోని 4 మండలాల్లో 26 గ్రామాల్లో పాదయాత్ర కొనసాగిం దని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించే కార్మికులను 2011 జనాభా లెక్కల ప్రకారం 500 మందికి ఒకరిని నియమించారని, ఈ 12ఏండ్లలో జనాభా పెరిగినా వారికి తగ్గట్టుగా కార్మికులను పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ లో మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశ పెట్టడం వల్ల కారో బార్ల పరిస్థితి దీనంగా మార్చిందని విమర్శిం చారు. ఆయా రంగాల్లో పదోన్నతులు, గ్రేడింగ్‌లు ఉన్నట్టుగానే గ్రామపంచాయతీల్లోనూ పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం జీపీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలుచేసి వారి పనికి భద్రత కల్పించాలన్నారు.

దేవ్ మోహన్, సమంత

త్రీడీ టెక్నాలజీతో

విజువల్ వండర్‌గా శాకుంతలం

'మధుర గతమా..కాలాన్నే ఆపకా..ఆగావే సాగకా అంగుళికమా..జాలైనా చూపకా చేజారావే వంచికా..'అని దుష్యంతుడికి దూరమైన శకుంతల మనసులోని బాధను పాట రూపంలో వ్యక్తం చేస్తుంది. దుర్వాసుడి శాపం కారణంగా దుష్యంతుడి వారి ప్రేమకు, గంధర్వ వివాహానికి గుర్తుగా ఇచ్చిన ఉంగరాన్ని పోగొట్టుకుంది శకుంతల. శాపం కారణంగా దుష్యంతుడు కూడా తన భార్యను మరచిపోతాడు. అలాంటి పరిస్థితుల్లో అసహాయురాలైన ఆమె ఏం చేస్తుంది?, శకుంతల మనసుకి తగిలిన గాయాన్ని కాలం ఎలా మాన్పించింది అనే విషయాలు తెలుసుకోవాలంటే 'శాకుంతలం' సినిమా చూడాల్సిందే అని అంటున్నారు దర్శక, నిర్మాత గుణశేఖర్.

ఆయన దర్శకత్వంలో త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా రూపొందుతున్న పౌరాణిక ప్రేమ కథా చిత్రం 'శాకుంతలం'. దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ నటించగా, శకుంతల పాత్రలో అగ్ర నాయిక సమంత ఒదిగిపోయింది. శ్రీ వెంకటేశ్వరక క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాలం పరిగెడుతున్నా ఇప్పటికీ ఎప్పటికీ నిత్య నూతనంగా ఉండేలా అభిజ్ఞాన శాకుంతలంలో దుష్యంతుడు, శకుంతల ప్రేమను కవి కాళిదాసు అద్భుతంగా వర్ణిస్తే, దాన్ని మించిపోయేలా అబ్బుర పరిచే సాంకేతిక విలువలతో.. ప్రతి ఫ్రేమ్‌ను కళ్లప్పగించి చూసేంత గొప్పగా తెరకెక్కించారు డైరెక్టర్ గుణశేఖర్. ఆ విషయం ఇటీవల విడుదలైన పాటలు, టీజర్‌తో క్లియర్‌గా తెలిసింది. ఇటీవల ఈ విజువల్ వండర్ నుంచి 'మధుర గతమా..' అనే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. పాట వింటుంటే ఓ ఎమోషనల్ టచ్‌తో సాగుతూ భార్యాభర్తల మధ్య ఉండే అనుబంధాన్ని పాట తెలియజేసేలా ఉంది. మణిశర్మ సంగీత సారథ్యం వహించిన ఈ సినిమాలోని పాటను శ్రీమణి రాయగా, అర్మాన్ మాలిక్, శ్రేయా ఘోషల్ పాడారు. ఈ చిత్రాన్ని విజువల్‌గానే కాకుండా మ్యూజికల్‌గానూ ఆడియెన్స్‌కు ఆమేజింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వటానికి రీ రికార్డింగ్‌ను బుడాపెస్ట్, హంగేరిలోని సింఫనీ టెక్నీషియన్స్ వర్క్ చేయటం విశేషం.

సమంత, దేవ్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రంలో డా.ఎం.మోహన్ బాబు, ప్రకాష్ రాజ్, మధుబాల, గౌతమి, అదితి బాలన్, అనన్య నాగళ్ల, జిస్సు సేన్ గుప్తా కీలక పాత్రలను పోషించారు. అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ యువరాజు భరతుడి పాత్రలో నటించటం ప్రధాన ఆకర్షణ కానుంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు.

'కేసీపీడీ' చిత్ర ఫస్ట్‌లుక్

కొంచెం చూసి ప్రేమించు డూడ్

వేద ఎంటర్‌ప్రైజెస్ పతాకం పై గోదావరి రెస్టారెంట్ దుబాయ్ సహనిర్మాణంలో గౌతమ్ మన్నవ దర్శకత్వ సారథ్యంలో కార్తిక్‌రెడ్డి, వరుణ్ దగ్గుబాటి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'కేసీపీడి' (కొంచెం చూసి ప్రేమించు డూడ్). వాలెంటైన్స్ డే శుభ సందర్భంగా చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేసింది.

ఈ ఫస్ట్‌లుక్‌లో మార్చిలో షూటింగ్ స్టార్ట్ చేసి, సమ్మర్‌కి విడుదలకి సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజెంట్ జనరేషన్‌లో యువత మనస్తత్వం, వారి ఆలోచనల ధోరణి నేపథ్యంలో రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఈ సినిమా తెరకెక్కనుందని మేకర్స్ తెలిపారు.

తనీష్ అల్లాడి, శ్రీరామ్ రెడ్డి , ద్వారక విడిఎన్ (బంటి), సుభశ్రీ రాయగురు, ప్రియాంక పాసల, దివ్య దిల్సోకర్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి రచన : బంకుపల్లి నాగ భరద్వాజ్, లింగాచారీ, సినిమాటోగ్రఫీ: శ్రీకరబాబు, కథనం : దర్శకత్వం గౌతమ్ మన్నవ.

నవచిత్రం

ఈ తరం ప్రేమకథా చిత్రం

యశస్వి, హరీష్‌శంకర్, దీపక్ సరోజ్

బాలకృష్ణ, ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రవితేజ వంటి స్టార్ హీరోలతో పాటు త్రివిక్రమ్ శ్రీనివాస్, సుకుమార్, బోయపాటి శ్రీను వంటి అగ్ర దర్శకుల చిత్రాలు 'అతడు, ఆర్య, పౌర్ణమి, భద్ర, లెజెండ్'ల్లో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ దీపక్ సరోజ్. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల దగ్గర పనిచేసిన వి.యశస్వి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.

ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ చిత్రానికి 'సిద్ధార్థ్ రాయ్' అనే టైటిల్ పెట్టారు. కాన్సెప్ట్ పోస్టర్‌ను హరీష్ శంకర్ ఆవిష్కరించగా, అల్లు అరవింద్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఎస్ ఎక్సెంట్రిక్ లైఫ్ స్టోరీ' అనేది సినిమా ట్యాగ్‌లైన్. అలాగే ఇది న్యూ జనరేషన్ లవ్ స్టోరీ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ చిత్రం ఇప్పటికే హైదరాబాద్, వైజాగ్‌లోని రిచ్, బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సమ్మర్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. తమ అభ్యర్థనను అంగీకరించి ఫస్ట్ లుక్ పోస్టర్‌లను విడుదల చేసినందుకు నిర్మాత అల్లు అరవింద్‌కి, అలాగే సినిమాకి 'సిద్ధార్థ్ రాయ్' అనే టైటిల్‌ని పెట్టడమే కాకుండా కాన్సెప్ట్ పోస్టర్‌ని రిలీజ్ చేసిన హరీష్ శంకర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని మేకర్స్ చెప్పారు.

ఉపేంద్ర, శ్రియా

సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్

ఉపేంద్ర హీరోగా నటిస్తున్న మూవీ 'కబ్జ'. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 17న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. ఆర్.చంద్రు దర్శక, నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం తెలుగులో నిర్మాత ఎస్.సుధాకర్ రెడ్డి సమర్పకుడిగా, హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ కానుంది. ఈ సినిమా టైటిల్ సాంగ్‌ను ఇటీవల విడుదల చేశారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలీ, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు (సర్ఫేసి యాక్ట్, 2002 ప్రకారం)

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ అయ్యారు, దీని తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది, దీని యొక్క వ్యవస్థాపన సర్టిఫికేట్ తేది: 13-11-2022) కంపెనీల చట్టం, 1956లోని నిబంధనల ప్రకారం కార్పొరేట్ బాడీ కంపెనీగా వ్యవస్థాపన జరిగింది, దీని ద్వారా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నది. దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032 మరియు దీని యొక్క అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలీ, నవి ముంబయి-400710 మరియు బ్రాంచ్ కార్యాలయం, వరంగల్-1:(దీన్ని ఇప్పటి నుంచి కంపెనీ/లెండర్‌గా రిఫర్ చేసుకోవాలి) నుంచి రుణ సదుపాయాన్ని పొందారు. రుణాన్ని పొందినప్పటికీ రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌ను నాన్ పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్, చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

రుణగ్రహీత/లు/ సహ-రుణగ్రహీత/లు/ హామీదారుల యొక్క పేర్లు	రుణం మొత్తం	బకాయి ఉన్న మొత్తం
1) బొల్ల నరేష్ కుమార్, తండ్రి: అబ్బయ్య, వయస్సు:36ఏండ్లు, వృత్తి: శ్రీ రాధి మెడికల్స్& సర్జికల్స్, 31-3-234,కోమటి పల్లి,హసనపర్తి, హన్మకొండ- 506001. సెల్:9966624183. 2) బొల్ల శ్రీనివాస్, తండ్రి: అబ్బయ్య, వయస్సు: 43ఏండ్లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి (మండల్ పరిషత్, రఘునాథ్‌పల్లి),1-7-128,రెవెన్యూ కాలనీ, సుబేదారి, హన్మకొండ-506001. సెల్:9550605187. 3) బొల్ల అబ్బయ్య, తండ్రి: వర్సయ్య, వయస్సు: 76 ఏండ్లు, వృత్తి: విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ,1-7-128, ప్రగతి నగర్, సుబేదారి, హన్మకొండ- 506001. సెల్: 9441929622. 4) అజకొంటి రవి చందర్, తండ్రి: రాజమోగిలి, వయస్సు: 35ఏండ్లు, వృత్తి:డెయిర్ ఫామ్ & జిమ్, 2-10-27, వడ్డేపల్లి, పింగిలి మహిళా కళాశాల, హన్మకొండ జిల్లా-506001. సెల్: 9959005818.	రూ. 38,00,000/-	రూ. 37,91,651/-
	ఎన్‌పిఎ తేది: 10-04-2022	
	డిమాండ్ నోటీసు తేది: 05-11-2022	

సెక్యూర్డ్ ఆస్తుల యొక్క ఆస్తి చిరునామా: కెజెడ్‌ఐపి1టిఎఫ్1805300016- స్థిరాస్తి యొక్క వివరణ: (ఆస్తి యొక్క హక్కుదారు పేరు: బొల్ల శ్రీనివాస్ & బొల్ల అబ్బయ్య, తనఖాపెట్టిన డీడ్ తేది:02-06-2018, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ యొక్క నెం.11936/2018, సబ్-రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్‌ఓ)ఫైల్ వద్ద రిజిస్టర్ అయి ఉన్నది.) నివాసం & ఓపెన్ ప్లేస్ యొక్క మున్సిపల్ నెం.1-7-128, విస్తీర్ణం 726చ.గ. లేదా 607చ.మీ. ప్రగతి నగర్, సుబేదారి, హన్మకొండ, వరంగల్ జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా, వరంగల్ మరియు సబ్-రిజిస్ట్రార్ వరంగల్ అర్బన్, దీని యొక్క హద్దులు: తూర్పు: ఇంటి నెం.1-7-128/1 మరియు ఇతరుల యొక్క ప్లాట్లు, పడమర: 30 అడుగుల వెడల్పురోడ్డు. ఉత్తరం:రోడ్డు, దక్షిణం: ఇంటి నెంబర్ 1-7-127.

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (ఎక్కడైతే వర్తింపదగినట్లయితే) తెలియజేయునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వర్తింపదగిన చార్జీలతో కలుపుకొని నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బకాయిలను రాబట్టుకునేందుకు రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి యొక్క సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు చేపట్టబడునని తెలియజేయనైనది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, రుణగ్రహీత ఎవ్వరూ కూడా అతడి యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అనగా నోటీసులో పేర్కొనబడినవి విక్రయం ద్వారా బదలాయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించకూడదు, ఎలాంటి చర్యలు చేపట్టాలని భావించినా కచ్చితంగా సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

తేది:15-02-2023, ప్రదేశం:ఖాజీపేట
సం/-అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలీ, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు (సర్ఫేసి యాక్ట్, 2002 ప్రకారం)

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ అయ్యారు, దీని తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది, దీని యొక్క వ్యవస్థాపన సర్టిఫికేట్ తేది:13-11-2022) కంపెనీల చట్టం, 1956లోని నిబంధనల ప్రకారం కార్పొరేట్ బాడీ కంపెనీగా వ్యవస్థాపన జరిగింది, దీని ద్వారా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నది. దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032 మరియు దీని యొక్క అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలీ, నవి ముంబయి-400710 మరియు బ్రాంచ్ కార్యాలయం, వరంగల్-1:(దీన్ని ఇప్పటి నుంచి కంపెనీ/లెండర్‌గా రిఫర్ చేసుకోవాలి) నుంచి రుణ సదుపాయాన్ని పొందారు. రుణాన్ని పొందినప్పటికీ రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌ను నాన్ పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్, చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

రుణగ్రహీత/లు/ సహ-రుణగ్రహీత/లు/ హామీదారుల యొక్క పేర్లు	రుణం మొత్తం:	బకాయి ఉన్న మొత్తం:
1) తాళ్లపల్లి కీర్తి, భర్త: సురేష్, వయస్సు:35 ఏండ్లు, వృత్తి: వెంకటసాయి డెవలపర్స్, యాదగిరి, 1-7-1699, శ్రీనివాసనగర్ కాలనీ, బాలసముద్రం, హన్మకొండ జిల్లా 506002. సెల్:8555936358. 2) తాళ్లపల్లి సురేష్, తండ్రి: మల్లయ్య, వయస్సు: 46ఏండ్లు, వృత్తి: ఎస్‌బిటి, 1-7-1699, శ్రీనివాసనగర్ కాలనీ, బాలసముద్రం, హన్మకొండ జిల్లా 506002. సెల్:9704926210. మరో చిరునామా: తాళ్లపల్లి సురేష్, తండ్రి: మల్లయ్య, వంగపహాడ్ గ్రామం, హసనపర్తి మండలం, వరంగల్ జిల్లా. 3) కొదాటి శోభారాణి, భర్త: కొదాటి ఏతిరాజులు, వయస్సు: 57ఏండ్లు, వృత్తి: మెడికల్ ఆఫీస్ (సివిల్ అసిస్టెంట్ సర్జన్), 8-7-69, గిర్మాజీపేట్, వరంగల్ జిల్లా-506002. సెల్:9618330276.	Rs. 30,00,000/-	Rs. 49,94,465/-
	ఎన్‌పిఎ తేది: : 11-03-2022	
	డిమాండ్ నోటీసు తేది: 05-11-2022	

సెక్యూర్డ్ ఆస్తుల యొక్క ఆస్తి చిరునామా: డబ్ల్యుఎఆర్‌ఎన్2టిఎఫ్2103180002- స్థిరాస్తి యొక్క వివరణ: (ఆస్తి యొక్క హక్కుదారు పేరు: తాళ్లపల్లి సురేష్, తనఖాపెట్టిన డీడ్ తేది:18-03-2021, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ యొక్క నెం.9945/2021, సబ్-రిజిస్ట్రార్ వరంగల్ (అర్‌ఓ)ఫైల్ వద్ద రిజిస్టర్ అయి ఉన్నది.) ఓపెన్ ప్లాట్ నెం.5(భాగం) విస్తీర్ణం 28.78చ.గ. ఓపెన్ ప్లాట్ నెం.6 నుంచి విస్తీర్ణం 189.11 చ.గ. ఓపెన్ ప్లాట్ నెం.7 యొక్క విస్తీర్ణం 270.89చ.గ., ఓపెన్ ప్లాట్ నెం.8(పార్ట్) విస్తీర్ణం 41.22చ.గ. మొత్తం విస్తీర్ణం 530.00 చ.గ. లేదా 443.13చ.మీ. మొత్తం సర్వే నెం.626/బి/1/1,వంగపహాడ్ గ్రామం, హసనపర్తి మండలం, వరంగల్ అర్బన్ జిల్లా, దీని యొక్క హద్దులు: తూర్పు:30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 15అడుగుల వెడల్పురోడ్డు. ఉత్తరం: ఇతరుల యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నెంబర్ 5(పార్ట్)& 8 (పార్ట్)

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (ఎక్కడైతే వర్తింపదగినట్లయితే) తెలియజేయునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వర్తింపదగిన చార్జీలతో కలుపుకొని నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బకాయిలను రాబట్టుకునేందుకు రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి యొక్క సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు చేపట్టబడునని తెలియజేయనైనది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, రుణగ్రహీత ఎవ్వరూ కూడా అతడి యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అనగా నోటీసులో పేర్కొనబడినవి విక్రయం ద్వారా బదలాయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించకూడదు, ఎలాంటి చర్యలు చేపట్టాలని భావించినా కచ్చితంగా సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

తేది:15-02-2023, ప్రదేశం: వరంగల్
సం/- అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలీ, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు (సర్ఫేసి యాక్ట్, 2002 ప్రకారం)

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ అయ్యారు, దీని తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది, దీని యొక్క వ్యవస్థాపన సర్టిఫికేట్ తేది:13-11-2022) కంపెనీల చట్టం, 1956లోని నిబంధనల ప్రకారం కార్పొరేట్ బాడీ కంపెనీగా వ్యవస్థాపన జరిగింది, దీని ద్వారా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నది. దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032 మరియు దీని యొక్క అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలీ, నవి ముంబయి-400710 మరియు బ్రాంచ్ కార్యాలయం, వరంగల్-1:(దీన్ని ఇప్పటి నుంచి కంపెనీ/లెండర్‌గా రిఫర్ చేసుకోవాలి) నుంచి రుణ సదుపాయాన్ని పొందారు. రుణాన్ని పొందినప్పటికీ రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌ను నాన్ పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్, చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

రుణగ్రహీత/లు/ సహ-రుణగ్రహీత/లు/ హామీదారుల యొక్క పేర్లు	రుణం మొత్తం:	బకాయి ఉన్న మొత్తం:
1) ఆదిత్య ఎలక్ట్రికల్ వర్క్స్, దీని యొక్క యజమాని: పోతన తిరుపతి, తండ్రి: రాజమల్లు, వయస్సు:47ఏండ్లు, 11-25-487, కొత్తవాడ, వరంగల్ జిల్లా-506002. సెల్:9490610234. 2) పోతన తిరుపతి, తండ్రి: రాజమల్లు, వయస్సు:47ఏండ్లు, 11-25-487, కొత్తవాడ, వరంగల్ జిల్లా-506002. సెల్:9490610234. మరో చిరునామా: పోతన తిరుపతి, తండ్రి: రాజమల్లు, మట్వాడా రెవెన్యూ గ్రామం, వరంగల్ జిల్లా. 3) నలమాస అశోక్, తండ్రి: రాజయ్య, వయస్సు:42 ఏండ్లు, వృత్తి : సెల్ఫ్ ఎంప్లాయి (ఎల్‌పిఎస్ జూనియర్ కళాశాల),3-14-270/2, యాదవనగర్, హన్మకొండ జిల్లా-506001. సెల్:9440691886. 4) పోతన త్రివేణి, భర్త: తిరుపతి, వయస్సు:46ఏండ్లు, వృత్తి: ఉద్యోగి, 11-28-327/ఎ, పద్మ నగర్, కొత్తవాడ, వరంగల్ జిల్లా-506002. సెల్: 9866775133.	Rs. 20,00,000/-	Rs. 31,12,065/-
	ఎన్‌పిఎ తేది : 11-05-2022	
	డిమాండ్ నోటీసు తేది: 05-11-2022	

సెక్యూర్డ్ ఆస్తుల యొక్క ఆస్తి చిరునామా: డబ్ల్యుఎఆర్‌ఎన్2టిఎఫ్2104150001- స్థిరాస్తి యొక్క వివరణ: (ఆస్తి యొక్క హక్కుదారు పేరు: పోతన తిరుపతి, తనఖాపెట్టిన డీడ్ తేది:20-04-2021, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ యొక్క నెం.13264/2021, సబ్-రిజిస్ట్రార్ వరంగల్ (అర్‌ఓ)ఫైల్ వద్ద రిజిస్టర్ అయి ఉన్నది.) ఓపెన్ ప్లాట్ యొక్క నెం.29, విస్తీర్ణం 300 చ.గ. లేదా 252.00చ.మీ. సర్వే నెం.366 మరియు 367, మట్వాడా రెవెన్యూ గ్రామం, వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, జిడబ్ల్యుఎంసి పరిధి, వరంగల్, సబ్-రిజిస్ట్రార్ పరిధి, వరంగల్ అర్బన్. దీని యొక్క హద్దులు: తూర్పు: ఎం.నీలమ్మ యొక్క ప్లాట్ నెం.30, పడమర: 30 అడుగుల వెడల్పురోడ్డు. ఉత్తరం:జి.వెంకటయ్య మరియు ఇతరుల యొక్క ప్లాట్, దక్షిణం: 30అడుగుల వెడల్పు రోడ్డు.

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (ఎక్కడైతే వర్తింపదగినట్లయితే) తెలియజేయునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వర్తింపదగిన చార్జీలతో కలుపుకొని నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బకాయిలను రాబట్టుకునేందుకు రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి యొక్క సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు చేపట్టబడునని తెలియజేయనైనది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, రుణగ్రహీత ఎవ్వరూ కూడా అతడి యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అనగా నోటీసులో పేర్కొనబడినవి విక్రయం ద్వారా బదలాయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించకూడదు, ఎలాంటి చర్యలు చేపట్టాలని భావించినా కచ్చితంగా సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

తేది:15-02-2023, ప్రదేశం: వరంగల్
సం/- అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

గిరిజన గోస...

'రాష్ట్రంలో గిరిజనాభ్యుదయం..', 'బడి ఎరుగని ఆదివాసీ పల్లెలు..', 'అర్ధరాత్రి.. అటవీ ప్రాంతం.. మార్గమధ్యంలో ప్రసవం...' మూడు ప్రధాన తెలుగు పత్రికల్లో ప్రధాన శీర్షికలతో బుధవారం ప్రచురితమైన కథనాలివి. మొదటిది మొన్నటి బడ్జెట్‌లో గిరిజనులు, ఆదివాసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వివరిస్తే... మిగతా రెండూ కేటాయింపులున్నా, అవి ఖర్చు చేయకపోవటం, ఫలితంగా ఆదివాసీలు పడుతున్న గోసను ఏకరువు పెట్టే కథనాలు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75ఏండ్లు దాటినా ఇప్పటికీ అనేక గిరిజన తండాలు, ఆదివాసీ పల్లెల్లో మలేరియా, టైఫాయిడ్ బారిన పడి అమాయకులు మృత్యువాత పడుతున్న ఉదంతాలు కోకొల్లలు. ఇక్కడే పాలకుల వైఫల్యాలు మనకు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయి.

> ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అనే చందంగా ఉండటం విస్మయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎస్టీల నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేది ఇక్కడ తేలాల్సిన విషయం.

విద్య, వైద్య రంగాలు బాగున్న దేశాలు, రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయనేది అనుభవం చెబుతున్న నిజం. అవి రెండూ ప్రభుత్వ రంగంలో ఉండి... ప్రజలకు మెరుగ్గా సేవలందించగలిగితే మానవాభివృద్ధి సూచికలు సైతం పైపైకి ఎగబాకుతాయి. కానీ బడ్జెట్లలో అంకెలు, సంఖ్యల చుట్టూ తమ రాజకీయాలను తిప్పుతూ పబ్బం గడుపుకునే మన పాలకులు మాత్రం... ఆ రెండు రంగాలను కార్పొరేట్, ప్రయివేటుకు అప్పజెప్పేశారు. ఈ క్రమంలో మైదాన ప్రాంతాల్లో సైతం విద్య, ఆరోగ్యం పేదోడి దరికి చేరటం లేదు. ఇక అటవీ ప్రాంతాల్లోని గిరి పుత్రులకు ఇవి అందని ద్రాక్షలే. కొద్ది నెలల క్రితం ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఒక గర్భిణీ.. ఆమె కడుపులో ఉన్న బిడ్డతో సహా మరణించిన హృదయ విదారక ఘటనను చూశాం. తాజాగా నిర్మల్ జిల్లాలోనూ అర్ధరాత్రి... అటవీ ప్రాంతంలో ఓ ఆదివాసీ మహిళ ప్రసవించింది. అంబులెన్సు రావటానికి కూడా దారిలేని దుస్థితిలో ఎడ్లబండే తొలుత ఆమెకు అంబులెన్సయింది. మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల దుస్థితి... అక్కడి అడవి బిడ్డలను చదువులకు దూరం చేస్తున్నది. ఇప్పటికీ ఆ జిల్లాలో అసలు బడులే లేని గ్రామాలు 20 వరకు ఉన్నాయంటే వారి పట్ల మన పాలకుల చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.



తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఎస్టీల అభివృద్ధికి మొత్తం రూ.89,838 కోట్లను కేటాయించినట్టు సర్కారు చెబుతున్నది. 2014-15లో వారికోసం రూ.4,539 కోట్లను కేటాయిస్తే... రాబోయే ఆర్థిక సంవత్సరాని (2023-24)కి రూ.14,388 కోట్లను కేటాయించినట్టు విత్త మంత్రి హరీశ్‌రావు శాసనసభలో ప్రకటించారు. ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అన్న చందంగా ఉండటం విస్మయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎస్టీల నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేది ఇక్కడ తేలాల్సిన విషయం. అది తేలితేనే అసలు సమస్యకు సిసలైన పరిష్కారం దొరుకుతుంది.

ఇక్కడే మనం ఒక విషయాన్ని కచ్చితంగా ప్రస్తావించుకోవాలి. కేరళలో మారుమూల ప్రాంతానికి చెందిన ఒకే ఒక విద్యార్థి కోసం అక్కడి వామపక్ష ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సు నడుపుతున్నదంటూ పత్రికల్లో వార్తలొచ్చాయి. అంటే విద్యకు, ముఖ్యంగా బాలికా విద్యకు అక్కడి సర్కారు ఇస్తున్న ప్రాముఖ్యతేంటో విదితమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్ సందర్భంగా మన ప్రభుత్వాధినేత నొక్కి వక్కాణించిన విషయాన్ని గుర్తు చేసుకుందాం. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేక పనులు చేశారు. కానీ ఆయన చేసిన పనులను చెప్పుకోలేకపోయారు. ఇప్పటి ప్రధాని చేసేదానికంటే చెప్పుకోవడం ఎక్కువ' అంటూ ఆయన తనదైన శైలిలో విమర్శనాస్త్రాలను సంధించారు. ఇది నిజమే. కానీ ఇక్కడ మనం కూడా అట్టడుగున ఉన్న దళితులు, గిరిజనుల కోసం ఏం చేస్తున్నాం..? ఎలాంటి పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాం..? అవి సత్ఫలితాలనిస్తున్నాయా..? లేదా..? అనే ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఈ క్రమంలో ఎస్సీలు, ఎస్టీల అభివృద్ధి కోసం సహేతుకమైన, శాస్త్రీయమైన ప్రణాళికలను రూపొందించుకోవాలి. వాటిని పక్కాగా అమలు చేయాలి. అందుకోసం నిబద్ధతతో పని చేసే అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. అప్పుడే ప్రధాన పత్రికలో రాసుకున్నట్టుగా... 'గిరిజనాభ్యుదయం...' సాధ్యమవుతుంది. లేదంటే మన రాతలు రాతలుగానే... నేతల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతాయి.

'రెడ్‌బుక్స్‌డే' ఉత్సవంలో భగత్‌సింగ్‌ను అధ్యయనం చేద్దాం...

> షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పలికిన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం స్మరణకొస్తుంది. ఆశయం కోసం అంకితమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్వ గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ ఆలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి సాధన కోసం మార్క్సిజాన్ని అధ్యయనం చేసినవాడు. ముఖ్యంగా మతం గురించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనలో గల శక్తివంతమైన మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక భౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి.

ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డేగా విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ప్రపంచంలో ప్రతి సందర్భానికీ రోజులు న్నాయి. ఆ రోజుల వెనకాల కొన్ని కథలూ, అర్థాలూ, ఆశలూ, ప్రేరణలూ, మేల్కొల్పుడాలూ ఉంటాయి. అలాగే పుస్తక దినోత్సవాలూ ఉన్నాయి. ఇప్పుడిది 'ఎర్రపుస్తక దినోత్సవం'. ఎరుపంటే విప్లవ చిహ్నం. మార్పునకు సంకేతం. పుస్తకాలలో ఎరుపు పుస్తకాలు వేరుగానే ఉంటాయి. ప్రపంచంలో గొప్ప సృజనాత్మకమైన విషయం ఏదైనా ఉన్నదంటే అది పుస్తకమే అంటారు మేధావులు. మరి ఎర్ర పుస్తకమంటే, నిత్యం శ్రమ చేస్తూ ప్రపంచ ప్రగతికి దోహదపడుతున్న అశేష ప్రజానీకపు ఆలోచనల అనుభవాల ఆశయ గుచ్ఛం. మానవులందరూ ఎదుర్కొంటున్న సమస్యలకు అసలు కారణాలేమిటో తెలిపి, వాటిని పరిష్కరించే మార్గాన్ని సత్యాన్వేషణ ద్వారా విశదపరిచే భావాల ఆచరణ సంపుటి. అందుకే ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డేగా నిర్వహించుకొంటూ సామూహిక పఠనం చేపడు తున్నారు. అంటే మనం తప్పక చదవాల్సిన, మన మనుగడ గురించిన గ్రంథాలను ఈ సందర్భంగా ప్రచారంలోకి తెస్తున్నారు. మహోన్నత ఆశయంతో ఈ పఠన దినోత్సవాన్ని ఆరంభించారు. రెడ్‌బుక్‌డే కోరుకునేది ఏమంటే... భావ జాల రంగంలో మానవత్వంపై జరిగే అనాగరిక దాడులను, విధ్వంసాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన చైతన్యాన్ని అందించడం అతి ముఖ్యమైన లక్ష్యం. అందుకు ఈ ఫిబ్రవరి 21నే ఎందుకు? అంటే, ఇదే రోజున 1848లో ప్రపంచ మహోన్నత మేధా సంపన్నులు, విప్లవ యోధులు కారల్ మార్క్స్, ఫెడరిక్ ఎంగెల్స్‌లు కలిసి పీడిత జన విముక్తి సిద్ధాంతం పోరాట ప్రణాళిక అయిన 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో'ను లండన్‌లో పుస్తక రూపంలో ప్రప్రథమంగా ప్రచురించి మానవాళికి అందించారు. ఆనాటి కమ్యూనిస్టు లీగ్ తరుపున ఈ ప్రణాళికను వారు తీసుకొచ్చారు. ప్రపంచంలోని కార్మికులు, కర్షకులు చేసిన పోరాటంలో ప్రణాళికాంశాలు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. ప్రపంచాన్ని వ్యాఖ్యానించటం కాదు, దాన్ని మార్చాలి అని చెప్పిన మొదటి పుస్తకం ఇది. ఈ ఒక్క పుస్తకం అశేష శ్రామికజనులకు, వారి విముక్తికి మహా ఆయుధాన్ని అందించింది. అదొక పిడుగయి ధ్వనించింది. ఆ పుస్తకంలోని వాక్యాలు మంటలై అంటుకున్నాయి. అందులో వివరించిన భావాలు సమాజ భవిష్యత్తును వెల్లడించాయి. కానీ అది కేవలం 23పేజీల పుస్తకం మాత్రమే.

కె ఆనందాచారి

'కమ్యూనిస్టు ప్రణాళిక పెట్టుబడిదారీ వ్యవస్థ విధానం పొట్ట విప్పి చూపించింది. అందులోని దోపిడీ, హింస, అసంబద్ధత, అపసవ్యతలను, అమానవీయతను తేటతెల్లం చేసింది. విప్లవాత్మకమైన ఆచరణను, ఒక కొత్త ఆశను అశేష జనావళికి అందించింది. ఫిబ్రవరి 21నే జరుపుకోవటానికి మరో రెండు కారణాలున్నాయి. కమ్యూనిస్టు మ్యానిఫెస్టోను గౌరవించు కోవటంతో పాటు ఆ రోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కూడా ఒక సందర్భం. ప్రపంచ ప్రజలు తమ తమభాషలలో చదువుకోవటానికి, విజ్ఞానం పొందటానికి, పరస్పర సంబంధాలు కొనసాగించటానికి తమ మాతృభాషను ఉపయోగించుకునే హక్కు ఉన్నదని తెలిపే రోజు. ఇక మూడవ కారణం భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, లెఫ్టవర్డ్ పుస్తక రచయిత గోవింద్ పన్సారేను హత్య గావించిన రోజు ఫిబ్రవరి 20. ఆయన స్మృతికి చిహ్నంగా, మతతత్వానికి వ్యతిరేకంగా, మితవాద శక్తుల దాడులకు వ్యతిరేకంగా ఆ మరుసటి రోజును ఎర్ర పుస్తక పఠనం చేస్తున్నాం. పన్సారేను హత్య చేసినట్లుగానే ప్రజా ఉద్యమ నాయకులను, ప్రగతి శీలురను హతమారుస్తున్నారు. టునీషియాలో చోక్రీ బెలాయిడ్‌ను, దక్షిణాఫ్రికాలో క్రిస్ హనీని, బ్రెజిల్‌లో మరిల్లా ఫ్రాంకోను, జోర్డాన్‌లో నాహెడ్ హటర్‌ను, భారత్‌లో గౌరీలంకేష్, కల్బుర్గీలను ఇలా ఎంతోమంది ఉద్యమ కారులను మతోన్మాదులు పొట్టన పెట్టుకున్నారు. వారంతా ప్రపంచ ప్రగతి కోసం తమ ప్రాణాలను అర్పించారు. అందుకనే అంతర్జాతీయ లెఫ్ట్ ప్రచురణ సంస్థల సంఘం (ఇంటర్నేషనల్ యూనియన్ లెఫ్ట్ పబ్లిషర్స్) ఐయూఎల్‌పి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ఈ దినోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది.

మనదేశంలో గత కొన్ని దశాబ్దాలుగా మితవాద, మతవాద శక్తులు లెఫ్ట్ ప్రచురణ సంస్థలను, రచయితలను, ప్రచురణకర్త లను లక్ష్యంగా చేసుకుని దాడులకు పూనుకొంటున్నది. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ రోజురోజుకూ హరించిపోతున్నది. జర్నలిస్టుల మీద, రచయితల, కవుల మీద, కళాకారుల మీద, సినిమాల మీద, కళారూపాల మీద, నటుల మీద, పాటల మీద దాడులు జరుగుతున్నవి. దేశానికి అన్నం పెట్టే రైతన్నల మీద మేధావుల మీద మతతత్వ శక్తులు దాడులకు పూనుకొంటున్నారు. అసలు రాజ్యమే మతోన్మా దానికి ఆసరాగా నిలుస్తున్నది. శాస్త్రీయ ఆలోచనలకు, హేతువాద ఆచరణకు విరుద్ధంగా మూఢవిశ్వాసాలను, ఆచారాలను రాజ్యమే ప్రోత్సహిస్తున్నది. కరోనా విలయ తాండవం చేస్తున్నప్పుడు దీపాలు వెలిగించమని, గంటలు కొట్టమని పిలుపునిచ్చింది. గోవు మూత్రం తాగమని చెప్పింది. బురదలో బొర్లమనీ సెలవిచ్చింది. ఇప్పుడు గోవును కౌగిలించుకొమ్మనీ ఆదేశించింది. వీటన్నింటికీ వ్యతిరేకంగా శాస్త్రీయ ఆలోచనలను ప్రచారం చేయాల్సిన అవసరం మరింత పెరిగింది. ఇప్పుడిక మౌనాన్ని వీడి గొంతులు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే రెడ్ బుక్స్ డేను పురస్కరించుకుని సైద్ధాంతిక విషయాలపై అధ్యయనం చేయాలి. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలర్పించినవారి జీవితాలను, వారి ఆలోచనలనూ, అనుభవాలనూ చదవాలి. ప్రేరణనూ స్ఫూర్తినీ పొందాలి.

ఈ ఫిబ్రవరి 21న రెడ్‌బుక్స్‌డేను భగత్‌సింగ్ ఆలోచన లను జీవితాన్ని అధ్యయనం చేయాలని నిర్ణయం జరిగింది. నేడు మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్న సందర్భంలో పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఆటంకాలను కలిపిస్తూ హక్కులను కాలరాస్తున్న పరిస్థితిలో భగత్‌సింగ్ ఆలోచనల అధ్యయనం మనకు దిశా నిర్దేశం చేస్తుంది. "భారత స్వాతంత్ర్య సమరయోధుల్లోను, విప్లవకారులు, సోషలిస్టులలోనూ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్‌సింగ్ ఒకరు. అంతేకాదు, మన దేశంలో మొట్టమొదటి మార్క్సిస్టు సిద్ధాంత ఆలోచనాపరులలో కూడా భగత్‌సింగ్ ఒకరు. అయితే ఆయన మార్క్సిస్టు దృక్పథాన్ని కలిగి ఉన్నాడన్న విషయం చాలామందికి తెలియదు. ఆ కారణంగానే భగత్‌సింగ్ మొదలగు ఆయన సహచరులకు మన దేశంలో గల బ్రహ్మాండమైన పేరు ప్రతిష్టలను రకరకాల అభివృద్ధి నిరోధకులు, మూఢవిశ్వాసపరులు, మతోన్మాదులూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం అక్రమంగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది" అని చెప్పిన ప్రముఖ చరిత్రకారులు ప్రొఫెసర్ బిపిన్ చంద్ర మాటలు అక్షర సత్యం. భగత్‌సింగ్ విషయంలోనే కాదు, నేడు సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ విషయంలోనూ అదే జరుగుతోంది. ఏ రకమైన స్వాతంత్రోద్యమ వారసత్వమూ లేని మతోన్మాద శక్తులు కొందరు యోధులను తమకను కూలంగా, తమ వారిగా ముద్ర వేయించు కోవటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కానీ వాస్తవిక చరిత్ర దానిని తిరస్కరిస్తుంది. అబద్ధా లతో, అసత్యాలతో చరిత్రను నిర్మించలేరు. స్వాతంత్రోద్యమ యోధుల విప్లవకర వాస్తవిక చరిత్రను, వారి ఆలోచనలనూ మననం చేయాల్సిన అవసరం నేడున్నది.



షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పలికిన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం స్మరణకొస్తుంది. ఆశయం కోసం అంకితమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్వ గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ ఆలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి సాధన కోసం మార్క్సిజాన్ని అధ్యయనం చేసినవాడు. ముఖ్యంగా మతం గురించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనలో గల శక్తివంతమైన మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక భౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి. 'ప్రజలను మోసగించి తమ వర్గ ఆధిక్యతను, అధికారాన్ని న్యాయబద్ధం చేయడానికి మాత్రమే పాలక వర్గాలు, దోపిడీదారులూ మతాన్ని సృష్టించలేదని ఆయన అంటారు. ప్రజలు మన్నుతిన్న పాముల్లా పడివుండేట్లు జీవించుతూ అలా తమ వర్గాలను నిజ జీవితంలో సమర్థుల చేతుల్లో పావుల్లా పడివుండే వారిగా తయారు చేయడానికి కూడా వారు మతాన్ని వినియోగించుకుంటారని, దానికంటే మిన్నగా మతం మానవుల అశక్తత వల్లనే సృష్టించబడిందని, తన చుట్టూ వున్న సమాజ వాతావరణాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని తన జీవితాన్ని తన అధీనంలో ఉంచుకోవడంలో విఫలమైనపుడు దేవుడు మానవునికి ఒక ఉపయోగకరమైన సాధనం కాగలడు' అని ఆయన చేసిన విశ్లేషణ మార్క్స్ చేసిన రచనల అవగాహననే ప్రతిబింబిస్తుంది. ఒక చారిత్రక పరిణామంలో ఏర్పడిన మతం తాలూకు విషయాల పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని భగత్‌సింగ్ ఎలా కనబరిచాడో కూడా మనకర్థమవుతుంది.

భగత్‌సింగ్ గొప్ప అధ్యయనశీలి. ఆయన ఉగ్రవాద చర్యల నుండి మార్క్సిజం వైపునకు మరలడం ప్రారంభమైన తర్వాత విపరీతంగా పుస్తకాలు చదివాడు. రష్యన్ విప్లవం పైన, సోవియట్ యూనియన్ పైనా తనకు లభ్యమైన గ్రంథాలన్నింటినీ అధ్యయనం చేశాడు. పుస్తకాలు దొరకడం కష్టమైన సందర్భంలోనూ సంపాదించి చదివాడు. పుస్తకాలు చదవడం విప్లవాత్మక చర్యగా భావించాడు. తన సహచరుల చేత చదివించడమూ చేశాడు. "సిద్ధాంతాల అధ్యయనం ద్వారా విప్లవ కత్తి మరింతగా పదునెక్కుతుంది" అని ఉద్ఘాటించాడు. భగత్‌సింగ్ సౌందర్యారాధకుడు. సంగీత మన్నా, కళలన్నా మంచి అభిరుచి. మంచి హాస్యప్రియుడు, గొప్ప స్నేహశీలి. అంతేకాదు ఆయన రాసిన వ్యాసాలు, కరపత్రాలు, 'నవ జవాన్ భారత్ సభ ప్రణాళిక' మొదలైనవన్నీ అతని భాషా నైపుణ్యాన్ని తెలియజేస్తాయి. ఆ విప్లవ వీరుని జీవన గమనాన్ని చూసి, అతనితో నడిచిన శివవర్మ రచించిన ఈ పుస్తకం భగత్సింగ్ జీవితాన్ని, అతని ఆలోచనలను ఎంతో అద్భుతంగా ఆవిష్కరిస్తుంది. శివవర్మ తదనంతరం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లో పనిచేశారు. ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డే సందర్భంగా విప్లవ వీరుని చదవడం మహెూత్తేజాన్ని అందిస్తుంది. మతతత్వ ఫాసిస్టు శక్తుల ఆలోచనలు ప్రబలుతున్న సందర్భంలో స్వాతంత్ర సమరయోధులు, విప్లవకారులు కోరుకున్న సమాజ నిర్మాణం జరగకపోగా తిరోగమనం పాలవుతున్న తీరు అవగతమవు తుంది. కర్తవ్యమూ బోధపడుతుంది. వారి జీవితాలు మన ఆచరణకు స్ఫూర్తినిస్తాయి.

రెడ్‌బుక్స్ డే లక్ష్యాల్లో ముఖ్యమైనటువంటి మానవీయతను నిలబెట్టుకోవటం, అందుకు నేడు ఎదురవుతున్న సవాళ్ల పట్ల అవగాహనను పెంచుకుని సైద్ధాంతిక అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. భగత్‌సింగ్ జీవితం, ఆలోచనలు మనకది అందిస్తాయి. ఫిబ్రవరి 21 నుంచి భగత్‌సింగ్ వర్ధంతి మార్చ్ 23 వరకు అధ్యయన మాసోత్సవంగా ఈ రెడ్‌బుక్ డేను జరుపుకోవటం వల్ల భావితరాలకు విప్లవ చైతన్యాన్ని అందించగలుగుతాం! ప్రేరణాత్మక జీవితం భగత్‌సింగ్‌ది. మన ఆచరణకు ఆలోచనకు పదును పెంచుతుంది. ఇదొక అధ్యయనోత్సవం కుట్రలపై కుటిలత్వాలపై, అబద్ధాలపై, అసత్యాలపై చేసే అక్షర యుద్ధం. పుస్తకం చదివేది చదువుకోసమే కాదు, సమాజ దుష్టత్వాన్ని తరిమికొట్టేందుకు. మంచి వైపు నిలబడేందుకు. 'రెడ్‌బుక్స్ దే' వర్ధిల్లాలి!

సెల్: 9948787660



India blocks BBC documentary on Modi from airing in India
BBC
2002 GUJARAT RIOTS

వార్తలందు ధరణి వర్ధిల్లు

కె శాంతారావు
9959745723

శిష్యుడు: చూశారా చూశారా గురువుగారూ.. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందాన ఇప్పుడిక కేంద్రం సరాసరి బిబిసి వార్తా సంస్థపైనే ఇన్‌కంటాక్స్ దాడులు చేయిస్తుంది. పైగా అవి దాడులు కాదు ఉత్తుత్తి సర్వేలే అని అబద్దాలు ఆడుతుంది. ఎంతనాటకం?

గురువు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇరకాటంలో పడి గందరగోళానికి లోనవుతున్నట్టు నీ మాటలే చెపుతున్నాయి శిష్యా. ప్రజాస్వామ్యంలో కక్షసాధింపు చర్యలు సమర్థనీయం కాదు. ఎంతటి నేతలైనా ప్రజల మేలుకోరి తమ తప్పులను, లోపాలను సరిదిద్దుకోవాల్సిందే.

శిష్యుడు: ఈ ఐటీ దాడులను మీరు కక్షసాధింపు చర్యలు అని ఎలా చెప్పగలుగుతున్నారు?

గురువు: ఇందులో రహస్యం ఏముంది. 2002 గుజరాత్‌లో జరిగిన నరమేధంపై సుప్రీంకోర్టు ప్రధాని మోడీకి క్లీన్‌చిట్ ఇచ్చాక, ఇప్పుడు ఇలా అభండాలు... అదీ ఒక విదేశీ వార్తా సంస్థ, ఆనాటి వార్తా కథనాలను మరల తెరమీదకు తీసుకురావడం ఏమిటి?' అని బీజేపీ మండిపోతున్నది.

శిష్యుడు: పుండు మీద కారం చల్లినట్టు ఉంటుంది కదండీ.

గురువు: వేరే చెప్పాలా. 'ఇండియా', ది మోడీ క్వశ్చిన్ పేరిట రెండు భాగాలుగా బిబిసి డాక్యుమెంటరీలు తాజాగా విడుదల చేసింది. ఆ నరమేధంలో కచ్చితంగా మోడీ పాత్ర ఉందని బిబిసి తేల్చేసింది. మోడీ గూడుపుఠాణీని, గూడుకట్టిన మత విద్వేషాన్ని నిర్ద్వందంగా ఎండగట్టింది. ఇది తట్టుకోలేకనే ఇప్పుడీ దాడులు. ఇంతకు ముందు ఈ బిబిసి డాక్యుమెంటరీలను ట్విటర్ వంటి వేదికల ద్వారా ప్రచారం కావడాన్ని నిషేధించింది బీజేపీ.

అయితే ఈ సాంకేతిక యుగంలో ఇలాంటి పప్పులేవీ ఉడకవని త్వరలోనే తెలుసుకుంది. ఆ డాక్యుమెంటరీలు చూడవద్దని నిషేధింపులు, హెచ్చరికలు పెచ్చరిల్లిన కొద్దీ, వాటిని సామూహికంగా చూడటం తమ హక్కుగా భావించింది ప్రజానీకం. ముఖ్యంగా విద్యార్థిలోకం, ఢిల్లీ జవహర్‌లాల్ యూనివర్సిటీ, బెంగాల్ జాదవ్‌పూర్ యూనివర్సిటీ తదితర విశ్వవిద్యాలయాల్లో సామూహికంగా తిలకించి మోడీకి ప్రతిసవాలు విసిరింది.

శిష్యుడు: ఆ... ఆ... ఇంత తతంగం జరిగిందా గురువుగారూ...

గురువు: లేకపోతే ఏమిటి శిష్యా. గతంలోనే గుజరాత్ నరమేధంపై ఎన్నో నివేదికలు వచ్చాయి. నిజ నిర్ధారణలు జరిగాయి. ప్రగతిశీల మేధావి వర్గానికి ఇదంతా తెలిసిందే. అయితే ఇప్పుడు నాటి గుజరాత్ ముఖ్యమంత్రి, నేటి ప్రధాని అయిన మోడీని నిట్టనిలువునా బోనులో నిలబెట్టి దోషిగా చూపడమే బీజేపీకి మింగుడు పడటం లేదు. మరో ప్రక్క మోడీని ఆకాశానికి ఎత్తిన గోదీ మీడియా ప్రచారం అంతా పటాపంచలైంది.

శిష్యుడు: అదా సంగతి.

గురువు: శిష్యా! మనం ఎప్పుడూ మీడియాను రెండు విధాలుగా చూడాల్సి ఉంటుంది. ఒకటి పాలకవర్గాలకు భజన చేసే మీడియా. రెండు, ప్రజల పక్షాన నిలబడి పాలకవర్గాన్ని ప్రశ్నించే మీడియా. అందుకే సర్వేపేరుతో జరుగుతున్న ఈ దాడుల్ని భారత ఎడిటర్స్ గిల్డ్ తీవ్రంగా ఖండించింది. అధికారపార్టీ అక్రమ చర్యలను విమర్శించే మీడియాను ప్రభుత్వం వేధిస్తుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. భారత్ ప్రెస్ క్లబ్ అయితే మీడియాను బెదిరించడానికి అధికార దుర్వినియోగం చేయవద్దని హెచ్చరించింది. అలాగే జర్నలిస్ట్ ప్రొటెక్ట్ కమిటి, రిపోర్ట్స్ విత్‌ఔట్ బోర్డర్, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి అంతర్జాతీయ సంస్థలు సైతం ఈ దాడుల్ని తప్పుపడుతున్నాయి.

శిష్యుడు: కోతిపుండు బ్రహ్మ రాక్షసి అయిందన్న మాట.

గురువు: అన్నమాట కాదు. ఉన్నమాటే. అంతులేని అదాని ఆర్థిక మహాకుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీచే దర్యాప్తు చేయించాలని ఒక ప్రక్క మేం డిమాండ్ చేస్తుంటే, పార్లమెంటు వెలుపల బీజేపీ ప్రభుత్వం మరోప్రక్క ఇలా బిబిసిపై దాడులు చేయిస్తున్నదని ప్రతిపక్షాలు విమర్శించాయి. విపక్షాలపైనా, మీడియాపైనా ఇలా కక్షపూరిత దాడులు జరిగితే ప్రజాస్వామ్యం ఎలా మనగలుగుతుందని ఆందోళన వెలిబుచ్చాయి, ప్రశ్నించాయి.

శిష్యుడు: అలానా గురువుగారు. చెప్పండి.. చెప్పండి..

గురువు: రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్టు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రధాని అదే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా వ్యవహరించడాన్ని ఇప్పుడు యావత్ ప్రపంచం స్పష్టంగా తిలకిస్తున్నది. మోడీ కళంకిత చరిత్రలో ఈ బిబిసిపై దాడి మరో నిరంకుశ పర్వం అయింది.

శిష్యుడు: ఎలా.. ఎలా... ఎలా...

గురువు: బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ అనే బిబిసి వార్తా సంస్థ ఈ నాటిది కాదు. దాదాపు వందేండ్ల చరిత్ర దానికి ఉన్నది. విశ్వవ్యాప్తంగా విశ్వసనీయత ఉన్న వార్తా సంస్థ. ప్రపంచమంతటా ఏభైకోట్లకు పైగా పాఠకులు, శ్రోతలు, వీక్షకులు బిబిసికి ఉన్నారు. ఏదేశంలో లేనంతగా మన దేశంలోనే ఆరున్నర కోట్లమంది ఉన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతూ ఉన్నది. బిబిసిలో ప్రచారమైంది నిజమైన నిఖార్సైన వార్త అనే అభిప్రాయం ఎల్లెడలా ఉన్నది. అందుకే సత్య నిష్ఠా గరిష్ఠులు ఏనాటి నుండో ఒక లోకోక్తిని ఉటంకిస్తున్నారు.

శిష్యుడు: ఏమని?

గురువు: 'వార్త లందు ధరణి వర్థిల్లు' అని.

గోవింద్ పన్సారే స్ఫూర్తి... టోల్‌గేట్ ఉద్యమాలు

> అధికారం చేపట్టగానే రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి, గడువు తీరిన టోల్ గేట్లను రద్దుచేస్తానని వాగ్దానంచేశారు. అగ్రిమెంట్లు ముగిసిన ఆ కంపెనీలు ఆయనతో మాట్లాడిన తర్వాత, ఏ శక్తి పనిచేసిందో ఏమో గాని, నితిన్ గడ్కరి టోల్ వసూళ్ళ కొనసాగింపునకు అనుమతించారు. జమ్ము, కశ్మీర్ ఎన్నికల ముందు పనిగట్టుకొని ఆరు సార్లు ఆ రాష్ట్రాన్ని సందర్శించిన ప్రధాని, అక్కడి సైనిక శిబిరాల ముందర, మీరిక్కడున్నారు కాబట్టే మేమక్కడ దీపావళి జరుపుకోగలుగుతున్నామని సైనికులను తెగ పొగిడారు.

ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ కంపెని ఐ.ఆర్.బి. (ఐడియల్ రోడ్ బిల్డర్స్) మహారాష్ట్ర లోని కొల్హాపూర్‌లో రోడ్లను నిర్మించింది. ఈ కంపెనీ అధికారికంగా వసూలు చేయవలసిన దాని కంటె రెట్టింపు రుసుం ఏండ్ల తరబడి వసూలు చేసింది. దీనికి వ్యతిరేకంగా కీర్తిశేషులు గోవింద్ పండరీనాథ్ పన్సారే ఉద్యమాలు నడిపారు. ఎన్.డి.పాటిల్ వంటి ప్రముఖ నాయకులతో కలిసి టోల్ గేట్ రుసుమును ఆపడంలో ప్రధాన పాత్ర పోషించారు.

సంగిరెడ్డి హనుమంతరెడ్డి

ప్రపంచీకరణ అమలులో భాగంగా ఇతర రాష్ట్రాల కంటే ముందుగా మహారాష్ట్రలో బీజేపీ-శివసేన మిశ్రమ ప్రభుత్వం 1990 ల మధ్యలో "నిర్మించు-నిర్వహించు-బదిలీచేయి" పద్ధతిలో రహదారులను ప్రయివేటీకరించి, నిర్మాణ, నిర్వహణలను ప్రయివేట్ కంపెనీలకు అప్పజెప్పి 'టోల్ గేట్'ను ప్రవేశ పెట్టింది. అశోక్ బిల్డ్ కాన్, ఐ.ఎల్. అండ్ ఎఫ్.ఎస్. ట్రాన్స్పోర్టేషన్, సద్భావ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలతో పాటు ఐ.ఆర్.బి. గ్రూప్ సంస్థ ఈ పథకంలో ప్రధాన పాత్ర పోషించింది. దీని అనుబంధ సంస్థలు, ముంబయి ఎంట్రీ పాయింట్ టోల్ వసూళ్ళను, ఐ.ఆర్.బి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ నిర్మాణ కార్యక్రమాలను నిర్వహిస్తాయి. అశోక్ బిల్డర్స్ యజమాని గుజరాతీ ఐన అశోక్ కటారియా. ఇన్ఫ్రాస్ట్రక్చర్ లెండింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ 2018లో రూ.94,000 కోట్ల అప్పు ఎగ్గొట్టగా భారత ప్రభుత్వం ఈ కంపెనీ నియంత్రణను తీసుకుంది. గుజరాత్, అహ్మదాబాద్‌కు చెందిన సద్భావ ఇంజినీరింగ్‌ను గుజరాతీ విష్ణుభాయి ఎం. పటేల్ స్థాపించారు. శశిన్ వి. పటేల్ దాని సి.ఎం.డి.

రహదారి నిర్మాణ ఖర్చుకు కొంత లాభం కలిపి నిర్ణీత కాలం పాటు గుత్తేదారు వసూలు చేసుకునే విధంగా 'టోల్' (పన్ను)ను నిర్ణయిస్తారు. వాహనాల సంఖ్య పెరిగితే టోల్ తగ్గించాలి. నిర్ణీత కాలం తర్వాత టోల్ వసూలు చేయరాదు. ఆశ్చర్యకరమైన అంశమేమంటే ఎక్కడా ఇలా జరగడం లేదు. అన్ని విషయాల లాగానే, "సంతృప్తి చెందిన" అధికారులు ఈ విషయాన్ని కూడా పట్టించుకోరు. టోల్ చెల్లించలేనివారు, చెల్లించడానికి ఇష్టపడనివారు ఉపయోగించడానికి చట్ట ప్రకారంగా సర్వీస్ రోడ్ ఉండాలి. మరుగుదొడ్లు, అంబులెన్స్ సేవలు, రోడ్ల పక్కన వాహనాలు నిలుపుకొనుటకు తగిన స్థలం ఉండాలి. ఈ సౌకర్యాలున్న టోల్ లేని సర్వీస్ రోడ్లు మనకు సాధారణంగా కనిపించవు. కర్నాటకలో ఈ సౌకర్యాలన్నీ కల్పించినా కూడా టోల్ రుసుం తక్కువగా ఉన్నది. టోల్ రుసుంను ప్రయివేట్ వాహనాల నుండి మాత్రమే వసూలుచేయాలని చట్టం చెపుతోంది. వాహనాలను కొన్నప్పుడు చెల్లించే ఇంధన పన్ను, రహదారి పన్ను 'మొదటి పన్ను' కాగా ఈ టోల్ 'ద్వితీయ పన్ను' కింద లెక్క. ఒకే సేవకు రెండు పన్నులు వసూలు చేయడం చట్టవిరుద్ధమని న్యాయ నిపుణుల అభిప్రాయం. ఇవేవీ అమలుకాలేదు. ఈ అన్యాయాలనే పాన్సరే ప్రశ్నించారు. జులై 27, 1998న స్థాపించబడిన 'డి.వి.జె. లీజింగ్ అండ్ ఫైనాన్స్ ప్రయివేట్ లిమిటెడ్', అక్టోబర్ 30, 2006న పేరు మార్చుకొని, రియల్ ఎస్టేట్ కంపెని ఐ.ఆర్.బి.గ్రూప్‌గా అవతరించింది. ముంబయి కేంద్రంగా పనిచేసే ఈ సంస్థకు వీరేంద్ర డి. మైస్కర్ సి.ఎం.డి. ప్రధాన నిర్దేశకులైన దీపాలి వి. మైస్కర్, సురేశ్ జి. కేల్కర్ గుజరాతీలు. ఈ సంస్థ మొదట ముంబయి-పూణే ఎక్స్‌ప్రెస్, అహ్మదాబాద్-వడోదర ఎక్స్‌ప్రెస్ హైవేలను నిర్మించింది. సంఘసంస్కర్తల హత్యల్లో ఈ సంస్థలు మతోన్మాదులకు తోడ్పడ్డాయని అనుమానం.

అధికారం చేపట్టగానే రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి, గడువు తీరిన టోల్ గేట్లను రద్దుచేస్తానని వాగ్దానంచేశారు. అగ్రిమెంట్లు ముగిసిన ఆ కంపెనీలు ఆయనతో మాట్లాడిన తర్వాత, ఏ శక్తి పనిచేసిందో ఏమో గాని, నితిన్ గడ్కరి టోల్ వసూళ్ళ కొనసాగింపునకు అనుమతించారు. జమ్ము, కశ్మీర్ ఎన్నికల ముందు పనిగట్టుకొని ఆరు సార్లు ఆ రాష్ట్రాన్ని సందర్శించిన ప్రధాని, అక్కడి సైనిక శిబిరాల ముందర, మీరిక్కడున్నారు కాబట్టే మేమక్కడ దీపావళి జరుపు కోగలుగుతున్నామని సైనికులను తెగ పొగిడారు. అయితే అక్కడ ఈ మాట అనక ముందే సైనికులకు అప్పటిదాకా ఉన్న టోల్ గేట్ మినహాయింపును రద్దుచేసి గుత్తేదారులకు తన వంతు "సేవ" చేయబోయారు. తర్వాత సైన్యాధికారుల విన్నపంతో ఈ గుత్తేదార సేవను విరమించారు.

2010లో సామాజిక కార్యకర్త సతీశ్ శెట్టిని పూణేలో చంపారు. ఈయన మహారాష్ట్రలో అనేక భూకుంభకోణాలను బయటపెట్టారు. అందులో లోనావలలో ఐ.ఆర్.బి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ చేసిన భూముల ఆక్రమణలను కూడా ప్రశ్నించారు. సతీశ్ శెట్టి హత్య కేసులో ఐ.ఆర్.బి. కంపెనీని అనుమానించారు. కాని మోడీ సర్కారు రాగానే 2014లో ఈ కేసును కొట్టేశారు. 2013లో మహారాష్ట్రలో 53మంది సమాచార హక్కు కార్యకర్తలపై దాడిచేశారు. వారిలో 9మంది మరణించారు. 'అంధశ్రద్ధా నిర్మూలన్' వ్యవస్థాపకుడు, మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రజా ఉద్యమ నాయకుడు, ప్రజా వైద్యుడు నరేంద్ర దాభోల్కర్‌ను పూణేలో ఆగస్టు 20, 2013న కాల్చిచంపారు. గోవింద్ పాన్సరే, ఆయన సతీమణి ఉమా పన్సారేలపై కొల్హాపూర్‌లో ఫిబ్రవరి 16, 2015న దాడిచేశారు. ఫిబ్రవరి 20, 2015న గోవింద్ పన్సారే మరణించారు.

పూర్వ ఉపకులపతి ఆచార్య ఎం.ఎం. కల్బుర్గిని ఆగస్టు 30, 2015న చంపారు. ఈ ముగ్గురిని ప్రభాత సంచార సమయాన (మార్నింగ్ వాక్) ఒకే విధంగా, ఒకే భావజాల వ్యక్తులు హత్యచేశారు. వీళ్ళే సెప్టెంబర్ 5, 2017న ప్రజా పాత్రికేయురాలు గౌరీ లంకేశ్‌ను చంపారు. హత్యలకు గురయిన వారంతా రాజకీయంగా బలహీనులే. గౌరీలంకేశ్ తప్ప తక్కినవారు వయసు మీరినవారే. కానీ ప్రగతిశీల భావజాల బలవంతులు. వీరి భావజాల వ్యతిరేక మతోన్మాదులు కక్ష సాధింపుగా వీరిని హత్య చేశారని ప్రజల అనుమానం.

క్లిష్టమయిన సామాజిక సమస్యలను, సామాజిక కార్యకర్తలైన దాభోల్కర్, పాన్సరేల ఉద్యమాలను 'మేధావులు' పట్టించుకోవడం లేదని నరేంద్ర దాభోల్కర్ కొడుకు, సామాజిక కార్యకర్త హమీద్ దాభోల్కర్ అన్నారు. ఈ పరిస్థితి మారకపోతే సామాజిక ఉద్యమ కారులు, ప్రజా ప్రయోజకులు దేశంలో మిగలరు.

సెల్: 9490204545

విటమిన్లు మెండుగా

ప్రస్తుత పరిస్థితుల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవడం చాలా అవసరం. విటమిన్ ఎ, బి, సి, డి మెండుగా ఉండే ఈ వంటకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

క్యారెట్ మెంతి కూర

కావల్సిన పదార్థాలు: నాలుగు పలకలుగా కోసిన క్యారెట్ ముక్కలు - రెండు కప్పులు, మెంతి ఆకులు - రెండు కప్పులు, నూనె - రెండు టీస్పూన్లు, జీలకర్ర - అర టీస్పూను, ఉల్లిగడ్డ ముక్కలు - ముప్పావు కప్పు, పచ్చిమిర్చి - ముక్కలు - టీస్పూను, వెల్లుల్లి తురుము - టీస్పూను, పసుపు - పావు టీస్పూను, ధనియాల పొడి - రెండు టీస్పూన్లు, ఉప్పు - తగినంత.

తయారు చేసే విధానం: కడాయిలో నూనె పోసి వేడి చేసి, జీలకర్ర వేయాలి. అది చిటపటలాడాక ఉల్లిగడ్డ ముక్కలు, ఆ తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి తురుము వేసి కాసేపు వేయించాలి. ఇప్పుడు తురుమిన మెంతాకులు, పసుపు, ధనియాల పొడి వేసి బాగా కలిపి కాసేపు ఉడికించాలి. తర్వాత క్యారెట్ ముక్కలు, ఉప్పు, కప్పు నీళ్లు పోసి మూత పెట్టి క్యారెట్ ముక్కలు మెత్తగా అయ్యేంత వరకు ఉడికించాలి. ఈ కూర అన్నం, చపాతీల్లోకి చాలా బాగుటుంది.

విటమిన్ -ఎ

ఎముకలు, దంతాలు, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. రేచీకటిని దరిచేరనీయదు. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది. ఈ విటమిన్ క్యారెట్, మోరంగడ్డ, పాలకూర, ఎర్ర మిర్చిల్లో ఉంటుంది.

మినపప్పు కూర

కావల్సిన పదార్థాలు: పొట్టు మినపప్పు - కప్పు, పెరుగు - అరకప్పు, నూనె - రెండు టీస్పూన్లు, జీలకర్ర - అర టీస్పూను, ఇంగువ - పావు టీస్పూను, కరివేపాకు - రెబ్బ, పచ్చిమిర్చి - పేస్టు - టీస్పూను, అల్లం పేస్టు - అర టీస్పూను, ఉప్పు సరిపడా, కొత్తిమీర తురుము - రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: పొట్టు మినపప్పును శుభ్రంగా కడగాలి. ప్రెషర్‌కుక్కలో ఒకటిన్నర కప్పుల నీళ్లపోసి మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. గిన్నెలో ఉడికించిన మినపప్పు వేసి దాంట్లో పెరుగు, ఒకటిన్నర కప్పుల నీరు పోసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, ఇంగువ, కరివేపాకు వేసి వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి, వెల్లుల్లి తురుము చేర్చి కాసేపు వేయించి తర్వాత మినపప్పు మిశ్రమాన్ని జతచేసి బాగా కలుపుతూ కాసేపు ఉడికించి దించేయాలి. చివరగా కొత్తిమీర తురుము వేయాలి. రోటీలలో తింటే ఇది చాలా బాగుంటుంది.

విటమిన్ - బి

నరాలు సక్రమంగా పని చేయడానికి, ఎర్రరక్త కణాలు ఏర్పడటానికి, రక్తహీనతను నివారించడానికి, మెదడు చురుగ్గా పని చేయడానికి, జీవక్రియ సక్రమంగా జరగడానికి విటమిన్ - బి6, బి-12, బి-9 ఉపకరిస్తాయి. మాంసం, కిచెన్, చేప, సముద్ర ఉత్పత్తులు, గుడ్లు, పాల నుంచి ఇవి లభిస్తాయి.

అరెంజ్ పోహా

కావల్సిన పదార్థాలు: అటుకులు - కప్పు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు - రెండు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి - రెండు, ఆవాలు - అరటీస్పూను, కరివేపాకు - రెబ్బ, పసుపు - పావు టీస్పూను, కారం - టీస్పూను, నూనె - టేబుల్‌స్పూను, తాజా ఆరెంజ్ జ్యూస్ - ముప్పావు కప్పు, ఉప్పు - తగినంత, నానబెట్టిన ఎండుద్రాక్ష - రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: అటుకులను రెండుసార్లు కడిగి నీళ్లు పోయేలా జాలీలో వేయాలి. వీటిని కమలారసంలో కాసేపు నానబెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి ఆవాలు, కరివేపాకు, ఉల్లిగడ్డ ముక్కలు వేసి తక్కువ మంట మీద వేయించాలి. దీంట్లో అటుకులు వేసి మరికాసేపు వేయించి మూతపెట్టి మగ్గించాలి. దింపిన తర్వాత ఐదు నిమిషాలపాటు అలాగే ఉంచిన తర్వాత మూత తీయాలి. చివరగా నానబెట్టిన ఎండ్రుద్రాక్షతో అలంకరించాలి.

విటమిన్ - సి

ఈ విటమిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. నిమ్మజాతి పండ్లు, బొప్పాయి, స్ట్రాబెర్రీలు, బ్రకోలి, ఆకుకూరలు నుంచి లభిస్తుంది.

పుట్టగొడుగుల కూర

కావల్సిన పదార్థాలు: పుట్టగొడుగులు - పది, నూనె - మూడు టీస్పూన్లు, చిన్న దాల్చిన చెక్క - ఒకటి, జీలకర్ర - అర టీస్పూను, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ - ఒకటి, అల్లం - వెల్లుల్లి పేస్టు - టేబుల్ స్పూన్, చిన్నగా కోసిన టొమాటోలు - రెండు, పసుపు - అర టీస్పూను, గరం మసాలా పొడి - అర టీస్పూను, ఉప్పు - తగినంత, నీళ్లు - సరిపడా, జీడిపప్పు పేస్టు - పావు కప్పు, కొత్తిమీర తురుము - రెండు టేబుల్‌స్పూను, కసూరిమేధి - అరటీస్పూను.

మసాలా పొడికి : ధనియాలు - టీస్పూను, జీలకర్ర - అర టీస్పూను, మిరియాల పొడి - పావు టీస్పూను, ఎండుమిర్చి - నాలుగు.

తయారు చేసే విధానం: ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చిని నూనె లేకుండా వేయించి పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, దాల్చినచెక్క వేయాలి. దీంట్లో ఉల్లిగడ్డ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి తర్వాత టమాటా ముక్కలు వేసి నూనె పైకి తేలేంత వరకు ఉడికించాలి. దీంట్లో పసుపు, గరం మసాలా పొడి, ముందుగా తయారుచేసి పెట్టుకున్న మసాలా పొడి, ఉప్పు వేసి ఉడికించాలి. ఇప్పుడు పుట్టగొడుగు ముక్కలు వేసి వేయించి పైన మూతపెట్టాలి. తర్వాత కప్పు నీళ్లు పోసి, జీడిపప్పు పేస్టు వేసి బాగా కలపాలి. మూతపెట్టి పుట్టగొడుగు ముక్కలు మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. చివరిగా కొత్తిమీర తురుము, కసూరీమేధి వేసి బాగా కలిపితే బాగుంటుంది.

విటమిన్ - డి

ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచే ఈ విటమిన్ సాల్మన్ చేపలు, క్యాట్‌ఫిష్, అల్చిప్పలు, పాలు, గుడ్లు, పుట్టగొడుగులు, సూర్యరశ్మి నుంచి లభిస్తుంది.

పెరుగుతో అరటిపండు

ప్రస్తుత రోజుల్లో మన జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. రాత్రిపూట ఆలస్యంగా ఆహారం తీసుకోవడం, ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తినడం, ఇతర చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో కడుపు సమస్య కారణంగా మరిన్ని ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆహారం సరిగా జీర్ణం కానప్పుడు మలబద్ధకం ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో మార్పులు చేసుకోవటం మంచిదంటున్నారు ఆహార నిపుణులు. ఏది ఏమైనా వేసవి కాలం ప్రారంభం కానుంది. కాబట్టి పెరుగు, అరటిపండును సరిగ్గా ఉపయోగిస్తే మంచి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు. ఈ రెండు మార్కెట్లో చాలా చౌకగా లభిస్తాయి కూడా. మీ శరీరానికి ఎంతో ఆరోగ్యకరమైనవి. మలబద్ధకం సమస్యను నివారించగలుగుతాయంటున్నారు.

మలబద్ధకం నుండి ఉపశమనం: మలబద్ధకంతో బాధపడేవారు అల్పాహారంలో అరటిపండు, పెరుగు తీసుకోవాలి. ఈ రెండు ఆహారాలు మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మలబద్ధకం సమస్యను అధిగమించేందుకు కూడా ఇది మేలు చేస్తుంది. అరటిపండు, పెరుగు కలిపి తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. అదనంగా ఇందులో విటమిన్లు, కాల్షియం, ఖనిజాలు కూడా ఉన్నాయి. అరటిలో ఐరన్, విటమిన్లు, ఫైబర్ ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీరు అల్పాహారం సమయంలో ఈ రెండు ఆహారాలను తీసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది.

పెరుగుతో కలిపి తింటే: అరటిపండ్లు తినడం వల్ల ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఫైబర్, పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. దీని కారణంగా కాల్షియం శోషణ జరుగుతుంది. అల్పాహారంలో అరటిపండు, పెరుగు చేర్చడం వల్ల మీ ఎముకలు దృఢంగా ఉంటాయి. అరటిపండుతో పాటు పెరుగు తింటే కొవ్వు కరుగుతుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. అలాగే దీనిని తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

❋

మరకలు పోవాలంటే..?

ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారతో మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయంట. అవేంటంటే చూద్దాం...

- ఫ్లవర్‌వాజుల్లో నీళ్లు మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి.
- బేక్ చేసిన బిస్కెట్లు, పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి.
- దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది.
- చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.

❋

సహజ మెరుపు కోసం

సరిగ్గా ఏదైనా వేడుక ఉంటుందా వచ్చేస్తుందండీ పింపుల్. అందంగా కనిపించాలనుకున్నప్పుడే అలసట వేధిస్తుంటుంది. ప్రత్యేక రోజుల్లో మీదీ ఇదే పరిస్థితా? మెరిపించే చిట్కాలివిగో..

- వేప పొడిలో తగినన్ని గులాబీ నీటిని కలిపి ముఖానికి పట్టించేయండి. ఆరాక తడిచేసుకుంటూ వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. మొటిమల పరిమాణాన్ని తగ్గించడమే కాదు చర్మానికీ లోతైన శుభ్రత.
- నిద్ర లేకపోవడం వల్ల ముఖం కాంతి విహీనంగా తయారవుతుంది. అందుకే ఉదయం లేవగానే ముఖాన్ని శుభ్రం చేసుకొని కొబ్బరి లేదా బాదం నూనెను ముఖానికి, ఒంటికి పట్టించేయండి. స్నానం తర్వాత విటమిన్ ఇ నూనెలున్న మాయిశ్చరైజర్‌ని రాస్తే సరి.
- బియ్యప్పిండి, బాదం పొడి, శనగపిండిల్లో ఏదో ఒకదాన్ని టేబుల్ స్పూను తీసుకొని దానికి చెంచా చొప్పున పాలపొడి, తేనె కలిపి ముఖానికి అయిదు నిమిషాలు రుద్దేయండి. ఆపై నచ్చిన పండు లేదా టొమాటోగానీ, ఆలూ రసం కానీ పట్టించి ఆరాక కడిగేస్తే సహజ మెరుపు వచ్చేసినట్టే.

❋

కొండగట్టుకు రూ.500 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

కళ్యాణ కట్ట, పుష్కరిణిని అభివృద్ధి చేస్తాం' అని ముఖ్యమంత్రి కేసీఆర్ కొండగట్టు అంజన్నక్షేత్ర అభివృద్ధిపై మాట్లాడారు. రెండున్నర దశాబ్దాల తరువాత జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని ఈ క్షేత్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా కొండగట్టు ప్రాంతాన్ని వీక్షించారు.

ఆలయ విస్తరణకు సేకరించాల్సిన భూములు, సంబంధించిన అంశాలపై లొకేషన్ మ్యాపుతో పూర్తిగా పరిశీలించారు. అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో రెండుగంటలకుపైగా సమీక్షించారు. యాదాద్రి తరహాలో కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని రూపుదిద్దుతామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం మొత్తంగా రూ.600కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. పక్షం రోజుల కిందటే రూ.100కోట్లు మంజూరు చేసిన సీఎం.. మరో రూ.500కోట్లు ఇస్తామని చెప్పారు. కొండగట్టుపైకి ఘాట్‌రోడ్డును ఎలాంటి ప్రమాదాలకూ తావులేకుండా పునరుద్ధరించాలన్నారు. నిధులకు ఎలాంటి కొరతా లేదని, అవసరమైతే రూ.వెయ్యి కోట్లు కేటాయించేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. యాదగిరిగుట్ట ఆలయ నిర్మాణం సమయంలో చేపట్టిన సూక్ష్మ పరిశీలన, విస్తృతస్థాయి సమావేశాల మాదిరి అంజన్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు కూడా చేపడతామని చెప్పారు. ఏటా లక్షలాది మంది దీక్ష చేపడతారని, వారికి అన్ని సౌకర్యాలతో కూడిన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నిర్మాణానికి సంబంధించి శిల్పులను సమకూర్చాలని ఆర్కిటెక్ట్ ఆనంద్ సాయికి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత, ప్రభుత్వ చీఫ్‌విప్ భాను ప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, డాక్టర్ సంజయ్ కుమార్, రసమయి బాలకిషన్, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్ సహా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన గోదావరి



(మొదటిపేజీ తరువాయి)

మిగతా బోగీల్లో ప్రయాణికులను హైదరాబాద్‌కు తరలించారు. అయితే రైలు చాలా సేపు పట్టాలపై నిలవడంతో కొంతమంది ప్రయాణికులు రోడ్డుమార్గాన తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సైతం ఇదే ట్రాక్‌పై ప్రయాణం చేస్తున్నది. దాని వేగానికి ఈ ట్రాక్ సామర్థ్యం మీద పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రమాదంతో తెగిన రైలు పట్టాలు

రైలు పట్టాలు తప్పడంతో 219/31 మైలురాయి వద్ద పట్టాలు తెగిపోయాయి. మొత్తం 400 మీటర్ల మేరకు రైలుపట్టాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అధికారులు యంత్రాలను తీసుకొచ్చి పట్టాలకు హుటాహుటిన మరమత్తులు చేపట్టారు. విద్యుత్, ఇంజనీరింగు, మెకానికల్, సిగ్నలింగ్ కమర్షియల్, ఆర్పీఎస్ విభాగాల అధికారులు, సిబ్బంది తమ పనుల్లో నిమగ్నమయ్యారు. పట్టాల మరమ్మతు సందర్భంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని రైళ్లను దారి మళ్లించారు. దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పూర్తిగా దర్యాప్తు చేసిన తర్వాతే వెల్లడిస్తామని జీఎం తెలిపారు. కీసర ఆర్డీవో, ఘట్‌కేసర్ తహసీల్దారు విజయలక్ష్మి తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని రైల్వే అధికారులు, సిబ్బందికి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే మల్కాజిగిరి డీసీపీ జానకి, ఘట్కేసర్ సీఐ అశోక్ రెడ్డి పనులను పర్యవేక్షించారు. దాదాపు 400 మంది రైల్వేశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని పట్టాలకు మరమత్తులు చేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి వరకు పనులు కొనసాగే అవకాశం ఉంది.

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

(మొదటిపేజీ తరువాయి)

కామెడీగా కనపడుతోంది" అని అన్నారు.

రిషీ సునాక్ స్పందన అత్యంత పేలవం..

ఐటీ దాడులపై బ్రిటీష్ ప్రభుత్వం, ఆ దేశ ప్రధాని రిషీ సునాక్ స్పందించిన తీరును కూడా ఎన్.రామ్ తప్పుబట్టారు. బ్రిటీష్ ప్రభుత్వం, రిషీ సునాక్ స్పందన అత్యంత పేలవంగా ఉందన్నారు. బ్రిటన్ ప్రధాని రిషీ సునాక్ ఈ విధంగా స్పందించటం చాలా కొత్తగా ఉందన్నారు. "ఆత్మగౌరవం కలిగిన ప్రభుత్వంగా బ్రిటన్ నుంచి నేను ఊహించిన స్పందన రాలేదు. మోడీ సర్కార్ చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తుందని అంచనావేశాను. రిషీ సునాక్ చాలా కురచగా కనపించాడు"అంటూ ఘాటుగా విమర్శించారు. మంగళవారం బీబీసీపై ఐటీ దాడులు ఎందుకు జరిగాయన్న దానిపై ఐటీ అధికారులు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. 2012 నుంచి ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నట్టు మీడియాకు వెల్లడించారు. ఈ పరిశీలన సోదాలు కాదు, సర్వే మాత్రమేనని ఐటీ శాఖ విభాగం పేర్కొనటం గమనార్హం.

పసలేని ఆరోపణలు..

"ఈ ప్రకటనలో పేర్కొన్న ఆరోపణలు ఏకపక్షం. సరైన ఆధారాల్లేనివే. ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేయటం తప్ప ఇందులో (ఐటీ ఆరోపణల్లో) సారాంశం లేదు. విచారణలో నిలబడేవి కాదు. గతంలోనూ ఐటీ చేసిన ఏ ఆరోపణలూ నిరూపితం కాలేదు" అని వివరించారు. బీబీసీ డాక్యుమెంటరీకి, ఐటీ దాడులకు సంబంధముందా? అన్న ప్రశ్నపై మాట్లాడుతూ, "స్పష్టంగా కనపడుతోంది. 99శాతం మంది అభిప్రాయం అదే. ప్రతీకారంతోనే ఐటీ దాడులు చేశారన్నది స్పష్టంగా కనపడుతోంది. మంగళవారం రాత్రి, బుధవారం కూడా ఐటీ సోదాలు నిర్వహించారు. బీబీసీని ఒక రకమైన డిఫెన్స్‌లో పడేయాలన్నదే వ్యూహం. మీడియా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యపై దాడులు ఇంతకు ముందూ ఉన్నాయి. అయితే ఇప్పుడు బీబీసీపై జరిగిన దాడి చాలా పెద్దది. భారత్ ప్రతిష్టను ఎక్కువగా నష్టపరిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని ప్రధాని మోడీ చెప్పుకుంటున్నారు. తాజా ఉదంతంతో ఆ మాటలకు విశ్వసనీయత తగ్గిందని" అన్నారు.

రెండో రోజూ ఐటీ సోదాలు

- అధికారుల ప్రశ్నలకు సమగ్ర సమాధానమివ్వండి : సిబ్బందికి బీబీసీ సూచన

భారత్‌లో బీబీసీ కార్యాలయాలపై బుధవారం ఐటీ సోదాలు కొనసాగాయి. ప్రస్తుతానికి వీటిని ఐటీ సర్వేగా దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. పన్ను ఎగవేతలకు పాల్పడుతోందన్న అనుమానంతో సర్వే నిర్వహిస్తున్నా మని ఒక ప్రకటనలో ఐటీ శాఖ తెలిపింది. ఈక్రమంలో బీబీసీ తన సిబ్బందికి మెయిల్ చేసింది. ఐటీ అధికారులకు సిబ్బంది అంతా సహకరించాలని, వారు అడిగిన ప్రశ్నలకు సమగ్రంగా సమాధానం ఇవ్వాలని సూచించింది. జీతభత్యాల గురించి అడిగిన ప్రశ్నలకు వివరంగా బదులివ్వాలని కోరింది. బ్రాడ్‌కాస్ట్ విభాగంవారు కార్యాలయాలకు రావాలని, మిగిలిన సిబ్బంది ఇంటి నుంచి పనిచేయాలని చెప్పింది.

అలాగే ఈ సర్వే గురించి సామాజిక మాధ్యమాల్లో స్పందించవద్దని ఇప్పటికే సిబ్బందికి సంస్థ స్పష్టం చేసింది. గోద్రా మారణకాండ వెనుక అప్పటి గుజరాత్ సీఎం నరేంద్రమోడీ ప్రమేయం ఉందంటూ 'ఇండియా : ద మోడీ క్వశ్చన్' పేరిట రెండు భాగాలుగా విడుదలైన డాక్యుమెంటరీలో బీబీసీ పేర్కొంది. ఈ డాక్యుమెంటరీ ఎక్కడా ప్రసారం చేయరాదు..అంటూ కేంద్రం నిషేధం విధించింది. ఐటీ శాఖను రంగంలోకి దింపి..సోదాలు చేపట్టింది.

టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

(మొదటిపేజీ తరువాయి)

విద్వేష వ్యాఖ్యలు చేశారు. టిప్పు సుల్తాన్ ఎంతోమంది హిందువుల్ని బలవంతంగా మత మార్పిడికి గురిచేశాడని, కర్నాటకలో హిందూత్వ గ్రూపులు మెజార్టీ ప్రజల్ని ప్రభావితం చేస్తున్నాయి. టిప్పు సుల్తాన్ జయంతి అంశాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకుంది. జయంతి ఉత్సవాలు నిర్వహించటాన్ని అధికార బీజేపీ వ్యతిరేకిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ టిప్పు సుల్తాన్‌ను తొలితరం స్వతంత్ర పోరాటయోధుడిగా పేర్కొంటోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఆయన జయంతి ఉత్సవాల్ని నిర్వహించింది. టిప్పు సుల్తాన్ అంశానికి బీజేపీ మతంరంగు పులుముతోంది. మెజార్టీ హిందువుల్ని భావోద్వేగానికి గురిచేస్తోంది. కాతీల్ గతంలోనూ విద్వేష ప్రసంగాలు చేశారు. మతపరంగా హిందువుల్ని రెచ్చగొడుతూ ప్రసంగించటం ఆయనకు పరిపాటిగా మారింది త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్ని టిప్పు వర్సెస్ సావార్కర్‌గా పేర్కొన్నాడు. ఈ ఏడాది ఏప్రిల్-మేలో కర్నాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.

త్రిపురలో స్వేచ్ఛయుతంగా ఎన్నికలు జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం అదానీ-మోడీల బంధాన్ని బహిర్గతం చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, ఎస్‌బీఐ నుంచి అదానీ సంస్థలు వేలకోట్ల రూపాయల రుణాలు తీసుకుని.. కృత్రిమ లాభాలు చూపించే ప్రయత్నం చేశాయని, దేశ సంపదను దోపిడీ చేయడమూ దేశం కోసమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి ప్రయత్నించిన ఎవరైనా చరిత్ర గర్భంలో కలిసి పోవాల్సిందేనని.. ఇదే గతి మోడీ, కాషాయ కూటమికీ పడుతుందని హెచ్చరించారు. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీవ్రమైన హింసాకాండ కొనసాగుతున్నదని, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై, ప్రజలపై దాడులు చేస్తూ ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అండదండలతో బీజేపీ దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఒకపక్క మోడీ ప్రతిష్ఠ రోజు రోజుకీ దిగజారుతుండగా త్రిపురలో ఏదో రకంగా ఎన్నికల్లో గెలిచి ప్రజల దృష్టి మరలించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇన్ని దౌర్జన్యాలు, ఆస్తులు ధ్వంసం చేసినా, హత్యలు, లైంగికదాడులు చేసినా అక్కడి ప్రజలు, కార్యకర్తలు ఎర్రజెండాను వదలలేదన్నారు. వారి నుంచి ఆ స్ఫూర్తిని మనము పొందాలన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు మాట్లాడుతూ.. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2 వేల సీపీఐ(ఎం) ఆఫీసులను ధ్వంసం చేసిందన్నారు. 600 మంది కార్యకర్తలను హత్య చేయించిందన్నారు. అంతేగాక ఆ రాష్ట్ర మాజీ సీఎం, సీపీఐ(ఎం) నేత మాణిక్ సర్కారుపై దాడులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. మహిళలపైనా ఎన్నడూ లేని విధంగా హత్యలు, లైంగికదాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇంత నిర్బంధంలోనూ అక్కడి ప్రజలు, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ప్రజాసమస్యలపై పనిచేస్తున్నారన్నారు.

నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ, మోడీ దౌర్జన్యాలు, అరాచకాలను అడ్డుకోవాలన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతున్నారని, ఇది మంచి పరిణామమేనని చెప్పారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపైనా తాము పోరాడుతున్నామని చెప్పారు.

నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.నాగలక్ష్మి మాట్లాడుతూ హిండెన్ బర్గ్ నివేదిక, అదానీ అక్రమాలతో అబాసుపాలవుతున్న తరుణంలో త్రిపురలో ఎలాగైనా గెలవాలని బీజేపీ, మోడీ ప్రభుత్వం దాడులు అరాచకాలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.దశరథ్, ఎం.శ్రీనివాస్‌రావు, ఎం.మహేందర్, ఎం.వెంకటేష్, కె.ఎన్.రాజన్న, మాజీ నగర కార్యదర్శి పీఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఉపసంహరణకు అవకాశముందన్నారు. మార్చి 13వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్లను నియమించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

అధికారి పేరు	హోదా	అంశం
జి.వెంకటేశ్వర్లు	ఎస్‌డీసీ	బ్యాలెట్ పేపర్ల ముద్రణ, బ్యాలెట్ బాక్సులు
పి.సరోజ	ఏసీ(అడ్మిన్)	ఎన్నికల సామాగ్రి
సంధ్య	జేసీ(శానిటేషన్)	మానవ వనరులు, సిబ్బంది నియామకం
పద్మజా	సీఎంఓహెచ్	హెల్త్ కేర్ కార్యక్రమాలు
కె.నర్సింగ్‌రావు	డీఈఈ(ఐటీ)	ఐటీ కార్యక్రమాలు
శృతిఓజా	ఏసీ(యూసీడీ)	శిక్షణ కార్యక్రమాలు
సౌజన్య	పీడీ,యూసీడీ	శిక్షణ కార్యక్రమాలు
ఎన్.ప్రకాష్‌రెడ్డి	డైరెక్టర్, ఈవీడీఎం	మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ట్రాన్స్‌ఫోర్ట్
ఎండీ జియావుద్దీన్	ఈఎన్‌సీ	డీఆర్‌సీ, పోలింగ్ కేంద్రాలు
ముర్తుజా అలీ	సీపీఆర్ఓ	మీడియా సెల్, మీడియా మానిటరింగ్ సెల్
బాషా	ఎస్టేట్ ఆఫీసర్	24/7 కాల్ సెంటర్
మహేష్ కులకర్ణి	సీపీఓ	రిపోర్టులు, రిటర్నులు
విజయభాస్కర్‌రెడ్డి	ఎల్‌డబ్ల్యూఎస్	పోస్టల్ బ్యాలెట్

అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ పిఎస్ నరసింహలు అందుకు అంగీకరించారు. తొలుత దీనిని ఈ నెల 24న విచారిస్తామని కోర్టు పేర్కొన్నగా.. ఇదే విషయంపై మరో రెండు పిటిషన్లు 17న విచారణకు రానున్నాయని ధర్మాసనం దృష్టికి న్యాయవాది తీసుకెళ్లారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొన్న న్యాయస్థానం ఈ పిల్‌పైనా అదే రోజున విచారణ జరుపుతామని తెలిపింది.

ఈ కుబేర్‌లో పేరుకుపోయిన బిల్లులు

- వెంటనే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ట్రెజరీల్లో ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఈ కుబేర్‌లో బిల్లులు పేరుకుపోయాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) విమర్శించింది. వాటిని వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సప్లిమెంటరీ బిల్లులు, పీఆర్సీ బకాయిలు, సెలవు వేతనాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్ వంటి బిల్లులన్నీ ట్రెజరీలో ఆమోదం పొంది నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయుల ఖాతాల్లో నగదు జమకావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఆదాయపు పన్ను రిటర్న్‌లు సమర్పించే సందర్భంలో వ్యక్తిగత ఖాతాల్లో నగదు జమ కాకున్నా ట్రెజరీలో ఆమోదం పొందింది కాబట్టి ఆ మొత్తాన్ని ఆదాయంలో చూపించి పన్ను కట్టాలంటూ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వివరించారు. ఆ నగదు ఈ సంవత్సరం మార్చి 31 లోగా ఖాతాలో జమవుతుందో లేదో తెలియదు కానీ ఈ సంవత్సరమే పన్ను కట్టాల్సి వస్తున్నదని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గతేడాది మార్చి 31లోపు నగదు విడుదల కాక పలు బిల్లులు రీ వ్యాలిడేట్ చేయించుకోవలసి వచ్చిందని పేర్కొన్నారు. ఈ ఏడాది అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఇప్పటివరకు ట్రెజరీల్లో ఆమోదం పొంది రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులకు సంబంధించిన నగదును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావుకు వారు లేఖ రాశారు.

మళ్లీ వస్తా..

అంజన్న క్షేత్ర అభివృద్ధిపై సమీక్షిస్తా..

- ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ విస్తరణ, అభివృద్ధి
- వేగిరంగా పనులు సాగేలా నిధులందిస్తా
- అవసరమైతే రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తా
- కొండగట్టుకు కాళేశ్వరం నీటిని అందిస్తాం
- భవిష్యత్ అవసరాలను దృష్టిపెట్టుకుని మౌలికవసతుల కల్పన
- టెంపుల్ డెవలప్‌మెంట్‌కు పట్టనున్న మూడేండ్ల సమయం
- గుట్టపై కాటేజీల నిర్మాణానికి దాతలు ముందుకురావాలి
- కొండపై మైసూర్-ఊటి కొండల్లోని బందీపూర్ అభయారణ్యంలా మారుస్తాం
- అంజన్నక్షేత్ర స్థలపురాణంపై అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు

కొండగట్టులో కుటుంబ సభ్యులతో సీఎం కేసీఆర్ (ఫైల్)

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / మల్యాల

'కొండగట్టును ప్రపంచాన్నే ఆకర్షించే విధంగా గొప్ప అధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు రూ.వెయ్యి కోట్లయినా ఖర్చు చేస్తాను. తాగు, ఇతర అవసరాలకు కాళేశ్వరం నీటిని గుట్టపైకి తీసుకొస్తాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. కొండగట్టు గుట్ట ప్రాంతాల్లో మైసూర్ - ఊటీ కొండల్లోని బందీపూర్ అభయారణ్యంలా మార్చేందుకు చర్యలు తీసుకుంటాం.' అని కొండగట్టుకు వరాలు కురిపించిన సీఎం కేసీఆర్ మళ్లీ తాను వస్తానని, అంజన్నక్షేత్ర అభివృద్ధిపై సమీక్షిస్తానని చెప్పుకొచ్చారు. బుధవారం ఉదయమే ఆంజనేయ స్వామివారిని సీఎం కేసీఆర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కొండగట్టు సమీపంలోని నాచుపల్లి జేఎన్టీయూకు చేరుకున్నారు. అక్కడ మంత్రులు, ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో అంజన్న క్షేత్రానికి చేరుకున్నారు.

భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకుని..

ప్రస్తుతం వస్తున్న భక్తులతో పాటు, ఆలయ అభివద్ధి తర్వాత పెరగనున్న రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు అందించేలా నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సీఎం కేసీఆర్ పలు సూచనలు చేశారు. అంజన్న ఆలయ స్థలంపురాణంపైనా అవగాహన కల్పిస్తూ ఏయే పనులు చేపట్టాలో సూచనాప్రాయంగా అధికారులకు అదేశాలు జారీ చేశారు.

- మొదటి మూలవిరాట్టును దర్శించుకన్న తర్వాత అమ్మవారిని, ఆ తర్వాత వేంకటేశ్వర స్వామిని, తర్వాత గుట్ట కింద భేతాళ స్వామి దర్శనం, రాములవారి పాదుకల దర్శనం సర్క్యూట్ ను అనుసరించి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.
- ఎంతమంది భక్తులు వచ్చినా ఇబ్బందులు కలగకుండా క్యూలైన్ల నిర్మాణం, రవాణా సౌకర్యాలు, విశాలమైన ప్రధాన ద్వారం ఏర్పాటు చేయాలన్నారు. హనుమాన్ జయంతికి సగం భారతదేశం కొండగట్టు అంజన్న వైపు మరలేలా నిర్మాణం ఉండాలన్నారు.
- కాళేశ్వరం నీటిని పైపుల ద్వారా కొండడట్టుకు తరలించి భక్తుల సౌకర్యాలకు సరిపోయేలా నీటి వసతిని కల్పించాలని ఆదేశించారు. విద్యుత్ సబ్ స్టేషన్, దవాఖాన, బస్టాండు, పార్కింగ్ స్థలం, రోడ్ల నిర్మాణం, పుష్కరిణి, వాటర్ ట్యాంకులు, నీటి వసతి, కాటేజీల నిర్మాణం, దీక్షాపరుల మంటపం, పోలీస్ స్టేషన్, కళ్యాణ కట్ట తదితర మౌలిక వసతులను భవిష్యత్ కాలాన్ని దష్టిలో ఉంచుకొని నిర్మించాలన్నారు.
- ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు పూర్తయ్యేందుకు కనీసం మూడేండ్ల కాలం పడుతుందని, అప్పటివరకు ఆగమశాస్త్ర నియమాలను అనుసరించి బాల ఆలయాన్ని నిర్మించాలని తెలిపారు. గుట్టల పై నుంచి సహజంగా ప్రవహించే నీటి ప్రవాహం సంతులోని లొద్దిలో నీటి లభ్యత గురించి, దాని అభివద్ధి గురించి సీఎం చర్చించారు. గుట్ట చుట్టూ ఉన్న చెరువుల గురించి ఇరిగేషన్ అధికారులతో ఆరా తీశారు. రెండు నెలల్లో కొండగట్టు అంజన్న ఆలయానికి నీటి సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఫ్లడ్ ఫ్లో కెనాల్ నుంచి నీటిని తరలించే పనులను తక్షణమే పనులు చేపట్టాలని సీఎం స్మితా సభర్వాల్ సూచించారు. ఈ నీటితోనే నిర్మాణ పనులు మొదలవుతాయన్నారు.
- గుట్ట మీద కాటేజీల నిర్మాణికి దాతలను ఆహ్వానించాలన్నారు. ఇప్పటికే శ్వేత గ్రానైట్స్‌వారు నిర్మించిన కాటేజ్ విస్తరణలో పోతున్నందున దాన్ని తిరిగి నిర్మిస్తామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అందుకు తగిన స్థలాన్ని కేటాయించాలని కోరారు. అందుకు మంత్రి గంగులను సీఎం అభినందించారు.
- కళ్యాణ కట్ట దగ్గర స్త్రీలు, పురుషులకు ప్రత్యేక పుష్కరిణిలు ఏర్పాటు చేయాలన్నారు. కొండగట్టు అంజన్న అభయారణ్యం ప్రాంతం మైసూరు - ఊటి రహదారిలోని నీలగిరి కొండల్లోని బందీపూర్ అటవీ మాదిరి మార్చాలని అటవీశాఖ అధికారి భూపాల్ రెడ్డికి సూచించారు. స్థల పురాణం పుస్తకాలను ముద్రించాలని, రాష్ట్రంలోనిఅన్ని ఆలయాల స్థల పురాణ పుస్తకాలు ఉండేలా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆధ్యాత్మిక పర్యాటకుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని టూరిజం శాఖ ఎమ్‌డి మనోహర్ రావును సీఎం ఆదేశించారు.
- గుట్ట మీదకి వచ్చే వీవీఐపీల కోసం యాదగిరిగుట్ట మాదిరి ప్రెసెడెన్షియల్ సూట్, అందుకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసి నిర్మాణాలు చేపట్టాలన్నారు. అంజనాద్రి పేరుతో వేదపాఠశాలను నిర్మించాలన్నారు.
- రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా సాగిన సమావేశంలో ఆలయ పునర్నిర్మాణం, అభివద్ధి, మౌలిక వసతుల కల్పనకు సంబంధించి చర్యలు చేపట్టాల్సిందిగా అన్ని విభాగాల అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు.

సమావేశంలో మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి, గంగుల కమాలకర్, ఎంపీ దివకొండ దామోదర్ రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సహా ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, సంజయ్, కె. విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, మండలి చీఫ్ విప్ భాను ప్రసాద రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్షణ రావు, ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మెన్ రవీందర్ సింగ్, డీసీసీబీ ఛైర్మన్ అల్లోల శ్రీకాంత్ రెడ్డి , గెల్లు శ్రీనివాస్ యాదవ్, సీఎంఓ అధికారులు భూపాల్ రెడ్డి, స్మితా సబర్వాల్, ఆర్ అండ్ బి అధికారులు గణపతి రెడ్డి, రవీందర్ రావు, మిషన్ భగీరథ ఈఎన్సీ కపాకర్ రెడ్డి, కలెక్టర్ యాస్మిన్ భాషా, ఆలయ స్తపతి ఆనందర్ సాయి, వాస్తు సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ఈఓ వెంకటేష్ పాల్గొన్నారు.

కొండగట్టులో కట్టుదిట్టం...

సీఎం పర్యటన సందర్భంగా పోలీసుశాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. సీఎం పర్యటనలో పాల్గొనే మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు మినహా మిగతా సామాన్యులకు ఎవరికీ ఆలయ పరిసరాల్లో అనుమతి ఇవ్వలేదు. ఎక్కడికక్కడ బారీగేట్లు పెట్టి వాహనాలను నిలిపివేశారు. కొండపైకి వెళ్లే ఘాట్‌రోడ్డు మార్గం, నాచుపల్లి రోడ్డులో పోలీసులు పహారా నిర్వహించారు. కనీసం మీడియాకూడా అనుమతి ఇవ్వలేదు. సరికదా.. కొండగట్టు కింది భాగంలోని ఓ హోటల్‌లో ముఖ్యమంత్రి పర్యటనను ప్రత్యేక ప్రసారం అందించారు. దీంతో మీడియా ఒకింత అసహనాన్ని వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి పర్యటన కవరేజీకి అవకాశం ఇవ్వకుండా కేవలం అధికారులు ప్రత్యక్షప్రసారం చూసుకోవాలని చెప్పడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం కేసీఆర్‌కు ఆలయ చిత్ర పటం అందజేస్తున్న మంత్రి ఇంద్రాకరణ్‌రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

అర్చకులతో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

మానస ఎక్సలెన్స్‌లో ఇంగ్లీష్ డే వేడుకలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ప్రపంచ వ్యాప్తంగా లింగ్వా గుస్టో పేరుతో నిర్వహించే ఇంగ్లీష్ డే సెలబ్రేషన్స్ బుధవారం మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ సెలబ్రేషన్స్‌లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమలోని ఆంగ్ల భాషా ప్రావీణ్యతను ప్రదర్శించారు. ఇదే సమయంలో ఆంగ్ల భాషపై విద్యార్థులు మరింత పట్టు సాధించేందుకు అవసరమైన స్పెల్బెల్, స్టోరీ టెలింగ్, స్కిల్స్, డాన్స్, స్పీచెస్, సాంగ్స్ తోపాటు కనవర్జేషన్ వంటి అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ ప్రిన్సిపాల్ రజితారావు మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ భాష ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరన్‌రావు, మౌనికారావుతోపాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని లు, పేరెంట్ ఉన్నారు

అరెస్టులను ఖండిస్తున్నాం

నవతెలంగాణ - జగిత్యాలటౌన్

కేసీఆర్ కొండగట్టు పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నాయకుల ముందస్తు అక్రమ అరెస్టులను తెలంగాణ పౌర హక్కుల సంఘం నాయకులు ఖండించారు. జగిత్యాల జిల్లాలో వివిధ ప్రదేశాల్లో జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి, ప్రతిపక్ష రాజకీయ పార్టీలయిన, కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీల నాయకులను హౌస్ అరెస్ట్, ముందస్తు అరెస్టుల పేరుతో పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌లలో నిర్బంధించడాన్ని పౌర హక్కుల సంఘం తెలంగాణ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేయడం ఒక ప్రజాస్వామిక హక్కు అన్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న
సొంతి మోహన్ యోగి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

అందజేస్తున్న వైకుంఠ రథం

ఇబ్రహీంపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామానికి బోలేనాథ్ కార్చల సేవ సంస్థ (ట్రస్ట్) ఆధ్వర్యంలో అధ్యక్షులు సొంతి మోహన్ యోగి స్వర్గరథం కానుకగా ఇచ్చారు. తన తండ్రి సొంతి సాయిరాం జ్ఞాపకార్థంగా వైకుంఠ రథం అందజేశారు. బోలేనాథ్ కార్చల ట్రస్ట్ ద్వారా పేదవారికి ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు. నిరుపేదలకు నేను అండగా ఉన్నానని దీమాను వ్యక్తం చేస్తున్నారు. ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదలకు అండగా ఉంటున్నాడు. మునుముందు ట్రస్టు ద్వారా మరెన్నో గొప్ప సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ సర్పంచ్ సంగం సాగర్ గ్రామ యువకులు సొంతి మోహన్ యోగిని ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో శేఖర్, అశోక్ ,అఖిల్, కిరణ్ ,అశోక్, కిషన్, సుమన్, మల్లేష్ ,నరేందర్ , గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఆటో బోల్తా.. ఒకరు మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-శంకరపట్నం

ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కాచాపూర్ గ్రామ శివారులో బుధవారం జరిగింది. ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామానికి చెందిన నామిని చంద్రయ్య (42) ఆటో డ్రైవర్. ప్రయాణికులతో కరీంనగర్ నుంచి వీణవంకకు వెళ్తున్నాడు. శంకరపట్నం మండలం కచాపూర్ గ్రామ శివారులో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. అందులో ఉన్న ఆటో డ్రైవర్ చంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. గాజులకుమార్, మొహమ్మద్ సోయల్‌ల ఇద్దరికీ స్వల్ప గాయాల య్యాయి మృతుడి భార్య నామిని సునీత నా యొక్క భర్త రాత్రి సమయంలో ఆటో నడపడం వల్ల ఆటో అదుపు తప్పి పడిపోవడంతో చనిపోయాడని నా భర్త మృతికి ఎలాంటి అనుమానాలు లేవని కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు సేకరిం చిన ఎస్సై దేశ్ చంద్రశేఖర్ కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

పారమితలో షీ టీమ్ అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కరీంనగర్

నగరంలోని స్థానిక పొన్నం కాంప్లెక్స్‌లో గల పారమిత లెర్నర్స్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆకతాయిలు అమ్మాయిలను వేధిస్తూ కనిపిస్తే వెంటనే షీ టీంకు సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసినా, ర్యాగింగ్‌కి పాల్పడ్డా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, ఉపాధ్యాయులు జి.నాగరాజు, సుభాష్, గోలి సుధాకర్, బి.కవిత తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-కరీంనగర్

పాల్గొన్న మంత్రి గంగుల

సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా నగరంలోని 19వ డివిజన్ రేకుర్తి శివాలయ ఆవరణలో (బంజారా) లంబాడీల ఆరాధ్య దైవం, బాల బ్రహ్మచారి సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లంబాడీల కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్ ఎదుళ్ల రాజశేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు
చర్యలు మానుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్

గుజరాత్ అల్లర్లపై సంచలనాత్మక డాక్యుమెంటరీ రూపొందించిన బ్రిటిష్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ (బీబీసీ)పై మోడీ ప్రభుత్వం ప్రతీకార చర్యలకు దిగడం సిగు చేటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. బీబీసీలో పని చేస్తున్న సిబ్బంది ఫోన్లను, లాప్టాప్లను స్వాధీనం చేసుకోవడం అంటే పత్రికా స్వేచ్ఛను, రాజ్యాంగ హక్కులను, కాలరాయడమే అన్నారు. మీడియా సంస్థలపై ఉద్దేశపూర్వకంగా దాడులు జరుగుతు న్నాయని, కేంద్ర ప్రభుత్వ విధానాల్ని విమర్శిస్తే ప్రతీకార ధోరణితో కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలు దాడులకు దిగడం శోచనీయమన్నారు. మీడియా సంస్థల్ని లక్ష్యంగా చేసుకొని పదేపదే బెదిరింపులకు పాల్పడుతు న్నారని ఆయన ఆరోపిం చారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. జర్నలిస్టులు, మీడియా సంస్థల హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. గుజరాత్ లో 2002లో జరిగిన హింసకాండ భారతదేశంలోని మైనార్టీల ప్రస్తుత స్థితిగతులపై బీబీసీ రెండు డాక్యు మెంటరీలను ప్రసారం చేసిన నేపథ్యం లోనే ఈ దాడులు జరిగాయని ప్రభుత్వ విధానాలను విమర్శించిన న్యూస్ క్లిక్, న్యూస్ లాండ్రీ, దైనిక్ భాస్కర్ భారత్ సమాచార్, కార్యా లయాల్లోనూ 2021లో ఐటీ శాఖ సోదాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. స్వతంత్ర మీడియాను బెదిరించే సాధనాలుగా కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను వాడుకుంటుందని, దీన్ని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ విద్యా విధానం 2020 పై విద్యా సదస్సు

నవతెలంగాణ-కరీంనగర్:జాతీయ విద్యా విధానం 2020పై విద్యా సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పోరెడ్డి దామోదర్ రెడ్డి, యాంసాని ఉమా రాణి, ఆర్.చంద్రశేఖర్, తూముల తిరుపతి పిలుపునిచ్చారు. ఈనెల 19న నగరంలోని స్థానిక వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో నూతన జాతీయ విద్యా విధానం 2020 అనే అంశంపై విద్యా సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. రాజ్యాంగ విలువలైన ప్రజాస్వామిక, లౌకిక, సామ్యవాద భావాలను ఎక్కడ పొందు పరచలేదని పేర్కొన్నారు.

అదృశ్యమైన యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-వెల్గటూర్

మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో మంగళవారం అదృశ్యమైన యువతి వ్యవసాయ బావిలో శవమై కనిపించింది. ఈ ఘటన ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది. స్థానిక ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మాచర్ల సరిత(21) మంగళవారం ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని తండ్రి చంద్రయ్య పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బుధవారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా బావిలో శవమై కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పైకి తీసి, పోస్టు మార్టర్ నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వెల్గటూర్

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తరాళ్ల కొండయ్య (55) 20 ఏండ్ల నుంచి మోకాళ్ల నొప్పులతో బాధపడుతూ నడవలేని పరిస్థితిలో స్టాండ్ పట్టుకొని నడిచేవాడు. బుధవారం తెల్లవారిజామున ఇంట్లో పురుగుల మందు తాగి వాంతులు చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి జగిత్యాల సివిల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యతో మృతి చెందాడు. మృతుడి కొడుకు తరాళ్ల శేఖర్ ఇచ్చిన ఫైర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏషియన్ ఆస్పత్రిపై కేసు నమోదు చేయాలి

- డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిరుపతి యుగంధర్

నవతెలంగాణ-కరీంనగర్

మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిరువతి యుగంధర్

ఏషియన్ ఆస్పత్రిని సీజ్ చేసి యాజమాన్యంపై హత్యా యత్నం కేసు నమోదు చేయాలని డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిరుపతి, యుగంధర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన మానిపటి రాజేష్ గడ్డిమందు తాగాడు. అతని చికిత్స నిమిత్తం నగరంలోని ఏషియన్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఉదయం వైద్యులు చికిత్స అందిస్తున్నామని చెప్పారు. కానీ మధ్యాహ్నం చనిపోయాడు. సరైన వైద్యం అందలేకనే రాజేష్ మృతి చెందాడని ఆరోపిస్తూ బంధువులు ఆందోళన చేపట్టారు. అనంతరం తిరుపతి, యుగంధర్ మాట్లాడుతూ... నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్పిటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇసుక లారీలను అడ్డుకున్న మహిళలు

- ఇసుక తరలింపుతో రోడ్డు ధ్వంసమవుతుందని ఆందోళన
- రోడ్డుపై బైటాయించి ధర్నా

నవతెలంగాణ-జమ్మికుంట

ధర్నా చేస్తున్న మహిళలు

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో ఇసుక లారీల ఓవర్ లోడ్ వలన రోడ్డు ధ్వంసం అవుతుందని బుధవారం సాయంత్రం మహిళలు ధర్నాకు దిగారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. సుమారు మూడు గంటల పాటు ఆందోళన చేశారు. మండలంలోని మానేరు పరివాహ ప్రాంతమైన తనుగుల, వావిలాల గ్రామాల నుంచి సదరు ఇసుక కాంట్రాక్టర్ ఓవర్ లోడ్‌తో ఇసుక లారీలను నడపడం వలన రోడ్డు మొత్తం ధ్వంసమౌతోంది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా దుమ్ముదులి ఇండ్లలోకి విపరీతంగా రావడంతో తినేటటువంటి ఆహార పదార్థాలలో కలవడం వలన అనారోగ్య సమస్యలు వస్తున్నాయని మహిళలు ఆరోపిస్తున్నారు. కనీసం దుమ్ము ధూళి రాకుండా రోడ్డుపై నీటిని కూడా చెల్లించడం లేదని వారు మండిపడ్డారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు మామూలుగా తీసుకోవడం బాధాకరమన్నారు. ఓవర్ లోడ్‌తో నడిచే ఇసుక లారీలు ఆపాలని వెంటనే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సదరు కాంట్రాక్టర్ పై తగు చర్యలు వారు కోరారు. ఈ కార్యక్రమంలోపంజాల మల్లమ్మ, కందాల వినోద, సుమారు 50 మంది మహిలలు పాల్గొన్నారు.



అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

నవతెలంగాణ-కరీంనగర్

నగరంలోని స్థానిక కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక ఎస్ఓఎఫ్ అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్లలో అత్యధిక బంగారు పతకాలు, అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులకు ఆంగ్ల భాష పట్ల చాలా అవగాహన పెంపొందించాలని, వాటికి సంబంధించిన పలు పోటీ పరీక్షల్లో పాల్గొనేలా ప్రోత్సాహం అందించాలన్నారు. కె.హవీష్ రెడ్డి 3వ తరగతి, డి.అర్జున్ చంద్ర 4వ తరగతి, ఎం.శ్రీయాన్స్ 5వ తరగతి, ఎం.శివేన్ రెడ్డి 5వ తరగతి, వి.ఆరాధ్య 5వ తరగతి, కె.కీర్తన్ సాయి 5వ తరగతి, సిహెచ్.శ్రీహిత రెడ్డి 6వ తరగతి, తదితరులు బంగారు పతకాలు, జోనల్ ర్యాంకులు సాధించగా పుష్పగుచ్చాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాయకులు అరెస్టు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

బీజేపీ మండల అధ్యక్షులు బట్టు జకరయ్య ప్రధాన కార్యదర్శి సుంచు రానదీర్, బాలు, బీజేవైఎం ఉపాధ్యక్షులు పుప్పెం మహేందర్, సదల మహేష్, ప్రసాద్, రైతు ఉద్యమ నాయకుడు బద్దం శ్రీనివాస్ రెడ్డిలను మంగళవారం రాత్రి అరెస్టు చేశారు.

హత్ సే హత్ జోడో యాత్రలో రోహిత్‌రావు

నవతెలంగాణ-కరీంనగర్

యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

హత్ సే హత్ జోడో యాత్ర నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్ర పాలకుర్తికి చేరుకుంటున్న సందర్భంగా యాత్రకు సంఘీభావంగా కరీంనగర్ నియోజకవర్గ నాయకులు, దివంగత ఎమ్మెస్సార్ మనువడు మేనేని రోహిత్‌రావు ఆధ్వర్యంలో చలో పాలకుర్తి నినాదంతో భారీ ర్యాలీగా బయలుదేరి పాలకూర్తి యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేని రోహిత్‌రావు మాట్లాడుతూ..రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశంలో మంచి మార్పు మొదలైందని, కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ యాత్రలో జిల్లా నాయకులు, నగర, రూరల్ కొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారు..

ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సురేందర్

నవతెలంగాణ-రాయికల్

విద్యతోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సోమిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని ఆలూరు ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థి దశలో పదో తరగతి ఉత్తీర్ణతే కీలకమని ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన గుట్ట మీది గట్టు మల్లన్న జాతర

పాల్గొన్న మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కొత్తపల్లి : మండలంలోని కమాన్‌పూర్ గ్రామపంచాయతీలో గుట్టమీద నాలుగు రోజుల నుంచి అంగరంగ వైభవంగా జరిగిన మల్లన్న బోనాల జాతర బుధవారం ముగిశాయి. మంత్రి గంగుల కమలాకర్ హాజరై మల్లన్న దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు చేస్తామని,మెయిన్ రోడ్డు నుండి గుట్ట వరకు రోడ్డు పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. పిట్టల కరుణ రవీందర్ జడ్పీటీసీ, పిల్లి శ్రీలత మహేష్ ఎంపీపీ, రెడ్డవేని మధు మార్కెట్ కమిటీ చైర్మన్, జింక సంపత్ సర్పంచ్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

(గట్టు మల్లన్నను దర్శించు కుంటున్న గంగుల కమలాకర్

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

నవతెలంగాణ- శంకరపట్నం : శంకరపట్నం మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కెవికె శ్రీనివాస్‌రెడ్డి హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. రైతులకు డ్రోన్ ద్వారా ఫర్టిలైజర్స్ స్ప్రే చేయడం, ఎలాగో డెమోనిస్ట్రేషన్ అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు పెంపొందించుకొని ఖర్చు తగ్గించుకొని అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు కోఆర్డినేటర్ రమేష్ ,ఏఈఓ శ్రావణి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ

విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్న ఎస్ఐ, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-తిమ్మాపూర్ : మండలంలోని రామకృష్ణ కాలనీలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో బీఆర్ఎస్ తిమ్మాపూర్ మండలం ఉపాధ్యక్షులు దావు సంపత్‌రెడ్డి సుమారు 250 మంది విద్యార్థులకు షఉస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఎం.డి. ఎస్సై ప్రమోద్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ మీసాల అంజయ్య, ఉప సర్పంచ్ ప్రణీత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా రెడ్డి సంఘం పాలకవర్గానికి సన్మానం

నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

నవతెలంగాణ-తిమ్మాపూర్ : ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి, ఉపాధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వరరెడ్డి, గన్ను మహేశ్వరరెడ్డి, కోశాధికారి మధుకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు దారం జగన్నాథ రెడ్డి, దాసరి రాంరెడ్డి, ద్యావ భాస్కర్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, ఏనుగు చుక్కా రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి పాటు కార్య వర్గాన్ని రామకృష్ణ కాలనీ రెడ్డి సంఘం సభ్యులు బుధవారం ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ మీసాల అంజయ్య, గ్రామ సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామస్థులు దావు రాజి రెడ్డి, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.

సౌత్ జోన్ ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలకు వాగేశ్వరి విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తిమ్మాపూర్ : ఈనెల 9,10తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలు కోదాడలోని అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించారు. వాగేశ్వరి పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆర్. శివాని డిస్కస్త్రో విభాగంలో సెకండ్ ప్రైజ్ సాధించి, నేషనల్ స్థాయికి ఎంపిక అయినట్టు కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్‌రెడ్డితో పాటు సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, కళాశాల డైరెక్టర్లు వినోద్, ప్రకాష్ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, విద్యార్థిని అభినందించారు.

జాతీయస్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థిని కి ఘన సన్మానం

జాతీయస్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థిని నీ పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానిస్తున్న

నవ తెలంగాణ: చొప్పదండి : చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాల కు చెందిన విద్యార్థిని జాతీయస్థాయి బాల్ బాడ్మింటన్ ఎంపిక కావడంతో గురుకుల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు. కళాశాల చెందిన తమ్మిడి మానస నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ లో నిర్వహించిన బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని జాతీయస్థాయికి ఎంపికయ్యారు. జాతీయస్థాయిలో గురుకుల పాఠశాల పేరును తీసుకురావాలని కోరారు. గురుకుల కళాశాల పిడి శారదను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంబోజి శేఖర్, పేరెంట్స్ కమిటీ నాయకులు విజయ, అజయ్ కుమార్, సత్తయ్య, వెంకటేష్, శంకర్, లిఖిత, సంపత్, సదానందం, లచ్చయ్య, శ్రీనివాస్, ప్రభాకర్, సుధాకర్, శంకర్ రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- హుజూరాబాద్ : పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. అవసరం ఉన్నవారు కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గాందే రాధికా శ్రీనివాస్, వైస్‌చైర్మెన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.

హెల్త్ వెల్నెస్ సేవలు వినియోగించుకోవాలి

వతెలంగాణ-బుగ్గారం : గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా మండలంలోని శేకల్ల గ్రామంలో సర్పంచ్ వెల్కటూరి మమత-రమేష్ ఆధ్వర్యంలో హెల్త్‌మేళా బుధవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు, ప్రజలకు క్యాన్సర్ తదితర వ్యాధులపై అవగాహన కల్పించి, వారిని పరీక్షించి మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెల్కటూరి మమత-రమేష్,హెల్త్ ఆఫీసర్ సహాన్య, పాఠశాల సిబ్బంది, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఆసీఫ్‌నగర్‌లో కంటి అద్దాలు పంపిణీ

ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్


కళ్ళ జోడు ఇస్తున్న శ్రీలత మహేష్

నవతెలంగాణ - కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్‌నగర్ గ్రామంలో కంటి వెలుగు ప్రోగ్రాంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడారి శాంత శ్రీనివాస్, ఎంపీటీసీ దావా కమల మనోహర్, జెడ్పి కోఆప్షన్ సాబీర్, డాక్టర్ మౌనిక, ఏఎన్ఎం శ్వేత, వార్డు సభ్యులు దూలం సుధాకర్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నా జన్మ ధన్యమైంది : ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ-మల్యాల : జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆంజనేయస్వామి ఆలయానికి ముఖ్యమంత్రి రావడంతో నా జన్మ ధన్యం అయిందని స్థానిక ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. గత పాలకుల హయంలో కొండగట్టు అభివృద్ధి నోచుకోలేదన్నారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ. 100 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. దేశంలోనే ప్రత్యేక ఆంజనేయస్వామి ఆలయంగా రూపుదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలిపారు. రూ. 100 నుండి 1000 కోట్ల వరకు అయిన నిధులు కేటాయించేందుకు వెనుకాడ బోమని సీఎం కేసీఆర్ స్పష్టం చేసినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీంతో తన ఇలవేల్పు అయిన అంజన్న స్వామి రుణం తీర్చుకునే అవకాశం నాకు అదృష్టంలా వచ్చిందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటానని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, సర్పంచ్ బద్ధం తిరుపతిరెడ్డి, వివిధ విభాగాల అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో పోలీసు అధికారుల అధికారిక ఫోన్ నెంబర్లు

నవతెలంగాణ -జగిత్యాలటౌన్ : జగిత్యాల జిల్లాలోని పోలీసు అధికారుల అధికారిక ఫోన్ నెంబర్లు మారనున్నాయి. మారిన నెంబర్లు ఈనెల: 16 నుంచి పని చేయనున్నాయి. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని జిల్లా ఎస్పీ ఏ.భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ 8712656800 , అడిషనల్ ఎస్పీ 8712656801, జగిత్యాల డి ఎస్పి 8712656802, మెట్‌పల్లి డీఎస్పీ 8712656803, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ 8712656804, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ 8712656807, జగిత్యాల సీసీఎస్ సీఐ 8712656810, జగిత్యాలటౌన్ సీఐ 8712656815, జగిత్యాల రూరల్ సిఐ 8712656816, మల్యాల సిఐ 8712656818, ధర్మపురి సిఐ 8712656817, కోరుట్ల సిఐ 8712656820, మెట్‌పల్లి సిఐ 8712656819, జగిత్యాల రూరల్ ఎస్ఐ 8712656822, జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ 8712656823, కొడిమ్యాల ఎస్ఐ 8712656831, మల్యాల ఎస్ఐ 8712656830, పెగడపల్లి ఎస్ఐ 8712656832, గొల్లపల్లి ఎస్ఐ 8712656826, వెల్గటూర్ ఎస్ఐ 8712656827, ధర్మపురి ఎస్ ఐ 8712656 824, బుగ్గారం ఎస్ఐ 8712656829, సారంగాపూర్ ఎస్ఐ 8712656825, బీర్పూర్ ఎస్ఐ 8712656828, రాయికల్ ఎస్ఐ 8712656791, మేడిపల్లి ఏస్ఐ 8712656792, కోరుట్ల ఎస్ఐ 8712656790, కథలాపూర్ ఎస్ఐ 8712 656793, మెట్పల్లి ఎస్ఐ 8712656794, ఇబ్రహీంపట్నం ఎస్ఐ 8712656795, మల్లాపూర్ ఎస్ఐ 8712656796 నంబర్లలో ప్రజలు అత్యవసర పరిస్థితులలో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఎన్నికైన నూతన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణకాలనీలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిలుగా అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ మీసాల అంజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సొంబారి కొమురయ్య హాజరై మాట్లాడారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా కిన్నెర అంజి, ప్రధాన కార్యదర్శిగా అల్వాల అనిల్, గౌరవ సలహాదారుడుగా అల్వాల తాపాల్, ముఖ్య సలహాదారుడుగా అల్వాల రాజయ్య, ఉపాధ్యక్షులుగా రొడ్డ శ్రీకాంత్, కళ్లెం బాలస్వామి, ఇనుకొండ సంపత్, అల్వాల అనిల్, కార్యదర్శులుగా అల్వల చందు, దావు అనిల్ బాబు, కోశాధికారిగా ఇనుకొండ నరేష్, ప్రచార కార్యదర్శిగా కవ్వంపెల్లి ఆంజనేయులు,కార్యవర్గ సభ్యులుగా గంధం అంజి ,గంధం రాజు, బోడపర్తి వెంకటేష్‌లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్, సహాయ కార్యదర్శి కోయడ మురళి, నాయకులు గడ్డం అనిల్, నియోజవర్గ సీనియర్ నాయకులు సంగుపట్ల మల్లేశం,మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, గౌరవ అధ్యక్ష, సలహాదారులు బొర్ర రవీందర్,దుర్గం రాజ మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అజయ్, తాళ్ల పెల్లి నందకిషోర్, మండల ప్రచార కార్యదర్శి అలువాల సంపత్, కోశాధికారి గాజ సాగర్,గోదరి కనుకయ్య పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి

సేవాలాల్ మహారాజ్‌కి పూజలు చేస్తున్న నాయకులు,

నవతెలంగాణ-పెగడపల్లి : పెగడపల్లి మండల పరిధిలోని ఏడుమోటలపల్లి, మద్దులపల్లి గ్రామాల్లో గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి బుధవారం నిర్వహించారు. భోగ బండారు కార్యక్రమం నిర్వహించి, గిరిజన మహిళలు సాంప్రదాయ, నృత్యాలు చేసి సంత్ సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, ఎంపీటీసీ మందపల్లి అంజయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగావత్ తిరుపతి నాయక్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శి లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు చిరంజీవి నాయక్, లింగాపూర్ సర్పంచ్ శంకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోలి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షుడు సంధి మల్లారెడ్డి, పూసాల తిరుపతి, విజయ్ భాస్కర్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని సిరిపూర్‌లో గ్రామ సర్పంచ్ బుఖ్య గోవింద నాయక్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ సంది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునవాత్ రాజు,రైతు సమన్వయం సమితి అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి,కార్యదర్శి రంజిత్ పాల్గొన్నారు.

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయ కార్యవర్గం ఎన్నిక

నగదు అందజేస్తున్న సభ్యులు

నవతెలంగాణ-మల్లాపూర్ : మండలం వెంక ట్రావుపేట గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ నిర్మాణం కోసం నిర్మాణ కమిటీని ఏర్పాటు చేశారు. తోట తిరుపతిని చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. నిర్మాణ కమిటీలో 63 మంది సభ్యులు రూ.5వేలతో సభ్యత్వం తీసుకుని రూ.3,15,000 లక్షల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఆవరణలో చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగుల మమత-రాజేష్, ఎంపీటీసీ తోట సుజాత-శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొడిమ్యాల రవి, క్యాషియర్ బోగి వెంకటి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పెసరు రమేష్, ఎదురుగట్ల లక్ష్మినారాయణ, మచ్చర్ల దశరథ్ రెడ్డి, మీనుగు చంద్రశేఖర్, బోగె శ్రీనివాస్, బాజోజి రమణయ్య, పన్నాల లక్ష్మణ్‌రెడ్డి, కనుముల చిన్న వెంకయ్య పాల్గొన్నారు.

సంగం గ్రామంలో భూములలో సర్వే నిలిపివేయాలి

వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-మల్లాపూర్ : గ్రామంలోని కొన్ని సర్వే నెంబర్లలో సర్వే నిలివివేయాలని సంఘం గ్రామ స్తులు డిప్యూటీ తహ సీల్దార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు సర్వే నెంబర్లు మార్పిడికి పాల్పడి గ్రామ శివారులో ఉన్న భూమిని కాజేయాలని చూస్తున్నారన్నారు. ఆ సర్వే నెంబర్లను భూములలో సర్వే నిలిపివేసి సంఘం శ్రీరాంపూర్ గ్రామాలకు హద్దులను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : జగిత్యాల ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిరుపేదలైన 25 మందికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేకర్‌గౌడ్, డాక్టర్ విజయ్,యూత్ అధ్యక్షులు శేకర్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రెండో వార్డులో కంటి వెలుగు ప్రారంభం

కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న రుద్ర రాజు

నవతెలంగాణ - కొత్తపల్లి : కొత్తపల్లి మున్సిపాలిటీలోని రెండో వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు స్వయంగా పరిశీలించి మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ ప్రోగ్రామ్ ను స్థానిక నాయకులు బండ గోపాల్ రెడ్డి ఇంటిలో ప్రారంభించామని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రవీందర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వినత, కంటి వెలుగు క్యాంప్ కోఆర్డినేటర్ శంకర్, డాక్టర్ నౌశిబ అంజుమ్ మెడికల్ ఆఫీసర్, అప్రో మెట్రిస్ట్ డిఈవో మౌనిక, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రేపటి నుంచి ప్రారంభం కానున్న అంబేద్కర్ భవనాన్ని మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధికారులతో కలిసి పరిశీలించారు.

సుద్దపెల్లిలో చర్చి నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ- పెగడపల్లి : పెగడపల్లి మండల పరిధిలోని సుద్దపెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే చర్చి నిర్మాణ పనులను జగిత్యాల జిల్లా చర్చిల అసోసియేషన్ చైర్మన్ జీవరత్నం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు ప్రశాంత్, జాన్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ముందస్తు అరెస్టు

పెగడపల్లి పోలీస్ స్టేషన్ లో అదుపులో ఉన్న ప్రతిపక్ష నాయకులు.

నవతెలంగాణ-పెగడపల్లి : సీఎం కేసీఆర్ కొండగట్టు పర్యటన నేపథ్యంలో పెగడపల్లి మండలంలోని ప్రతిపక్ష నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్,మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల విష్ణు, ఎమ్మార్పిస్ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి దీకొండ మహేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు చింతకింది కిషోర్, బీఎస్పీ మండల అధ్యక్షుడు నక్క గంగాధర్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి :

మెట్‌పల్లి పట్టణంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు పోలీసులు కాంగ్రెస్, బిజేపి, జనసమితి, రైతు నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అరెస్టు చేసిన వారిలో చెరకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి,మెట్.పల్లి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఖుతుబోద్దీన్ పాషా,నిజామాబాద్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్, వేంపెట్ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్,జన సమితి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మెట్‌పల్లి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ముల సంతోష్‌రెడ్డి,బి జె పి మండ లాధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్ లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

బీఎస్పీ సుద్దపల్లి మహిళా కమిటీ నియామకం

సుద్దపెల్లి నూతన బీఎస్పీ మహిళా కమిటీ,

నవతెలంగాణ- పెగడపల్లి : మండల పరిధిలోని సుద్దపెల్లి గ్రామంలో బీఎస్పీ మహిళా విభాగం నూతన కమిటీని మైనార్టీ సెల్ మండల అధ్యక్షురాలు షాహినా బేగం అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా షబానా బేగం, ప్రధాన కార్యదర్శిగా ముంజ సుమలత, ఉపాధ్యక్షురాలు ముంజ అనూష, కార్యదర్శి కాళ్ల పోచవ్వ, కోశాధికారి సిద్దుల ఎల్లవ్వ లకు నియామక పత్రాలను బీఎస్పీ మండల అధ్యక్షుడు నక్క గంగాధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరి శంకరయ్య, సీపెల్లి బాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి చేయూత

విద్యార్థిని కి ఆర్థిక చేయూతనందించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-చొప్పదండి : మండలంలోని అర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న దీకొండ సాన్విత తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో నిరాశ్రయులుగా మారడంతో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం అర్నకొండలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బందిని కలిసి చిరు సహాయంగా రూ.15వేలు జమ చేసి బాలిక పై చదువుల కోసం డిపాజిట్ చేసి ఆర్థిక చేయూతందించారు.

పత్తి క్వింటాల్‌కు గరిష్ట ధర రూ. 8000

నవతెలంగాణ-జమ్మికుంట : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం కాటన్ విడి పత్తి 1613 క్వింటాళ్లు 107 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్టధర రూ.8000, మోడల్ ధర రూ.7800, కనిష్ట ధర రూ.7300 పలికింది. అలాగే కాటన్ బ్యాగ్స్‌లలో 23 క్వింటాళ్లు 8 మంది రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.7500, మోడల్ ధర రూ. 7000, కనిష్ట ధర రూ. 6000 పలికిందని మార్కెట్ కార్యదర్శి గుగులోత్ రెడ్డి పాల్గొన్నారు.

హత్ సే హత్ జోడోయాత్రలో పత్తి కృష్ణారెడ్డి

జోడో యాత్రలో పాదయాత్ర చేస్తున్న కష్ణారెడ్డి

నవతెలంగాణ-జమ్మికుంట : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో పాలకుర్తి నియోజకవర్గంలో సాగుతోంది. ఈ యాత్రలో కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జిల్లా, డీసీసీ ప్రెసిడెంట్ కవ్వంపల్లి సత్యానారాయణతో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పోడేటి బిక్షపతి జమ్మికుంట పట్టణ సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ప్రతిభా పరీక్ష విజయవంతం

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జెల శ్రీకాంత్

పరీక్ష పత్రం ఆవిష్కరిస్తున్న ఏ బూసి ఆర్యన్ కౌశిక్

నవతెలంగాణ-జమ్మికుంట : ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రాన్ని పట్టణంలోని విద్యోదయ పాఠశాలలో ఆ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఏబూసి ఆర్యన్ కౌశిక్ ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసే విధంగా త్వరలో రాబోతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు ఒక మార్గదర్శకంగా ఈ పరీక్ష ఉంటుందని ఆయన అన్నారు. ప్రతిభా పరీక్ష నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాయకులను విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ ఆర్యన్ కౌశిక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రోన్ వినియోగంపై ప్రదర్శన క్షేత్రం

వరికి డ్రోన్ తో పిచికారిని పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు,అధికారులు

నవతెలంగాణ-గన్నేరువరం : మండలంలోని ఖాసింపేట రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట, వ్యవసాయశాఖ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై అవగాహనతో పాటు క్షేత్ర ప్రదర్శన బుధవారం నిర్వహించారు. అగ్రికల్చర్ డ్రోన్ల ప్రాజెక్ట్ 2022-23లో భాగంగా గ్రామంలో రైతుల వరి సాగులో 25 ఎకరాలలో డ్రోన్ యంత్రం సహాయంతో నానో యురియా పిచికారీ చేసే విధానంపై ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంప మల్లీశ్వరి వెంకన్న, ఎంపీటీసీ ఏలేటి స్వప్న చంద్రారెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు బద్దం తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ బద్దం సంపత్ రెడ్డి, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ జీల తిరుపతి పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మహిళా రైతు మృతి

నవతెలంగాణ-కోరుట్ల : విద్యుద్ఘాతంతో మహిళా రైతు మృతి చెందింది. ఈఘటన కోరుట్ల మండల యూసుఫ్‌నగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. యూసుఫ్‌నగర్‌కు చెందిన పతంగి ఈశ్వరి తన పొలంలో పని చేయడానికి వెళ్లింది. అయితే అక్కడ 11కేవి లైన్ వైర్లు భూమి మీద పడి ఉన్నాయి. కరెంట్ వైర్ తగలడంతో ఆమె అక్కడికక్కడే కాలి మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ టాలెంట్ టెస్ట్ కరపత్రాలను ఆవిష్కరించిన డీఈఓ

నవతెలంగాణ -సిరిసిల్ల : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పిలుపునిచ్చారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నిర్వహిస్తున్న టాలెంట్ కరపత్రాలను డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహిళా విభాగ కన్వీనర్ పూజ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడానికి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తుందని అన్నారు. పదోతరగతి విద్యార్థులకు ఈ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ ప్రశ్నపత్రాలను ప్రముఖ విద్యావేత్తల చేత తయారు చేయించినట్టు తెలిపారు. జిల్లాలోని పదోతరగతి విద్యార్థులు అందరూ ఈ టాలెంట్ టెస్ట్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లారం ప్రశాంత్, ఆదిత్య, సాదిక్, శశి పాల్గొన్నారు.

పేదలందరికి ఇంటి స్థలం, రూ.5లక్షలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు

రిలే దీక్షలు ప్రారంభిస్తున్న స్కైలాబ్ బాబు

నవతెలంగాణ - సిరిసిల్ల : సిరిసిల్ల పట్టణంలోని నిరుపేదలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల డ్రాలో పేర్లురాని అందరికి ప్రభుత్వం స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజు కొనసాగాయి. స్కైలాబ్‌బాబు పాల్గొని దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. మంత్రి కేటీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇండ్ల కోసం మహిళలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని తక్షణమే ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలో నిరుపేదలు ఎంతమంది ఉన్నారో గతంలోనే అధికారులు గుర్తించారని, 3000 మందికి ఇండ్లు ఇస్తామని 2000 మందికి ఇచ్చారన్నారు. 963 మందికి డ్రాలో పేరు రాలేదని పక్కనపెట్టడం దారుణమని వాపోయారు. వీరందరికీ తక్షణమే గుంట జాగా కేటాయించి, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఇంటి నిర్మాణానికి నయా పైసా ఇవ్వడం లేదని విమర్శించారు. పేదలను మోసం చేయడంలో బీజేపీ బీఆర్ఎస్ కంటే రెండు ఆకులు ఎక్కువే చదివిందని అన్నారు. సిరిసిల్లలో నిరుపేదలకు ఇండ్లు వచ్చేవరకు సీపీఐ(ఎం) వారి పక్షాన ఉండి పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. మంత్రి జోక్యం చేసుకొని పేదలకు ఇండ్లు ఇవ్వకపోతే పెద్దూరులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో ప్రవేశిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడారు. పేదల ప్రాథమిక మౌలిక అవసరాలైన కూడు, గూడు, నీడ, కల్పించడం పాలకవర్గాల కనీస బాధ్యత అని అన్నారు. పాలకులు చేయనప్పుడు ప్రజలే పోరాడి సాధించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కమిటీ సభ్యుడు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, గురజాల శ్రీధర్, గణేష్, ముక్తికాంత, అశోక్, సూరం పద్మ, శ్రీరామ్ సదానందం, వివిధ ప్రజాసంఘాల నాయకులు అజయ్, సామల కవిత, ఎలిగేటి రాజశేఖర్, అశోక్, స్వప్న పాల్గొన్నారు.

లబ్దిదారులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - గంభీరావుపేట : దేశంలో ఎక్కడా లేని పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. బుధవారం గంభీరావుపేట గ్రామంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయలక్ష్మణ్, ఎంపీపీ వంగ కరుణసురేందర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబెర్ ఆహేం, ఉపసర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

రామగుండం సీపీని కలిసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

సీపీని సన్మానిస్తున్న ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

నవతెలంగాణ - గోదావరిఖని : రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరిని కమిషనరేట్‌లోని చాంబర్‌లో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, యూనియన్ బృందంతో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. పారిశ్రామిక కేంద్రం అయిన రామగుండంలో శాంతి భద్రతల పరిరక్షించాలని, మత్తు, మాదకద్రవ్యాన్ని బారిన పడుతున్న యువతకు కౌన్సిలింగ్ నిర్వహించి వాటి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. ఆయనవెంట నాయకులు నర్సింహరెడ్డి, ధర్మపురి, వంగ లక్ష్మిపతిగౌడ్, రవీందర్‌రెడ్డి, బర్ల మనోహర్, తాటి రాజయ్య ఉన్నారు.

డ్రా ద్వారా ఎంపికైన వారికే ఇండ్లు కేటాయించాలి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

నవతెలంగాణ - గోదావరిఖని: గతంలో డ్రా ద్వారా ఎంపికైన లబ్దిదారులకే మొదటగా డబల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని, ఆ తరువాతే మిగతా వారికి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 33, 34వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు ఎర్ర మధు, దొంతుల లింగం ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జోడో యాత్ర చైర్మన్ ఎండీ.ముస్తఫా, నాయకులు బొంతల లచ్చన్న, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, పాతపెల్లి రవి చుక్కల శ్రీనివాస్, పాతిపెల్లి రవికుమార్, తదితరులున్నారు.

భూపాలపల్లిలో అక్రమంగా డిస్మిస్ చేసిన షాట్ ఫైరర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

నవతెలంగాణ - గోదావరిఖని

సింగరేణి భూపాలపల్లి ఏరియాలో షాట్ ఫైరర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ అనే మైనింగ్ స్టాఫ్‌ను మిస్ ఫైర్ జరిగిందనే పేరుతో యాజమాన్యం అక్రమంగా అతన్ని డిస్మిస్ చేసిందని, అతని డిస్మిస్‌ను రద్దు చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జిడికే వన్ ఇంక్లయిన్ లో మైనింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. యాజమాన్యం వెంటనే డిస్మిస్ చేసిన షాట్ ఫైరర్ ను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి కన్వీనర్ ఆరెల్లి పోషం, బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి ఉపాధ్యక్షుడు రంగు శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి మిట్ట శంకర్, నాయకులు ఎ.సురేష్, ఎస్.వెంకట్‌రెడ్డి, ఆకునూరి శంకరయ్య ఉన్నారు.

గిరిజన సమస్యల సాధనకై పోరాటమే

సేవాలాల్ కు నిజమైన నివాళి

నవతెలంగాణ-కరీంనగర్

గిరిజన సమస్యల సాధన కోసం పోరాటమే సేవాలాల్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్ పిలుపునిచ్చారు. సేవాలాల్ 284వ జయంతోత్సవాలలో భాగంగా బుధవారం నగరంలోని స్థానిక విద్యానగర్‌లో సేవాలాల్ గుడి నిర్మాణం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీమా సాహెబ్ మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలతో పాటు ఇచ్చిన వాగ్దానాల అమలుకై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలా నాయక్, మోతిలాల్, రజనీష్, దేవీలాల్, అజయ్, అనసూయ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ - చందుర్తి : బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చందుర్తి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు , స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చింతల దేవయ్య(50) వ్యక్తిగత పనుల నిమిత్తం వేములవాడ వెళ్లి తిరిగి వస్తుండగా నర్సింగాపూర్ బస్టాండ్ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనం తప్పించబోయి అదుపుతప్పి పడిపోవడంతో పడ్డాడు. ఈ ఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై చందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పరిహారం కాదు.. రక్షణ చర్యలేవి?

- మల్టిపుల్ వర్క్స్‌తో కార్మికుల ప్రాణాలను హరిస్తున్న పరిశ్రమలు
- సెటిల్‌మెంట్లతో సరిపెడుతున్న యాజమాన్యాలు
- హరిత బయో ఫ్యాక్టరీపై కఠిన చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ - తిమ్మాపూర్

అరకొర వేతనాలతో కార్మికుల శ్రమను దోచుకుంటున్న పరిశ్రమల యాజమాన్యాలు కనీస రక్షణ చర్యలు తీసుకోవడంలోనూ వెనకాడుతున్నాయి. ఇదే క్రమంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పర్లపల్లి గ్రామంలో గల హరిత బయో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కాట శ్రీనివాస్(40) కొత్తపల్లి మోయతుమ్మెద వాగు నుంచి పర్లపెల్లి లిక్కర్ ఫ్యాక్టరీకి వెళ్లే పైపులైన్ వద్ద మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు వాటర్ లిఫ్టింగ్‌లో పడి మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్యా, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. శ్రీనివాస్ మృతిపట్ల బాధిత కుటుంబీకులు మృతదేహంతో ఆందోళనకు దిగారు. దీంతో యాజమాన్యం స్పందించి పోలీస్ స్టేషన్ సాక్షిగా గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల నాయకులు కలిసి శ్రీనివాస్ కుటుంబానికి ఫ్యాక్టరీ యాజమాన్యం నుంచి రూ.20 లక్షలు ఇచ్చేందుకు బాధితులను ఒప్పించి చేతులు దులుపుకుంది.

ఘటన జరిగినప్పుడే స్పందన

ఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందించే యాజమాన్యం కార్మికులకు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండా పనులు చేయించుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు నిత్యం కంపెనీలో ఏదో ఒక రూపంలో జరుగుతూనే ఉన్నాయి. హరిత బయో ఫ్యాక్టరీలో సుమారుగా 300మంది కార్మికులు నిత్యం ఎలాంటి రక్షణ లేకుండా పనిచేస్తున్నారు. వారికి రక్షణ పరికరాలైన షూస్, హెల్మెట్, యూనిఫాం, ఫస్ట్ ఎయిడ్ మందులు అందించడంలేదు. మంగళవారం జరిగిన ఘటనలో మెకానిక్ అవసరం కానీ ఫిట్టర్‌ను తీసుకుపోయి ఆయన మరణానికి కారణం కంపెనీనే కారణమైందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పనికి తగిన నైపుణ్యంగల కార్మికుడిని నియమిస్తే ఎక్కువ వేతనం ఇవ్వాల్సి వస్తుందని ఉన్న కార్మికలతో మల్టిపుల్ వర్క్స్ చేపిస్తున్నట్టు తెలుస్తోంది. పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు అధికాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తే ఇలాంటి ఘటనలు అరికట్టవచ్చని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. కార్మికులకు రక్షణ చర్యలులతో పాటు ప్రతి ఒక్కరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ప్రతి కార్మికుడికి యాజమాన్యం రూ.50లక్షల బీమా రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

హరిత బయో ఫ్యాక్టరీ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. ఈ ఫ్యాక్టరీని చట్టానికి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. గతంలో ఈ ఫ్యాక్టరీ దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడ్డారు. ఇప్పుడు అందులో పని చేసే కార్మికులకు కనీసం కల్పించాల్సిన సౌకర్యాలు సేఫ్టీ పరికరాలు లేకపోవడంతో నిండు ప్రాణం పోయింది. ఇలాంటి ప్రమాదాల నివారణకు ఫ్యాక్టరీ యజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రకటించలేదు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా పరిశ్రమల అధికారితో కలిసి తనిఖీలు చేయాలి. యజమాన్యం కార్మికులకు కల్పించాల్సిన రక్షణ చర్యలను అమలయ్యే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలి.

– ఎడ్ల రమేష్,
సీఐటీయూ జిల్లా కార్యదర్శి

రైతులకు నాణ్యమైన సలహాలందివ్వాలి

- పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ
- డీలర్లకు 48 వారాల పాటు డిప్లొమా కోర్సు
- మొదటి బ్యాచ్‌లో జిల్లాలో 80 మందికి శిక్షణ

నవతెలంగాణ - పెద్దపల్లి : జిల్లాలో ఉన్న విత్తన, ఎరువుల క్రిమి సంహారక డీలర్లు రైతులకు నాణ్యమైన సలహాలందించి వారి వృద్ధికి దోహదపడాలని, నూతన సాగు విధానాలు, విత్తనాలు, క్రిమి సంహారక, తదితర అంశాల పై పూర్తి అవగాహన పొందాలని పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్. సంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ దేశీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కోర్సును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు.. దేశీ కోర్సులో కనీసం 10 ప్రామాణిక పరీక్షలకు హాజరైన ప్రాక్టీస్ చేసే ఇన్‌పుట్ డీలర్‌లందరికీ అందుబాటులో ఉంటుందని, జిల్లాలో ఉన్న 341 డీలర్లలో 170 మంది డిప్లొమా కోర్సు కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ప్రస్తుత సంవత్సరం 80మంది డీలర్లను ఎంపిక చేసి 48 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులను పారా ఎక్స్‌టెన్షన్ నిపుణులుగా మార్చడం ద్వారా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలను పరిష్కరించడం ఉద్దేశమని అన్నారు. 2022-23 సంవత్సరానికి జిల్లాలో 80 మంది ఇన్‌పుట్ డీలర్లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమంలో ఏటీఎంఏ, పెద్దపల్లి, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్లా నోడల్ అధికారులుగా ఉంటారని, డీఏఈఎస్ఐ ప్రోగ్రామ్‌ను నిర్వహించే శిక్షణా సంస్థలు కో-ఆర్డినేటింగ్‌గా వ్యవహరించే ప్రతి బ్యాచ్‌కు ఒకరు చొప్పున మొత్తం ఇద్దరు ఫెసిలిటేటర్లను నియమించిందని తెలిపారు. ప్రతివారం మార్కెట్ సెలవు రోజు తరగతులు నిర్వహిస్తామని, 40 వారాలపాటు తరగతులు, 8 వారాలు క్షేత్రస్థాయి పరిశీలన ఉంటుందని చెప్పారు. డిప్లొమా కోర్సు డీలర్ల కోసం ప్రత్యేక ఆలోచనతో రూపొందించామని, క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సలహాలు అందించాల్సి ఉంటుందని.. అందుకోసం పరిజ్ఞానం పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. డీలర్లు అనుభవంతో పాటు శాస్త్రీయ కారణాలతో రైతులకు వివరంగా మంచి సలహాలు చెప్పగలిగితే ఉత్తమమైన ఫలితాలు వస్తాయని, రైతులకు మెరుగైన సేవ చేసినట్లవుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ, ఆత్మ ప్రాజెక్ట్ అధికారి ఆదిరెడ్డి, ఫెసిలిటేటర్‌లు రామచంద్రారెడ్డి, కొమురయ్య, కెవికె ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ కెవికె శాస్త్రవేత్తలు, ఎరువుల, క్రిమి సంహారక డీలరు పాల్గొన్నారు.

అధికారుల సంఘం వల్ల 11వ వేజ్ బోర్డు ఒప్పందం ఆలస్యం

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

నవతెలంగాణ - గోదావరిఖని : బొగ్గు గని కార్మికులకు 11వ వేజ్ బోర్డు ఒప్పందం అధికారుల సంఘం డిపిఈ గైడ్‌లైన్స్‌ను అమలు చేయాలని కోల్ ఇండియా యాజమాన్యానికి ఇచ్చిన లేఖ వల్లే ఆలస్యం జరుగుతుందని, అధికారుల సంఘం వెంటనే కోల్ ఇండియాకు ఇచ్చిన లేఖను వెంటనే వాపస్ తీసుకొని వేజ్ బోర్డు ఒప్పందానికి సహకరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జిడికే 2, 11వ గనులలో అమరజీవి దేవూరి శేషగిరిరావు 75వ వర్థంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా శేషగిరిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల కార్మికుల సమస్యలను పరిష్కారం కావడం లేదన్నారు. సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి కన్వీనర్ ఆరెల్లి పోషం, బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, మాదన మహేష్, ఎస్.వెంకట్‌రెడ్డి, మిట్ట శంకర్, ఎం.సంపత్, పర్లపెల్లి రామస్వామి, తదితరులున్నారు.

జిల్లా కురుమ సంఘం భవన నిర్మాణానికి రూ.50 లక్షలు

రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం

నవతెలంగాణ-కరీంనగర్ : రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ నివాసంలో కరీంనగర్ జిల్లా కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. సందర్భంగా యెగ్గె మల్లేశం మాట్లాడుతూ.. జిల్లా కురుమ విద్యార్థి వసతి గృహ భవనానికి రూ. 50 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్టు హామీ ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు మీస బీరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎలుకపెల్లి లచ్చయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కర్రే రాజు, జూలపెల్లి రఘునందన్, పెద్ది ధర్మయ్య, దయ్యాల వీరయ్య, బీర్ల అజయ్ కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆర్మీలో ఉద్యోగం సాధించడం గొప్ప విషయం

ఆర్‌జీ-2 జీఎం మనోహర్

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ : ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం సాధించడం చాలా గొప్ప విషయమని సింగరేణి ఆర్‌జీ-2 జీఎం ఏ.మనోహర్ అన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్‌జీ-2 ఏరియాలో శిక్షణ పొంది ఆర్మీ అగ్నివీర్‌లో ఉద్యోగాలు సాధించిన ముగ్గురు అభ్యర్థులను బుధవారం జీఎం చాంబర్‌లో ఆయన సన్మానించారు. సింగరేణి సంస్థ పరిసర ప్రభావిత గ్రామాల అభివృద్ధి కోసం, నిరుద్యోగ యువతకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మన ఏరియా నుండి ఆర్మీలో ఉద్యోగాలు సాధించడం సంతోషకరమని అన్నారు. దేశ సేవ చేసే అవకాశం లభించడం ఎంతో గొప్పదని, క్రమశిక్షణతో ఆర్మీలో పనిచేసి సింగరేణికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, డీజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, శిక్షకులు బి.దేవరెడ్డి, హనీఫ్, సిఈఆర్ క్లబ్ సెక్రెటరి హమీద్ పాల్గొన్నారు.

నేడు మహిళలకు జిల్లాస్థాయి చదరంగ పోటీలు

జిల్లా యువజన క్రీడల అధికారి వై.తిరుపతిరావు

నవతెలంగాణ - పెద్దపల్లి : ఈ నెల 16న పెద్దపల్లి జిల్లాలో మహిళల కోసం జిల్లా స్థాయి చదరంగ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా యువజన క్రీడల అధికారి వై.తిరుపతిరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశానుసారం స్థానిక అమర్ చంద్ కల్యాణ మండపంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీలో పాల్గొనే వారు తమ పేర్లను 9515342207 నెంబర్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. గెలుపొందిన వారు ఫిబ్రవరి 17న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిథ్యం వహిస్తారని పేర్కొన్నారు.

8గ్రామాల పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు

ఎంపీపీ ఆరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్

నవతెలంగాణ - రామగిరి : రామగిరి మండలంలో 8 గ్రామపంచాయతీ భవనాల కు ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని ఎంపీపీ ఆరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్ తెలిపారు. బుధవా రం ఆమె కార్యాలయంలో మాట్లాడారు. పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇన్‌చార్జి మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో ప్రత్యేకంగా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడి ఒక్కో గ్రామానికి రూ.20లక్షల చొప్పున మంజూరు చేయించారని తెలిపారు. కల్వచర్ల, పన్నూర్, నాగేపల్లి, నవాబ్‌పేట, రాజాపూర్, బుధవారంపేట, చందనాపూర్, లొంకకేసారం గ్రామాలకు మంజూరయ్యాయని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు, జెడ్పీ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఐటీఎఫ్ బోనాల పండుగ విజయవంతం పట్ల హర్షం

పలువురికి మెమోంటోల అందజేత

నవతెలంగాణ - వేములవాడ : ఈ నెల 5న ఐటీఎఫ్ ఆధ్వర్యంలో వేములవాడలో నిర్వహించిన బద్ది పోచమ్మ అమ్మ వారికి బోనాలు కార్యక్రమం విజయవంతం కావడం పట్ల కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. వేములవాడలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన పలువురికి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కథలాపూర్‌కు చెందిన జంబర్తి మానస అవార్డు అందుకున్నారు. ఐటీఎఫ్ నాయకులు ఆమెకు అవార్డ్ అందజేశారు. తనకు అవార్డ్ రావడం పట్ల మానస సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

ఆలయానికి జూలపల్లి జెడ్పీటీసీ విరాళం

నవతెలంగాణ - జూలపల్లి : జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో రామాలయం నిర్మించడం గొప్ప విషయమని 1991-92 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులను జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ అభినందించారు. ఆలయ నిర్మాణంలో తనను కూడా భాగస్వామిని చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి కీర్తిశేషులు బొద్దుల నారాయణ జ్ఞాపకార్థం 1,00,116 రూపాయలు నిర్మాణానికి విరాళం అందజేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సొల్లు పద్మశ్యామ్, ఉపసర్పంచ్ చొప్పరి నర్సింగం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చాతల్ల కాంతయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, చిప్ప శ్రీకాంత్, నీపూరి మల్లేశం పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండలం జగదాంబ తండాలో సంత్ సేవలాల్ మహారాజ్ 284 జయంతిని ఘనంగా నిర్వహించారు. టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పాల్గొన్నారు. హనుమాన్ ఆలయం వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్దమ్మ స్టేజి నుండి హనుమాన్ టెంపుల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోమిరిశెట్టి విజయలక్ష్మణ్, నాయకులు పాపగారి వెంకటస్వామిగౌడ్, రాజారాం, ఎగదండి స్వామి, అశ్విని హాస్పిటల్ డాక్టర్ సత్యనారాయణ, లక్ష్మీపతి, గజల్‌లాల్ నాయక్, హరీష్ నాయక్, లింగం నాయక్, గంభీరావుపేట మండల సేవాలాల్ సమితి అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఎంపీటీసీ మూడు కవితఅంబర్ పాల్గొన్నారు.

ధావన్‌పెల్లిలో..

నవతెలంగాణ- రాయికల్: రాయికల్ మండలం ధావన్ పెల్లి గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటావానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యమునా రవీందర్, యూత్ నాయకులు సురేందర్ నాయక్ గ్రామ ఉపసర్పంచ్, ఎస్‌టి యూనియన్ జిల్లా ఇన్‌చార్జ్ హపావత్ బిక్కు నాయక్, మాదం మల్లేష్, గంగాధర్ నాయక్, భూక్య తిరుపతి, సురేష్, రాజన్న, గంగన్న, బలరాం, లోకేష్, బి.వెంకటేష్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదవాలి

సిరిసిల్ల డీఈఓ రాధాకిషన్

అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా విద్యాధికారి

నవతెలంగాణ - సిరిసిల్ల : పదోతరగతి విద్యార్థులకు పరీక్షల సమయం సమీపిస్తున్న క్రమంలో ఇష్టపడి క్రమశిక్షణతో చదవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని శివనగర్‌లో గల కుసుమరామయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చసిన సాయంకాల అల్పాహార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 10వ తరగతి విద్యార్థులకు రెండు మాసాల సమయం మాత్రమే ఉన్నదన్నారు. కాబట్టి సమయాన్ని వృథా చేయకుండా పట్టుదలగా క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు ఉదయం పాఠశాలలకు వచ్చి సాయంకాలం వరకు ఉండటం వలన ప్రభుత్వం ఆలోచించి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేసిందని అన్నారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం కార్యదర్శి అజిత్, బీసీడీ కార్యదర్శి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు పరబ్రహ్మమూర్తి, మోతలాల్, 29 వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ దేవయ్య, పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహా జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

టీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) వి.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - కరీంనగర్

శివరాత్రి మహా జాతర సందర్భంగా సందర్శకుల సౌకర్యార్థం వేములవాడకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్టు టీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) వి.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేవలం వేములవాడకు మాత్రమే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్రముఖ శైవ క్షేత్రాలకు బస్సులను నడుపనున్నట్టు తెలిపారు. కరీంనగర్, కోరుట్ల, మెట్‌పల్లి, జూబ్లీ బస్ స్టేషన్, సిరిసిల్ల, వరంగల్-హుజూరాబాద్, ఆర్మూర్, నర్సంపేట, వరంగల్, నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి ప్రాంతాల నుంచి ప్రతి ఏరియాకు 17, 18, 19వ తేదీల్లో ప్రతి రోజూ 20నుంచి 30బస్సులు నడపనున్నట్టు తెలిపారు. ఇవే కాకుండా భక్తుల సౌకర్యార్థం వేములవాడ బస్టాండ్ నుంచి గుడి వరకు 14మినీ బస్సుల ద్వారా ఉచితంగా సేవలు అందిస్తామని పేర్కొన్నారు. భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. మంథని నుంచి సిరొంచాకు భక్తుల రద్దీని బట్టి బస్సులు నడుపుతామని తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా అవసరమైతే అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

నవతెలంగాణ
రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 16 ఫిబ్రవరి 2023

108 వాహనంలో ప్రసవం..

సిబ్బంది చొరవతో తల్లీబిడ్డ క్షేమం

అంబులెన్స్‌లో పురుడు పోసిన సిబ్బంది

నవతెలంగాణ - వీర్నపల్లి : అత్యవసరంగా గర్భిణీని ఆస్పత్రికి తరలిస్తుండగా ఆమెకు 108లో సిబ్బంది ప్రసవం చేశారు. ఈ ఘటన మండలంలో చోటుచేసుకుంది. కొనరావుపేట్ మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన గంట రేఖకి పురిటి నొప్పులు రావడంతో 108కి సమచారం అందించారు. వెంటనే వీర్నపల్లి అంబులెన్స్ పైలెట్ బెస్తా శేఖర్, ఈఎంటి బొడ మధు సంఘటన స్థలానికి చేరుకొని సిరిసిల్ల ఆస్పత్రికి తరలిస్తున్నారు, మార్గంమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది పురుడు పోశారు. తల్లి ఆడ బిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. తరువాత వారిని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.

కనీస వేతనాల జీవోను వెంటనే విడుదల చేయాలి

- కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

నవతెలంగాణ - గోదావరిఖని : కనీస వేతనాల జీవోను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్లో పరిశ్రమల కనీస వేతనాల జీవోలను సవరించకుండా తొమ్మిది సంవత్సరాలుగా తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ జీవోలను విడుదల చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించాలని, పలు దఫాలుగా ఆందోళన, పోరాట కార్యక్రమాలు నిర్వహించినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కనీస వేతనాల సలహా మండలి కూడా కనీస వేతనం రూ.18వేలుగా నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయగా 2021లో ఐదు జీవోలను నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. కానీ యాజమాన్యాల, పరిశ్రమల అధిపతుల ఒత్తిడితో వాటిని నేటికీ గెజిట్ చేయకుండా పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని అన్నారు. నోటిఫికేషన్ అయినా జీవో నెంబర్ 22 ప్రకారం 18వేల రూపాయలు వివిధ పరిశ్రమల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు రావాలని, అందులో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, రైస్‌మిల్ తదితర పరిశ్రమల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు వర్తిస్తుందని అన్నారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరల మూలంగా వచ్చే కొద్దిపాటి జీతాలతోటి కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని, ఇప్పటికైనా నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను వెంటనే గెజిట్ చేయాలని, మిగతా పెండింగ్ జీవోలు అన్నింటిని సవరించే కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 15 నుంచి మార్చి ఒకటి వరకు వివిధ రూపాల్లో ఆందోళన పోరాట కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతంలో ఈ కనీస వేతనాలజీవోల విడుదలకే జరిగే పోరాటంలో కాంట్రాక్టు కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ పోరాటాల్లో భాగంగా ఫిబ్రవరి 15 నుండి 20 వరకు సర్వేలు, 21, 22 కార్మికుల సంతకాల సేకరణ, 25న ధర్నాలు, మార్చి 1న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల్లో కార్మికులందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు ఎం.రామాచారి, ఎస్.బిక్షపతి, ఎస్.శంకర్, తాండ్ర అంజయ్య, సిహెచ్.అరవింద్, భూమయ్య ఉపేందర్, నందిని, చంద్రయ్య, తదితరులున్నారు.

డిస్మిస్ చేయడం తగదు

నవతెలంగాణ - యైటింక్లయిన్ కాలనీ : భూపాలపల్లి కేటీకే మూడవ గని షార్ట్ ఫైరర్ సాదుల ప్రకాష్‌ను డిస్మిస్ చేయడం సింగరేణి యాజమాన్య నిరంకుశ చర్యలకు నిదర్శనమని సింగరేణి మైనింగ్ స్టాఫ్ కన్వీనర్ మాదాసి రామ్మూర్తి విమర్శించారు. బుధవారం యైటింక్లయిన్ కాలనీ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మికుల ప్రాణ రక్షణకు చిత్తశుద్ధితో పాటుపడుతున్న మైనింగ్ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం తగదని అన్నారు. సింగరేణి సంస్థలో గతంలో జరిగిన భారీ ప్రమాదాలలో సైతం ఇంతటి కఠినమైన శిక్షలు వేయలేదని వెల్లడించారు. కేటీకే మూడవ గని ప్రమాదాన్ని బూచిగా చూపి ఓవర్‌మెన్ శ్రీకాంత్‌ను షాట్ ఫైరర్‌గా హోదా తగ్గించడం, సర్దార్ వెంకటేశ్వర్లు సర్వీస్ ఇంక్రిమెంట్ల కోత విధించడం అన్యాయమన్నారు. సింగరేణి యాజమాన్యం మైనింగ్ సిబ్బందిపై తీసుకుంటున్న క్రమశిక్షణ చర్యలకు వ్యతిరేకంగా సింగరేణి గుర్తింపు యూనియన్, ప్రాతినిధ్య సంఘం, జాతీయ కార్మిక సంఘాలు, విప్లవ కార్మిక సంఘాలు కూడా పోరాటంలో ముందు నడవాలని విజ్ఞప్తి చేశారు. భూపాల్‌పల్లి మైనింగ్ సిబ్బందిపై విధించిన క్రమశిక్షణ చర్యలను ఉపసంహరించే వరకు పోరాడుతామని అన్నారు. యాజమాన్యం చెబుతున్న విధంగా సీఎంఆర్, ఎస్ఓపిలను కచ్చితంగా అమలుపరుస్తామని వెల్లడించారు. యాజమాన్యం దిగివచ్చే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో సింగరేణి మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్ కేంద్ర నాయకుడు నాగేల్లి సాంబయ్య, ఆర్జీ-2 ప్రధాన కార్యదర్శి కల్లెపు అనిల్ కుమార్, నాయకులు దొంగరి శ్రీనివాస్, వెంకటేష్, గొడుగు రాజయ్య, మాటేటి గణేష్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పనులు సకాలంలో పూర్తిచేయాలి

- మూడు రోజుల్లో సీసీ రోడ్ల ప్రతిపాదనలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- పంచాయతీ భవన నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి
- పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ
- పనులపై అధికారులను సమీక్ష

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ సంగీతసత్యనారాయణ

నవతెలంగాణ - పెద్దపల్లి

జిల్లాలోని గ్రామాల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్ఆర్‌జిఎస్ ద్వారా జిల్లాలో చేపట్టిన సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు, మన ఊరు - మన బడి పనులపై సంబంధిత జిల్లా అధికారులతో, ఎంపీడీఓలు, ఏఈలతో మండలాల వారీగా బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 497 సీసీ రోడ్డు పనులను రూ.25కోట్లతో పూర్తిచేసేందుకు పరిపాలన అనుమతులు మంజూరైనట్టు చెప్పారు. వాటికి సంబంధించిన ప్రతిపాదనలు మూడు రోజుల్లో తయారు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనుల పురోగతి వివరాలను కలెక్టర్ మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓలు క్షేత్రస్థాయిలో పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి చేసిన సీసీ రోడ్ల యుసిలను పూర్తిచేసి ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని సూచించారు. మంజూరు చేసిన ప్రతి సీసీ రోడ్డు భువన కాప్చరింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. గత సంవత్సరం జిల్లాలో మంజూరు చేసిన 424 సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో 135 పనులు ఇంకా జరగలేదని, వాటి ప్రస్తుత పరిస్థితి నివేదిక తయారు చేయాలని, ప్రారంభం కాని పనులు రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో 98 నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. వీటిలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీలలో వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల నిర్మాణ పనుల వివరాలను మండలాల వారీగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో చిన్నచిన్న సమస్యలు పరిష్కరించి త్వరితగతిన క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మన ఊరు - మన బడి కింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. ధర్మారం మండల ఏఈ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ వారం రోజుల వ్యవధిలో పని తీరు మెరుగుపర్చుకోవాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. సదరు అసిస్టెంట్ ఇంజినీర్‌కు మెమో జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మన ఊరు - మన బడి కింద మంజూరు చేసిన పనులు ఫిబ్రవరి చివరి వరకు, మార్చి 15, మార్చి చివరి నాటికి వివిధ పాఠశాలల వారీగా, ప్రణాళికాబద్ధంగా ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్ఆర్‌జీఎస్ కింద పాఠశాలలో మంజూరు చేసిన పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, మన ఊరు - మన బడి పనుల ఎఫ్‌టిఓ జనరేట్ చేసి బిల్లులు చెల్లించాలని సూచించారు. పనులు పూర్తి అవుతున్న పాఠశాలలో పెయింటింగ్ పనులు ప్రారంభం కావాలని, సదరు పాఠశాలలకు ఫర్నీచర్ వచ్చే విధంగా ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించాలని చెప్పారు. సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీధర్, డీఈఓ డి.మాధవి, తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతి కొత్త ఒరవడిలో..

నూతన పద్ధతిలో యాసంగి పత్తి సాగు

నవతెలంగాణ - చందుర్తి : రైతన్న ప్రత్యామ్నాయంగా పంట మార్పిడితో సీజనల్ పంటలపై అవగాహన ఉండాలని వ్యవసాయ అధికారులు సూచనలు లేనప్పటికీ రైతులు నూతన ఒరవడితో పంట సాగు చేస్తున్నారు. మండలంలోని మూడపల్లి గ్రామానికి చెందిన చిలుక శంకర్ అనే రైతు యాసంగిలో పత్తి సాగుపై దృష్టిపెట్టాడు. అదే గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద భూమి కౌలుకు తీసుకొని ఎకరం విస్తీర్ణంలో పత్తి సాగు చేశాడు. దీంతో వానాకాలం సీజన్‌లో వేసే సాగు కన్న యాసంగిలో దిగుబడి అధికంగా ఉంటుందని కొందరు రైతులు చెపుతున్నారు.

40సంవత్సరాల కిందట సాగు..

నలభై సంవత్సరాల కిందట రైతులు రబీలో పత్తి సాగు చేసేవారు. జనవరి మాసంలో దుక్కి దున్ని విత్తనాలు నాటే వారు. ఏప్రిల్ మాసంలో పత్తి దిగుబడి వచ్చేది. దీంతో పాత కాలపు పద్ధతులు మళ్లీ రైతులు పాటిస్తూ నూతన పంటలు సాగు చేస్తూ ఆ దిశగా దిగుబడి వైపు దృష్టి మళ్లిస్తున్నాడు.

యాసంగిలో పత్తి సాగుతో మంచి దిగుబడి

చిలుక శంకర్, రైతు

ఎక్కువగా వానాకాలంలో పత్తి సాగు చేయడంతో అధిక వర్షాలతో పత్తి దిగుబడి సరిగ్గా వచ్చేది కాదు. పెద్దలు గతంలో యాసంగిలో పత్తి పెట్టేవారట. నేను ఈ యాసంగిలో పత్తి సాగుచేస్తున్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

పెద్దపల్లి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ - రామగిరి : తెలంగాణ ప్రభుత్వం రెండవ విడతగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. బుధవారం రామగిరి మండలంలోని ఆదివారంపేట గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. తమ కండ్లను ఆరోగ్యాంగా పరి రక్షించు కోవాలని, అందుకోసం కంటి వెలుగు శిబిరాలకు వచ్చి పరీక్ష చేసుకువాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరెల్లి దేవక్కకొమరయ్యగౌడ్, ఎంపీడీఓ ఇనుముల రమేష్, ఎంపీఓ కాటం భాస్కర్, సర్పంచ్ మైదం కుమార్, కార్యదర్శి ఇరుగురాల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కన్నూరి రాజయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ - గోదావరిఖని : తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ముఖ్యమంత్రి కొండంత అండగా నిలుస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. జక్కుల రాహుల్ అనే అనారోగ్య బాధితునికి మంజూరైన 8లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే బుధవారం ఆయన నివాసంలో అందజేసి మాట్లాడారు.

కేంద్ర మంత్రిని కలిసిన బిఎంఎస్ నాయకులు

నవతెలంగాణ - గోదావరిఖని : కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రల్హాద్ జోషిని బిఎంఎస్ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఎబికెఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుధీర్ గురుడే బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంజిబి మినహా మిగతా అలవెన్స్‌లు, సామాజిక సురక్ష తదితర పెండింగ్ డిమాండ్లపై తొందరగా తొందరగా ఒప్పందం కుదుర్చేడానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్టు అధ్యక్షుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా దుబాసి శ్రీనివాస్

నవతెలంగాణ - ముత్తారం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముత్తారం మండల అధ్యక్షుడిగా దుబాసి శ్రీనివాస్ నియమితులయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, మంథని మండల అధ్యక్షుడు గోకుల రాజిరెడ్డి ముత్తారం మండల అధ్యక్షునిగా దుబాసి శ్రీనివాస్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నియమానికి కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బెల్లం అమ్మకం అనుమానితుల బైండోవర్

నవతెలంగాణ - వీర్నపల్లి : బెల్లం అమ్మకం అనుమానితులను బైండోవర్ చేసినట్టు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ ఎంపీఆర్.చంద్రశేఖర్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. మండలంలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తనిఖీలు చేశారు. గుడుంబా తయారీకి బెల్లం విక్రయిస్తున్నారన్న అనుమానంతో మద్దిమల్లకు చెందిన రావులపల్లి కృష్ణమూర్తి, వీర్నపల్లికి చెందిన చిదుర రమేష్‌ను ఇన్‌చార్జి తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ ఎదుట బైండోవర్ చేశామని సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చొప్పదండి : కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం, చైర్మన్ చొప్పదండి పట్టణం ఆరో వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు సూచించారు. చొప్పదండి పట్టణంలోని ఆరో వార్డులో కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్, మండల వైద్యాధికారి రమాదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జంగంరెడ్డిపల్లెలో కేంద్ర బృందం పర్యటన

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని జంగంరెడ్డి పల్లెలో బుధవారం కేంద్ర బృందం పర్యటించింది. స్థానిక సర్పంచ్ తూముకుంట శ్రీలతనరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. శ్మశాన వాటిక, బృహత్ పల్లెప్రకృతి వనం, ఇంకుడు గుంతలు, జిమ్, తదితర విషయాలను చూసి కేంద్ర బృందం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలను అభినందించారు. కేంద్ర బృంద సమస్యలను పాలక వర్గం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో కేంద్ర బృందం అధికారులు శాస్త్రవేత్త డాక్టర్ సుధీర్ కుమార్, ఇంజనీర్ ఎంఎల్.ఫ్రాంక్లిన్, ఎంపీడీఓ మీర్జా, అధికారులు పాల్గొన్నారు.

కత్తెరశాల జాతరలో ఎమ్మెల్యే దాసరి

నవతెలంగాణ - ఓదెల : ఓదెల మండలం కనగర్తి గ్రామంలో బుధవారం కత్తెర శాల మల్లన్న పట్నాల జాతరలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ పిట్టల రవికుమార్, సర్పంచ్ దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ సరోజనమొండయ్య, నాయకులు స్వామిగౌడ్, మణికంఠ, తాళ్లపెల్లి సదయ్య, తాళ్లపెల్లి దుర్గయ్య, మల్లెత్తుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు జిల్లా స్థాయి చెస్ పోటీలు

నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలకు ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా జిల్లా స్థాయి చెస్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16న సిరిసిల్ల పట్టణం రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ కొత్తపేట కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రాయికల్ : రాయికల్ మండలం కొత్తపేట గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అల్లకొండ చంద్ర సాయబు, ఉపాధ్యక్షులుగా దానవేణి మల్లేశం, ఆరెల్లి భూమయ్య, కోశాధికారిగా భీమనాతి గంగరాజం, కార్యదర్శులుగా మందుల గంగారెడ్డి, అన్నపు చిన్న గంగన్న,కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మందుల అంజన్ కుమార్, ఉపాధ్యక్షులుగా దానవేని రాములు, కాశిరెడ్డి నాగరాజు, కోశాధికారిగా మందుల సాయికుమార్, కార్యదర్శులుగా కాశిరెడ్డి శేఖర్, చొప్పరి రాజులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాటిపల్లి రాజశేఖర్, నాయకులు చింతలపల్లి గంగారెడ్డి, మండ రమేష్, కాటిపల్లి గంగారెడ్డి, లింగాల నర్సయ్య,మందుల నరేష్, సాయిలు, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

సీపీని కలిసిన బెల్లంపల్లి ఏసీపీ

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం : రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరిని కార్యాలయంలో బెల్లంపల్లి ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన పి.సదయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అధికారులను సమన్వయపరుస్తూ ప్రజలతో మంచి సత్సంబంధలు కలిగి, ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని ఏసీపీకి సూచించారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

నవతెలంగాణ - వీర్నపల్లి : తవీర్నపల్లి మండలం బాబయి చెరువు తండా, బావు సింగ్ తండా, సీతారాం నాయక్ తండా గ్రామాల్లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుగులోతు కళావతిసురేష్ నాయక్, సర్పంచులు బానోతు రవి, సుజాత, లక్ష్మి, నాయకుడు రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE DEPUTY REGISTRAR
OF CHITS KARIMNAGAR
ARB NO. 1210 OF 2021**

**Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar.**
...Applicant/Disputant
AND
Meesa Ramadevi & others
.....Opponents/Respondents
NOTICE

To,
Opponent No.2). Chatucoori.Ramulu s/o. Mallaiah, Aged (58) years, Occ: Govt Employee DEEAO/Executive Engineer R&B Division Peddapally, H no: 3-7-356/1, Vavilalapally, Karimnagar.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is **posted on 16 MAR 2023** for your appearance. On that day you have to appear in person **at 11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
**Deputy Registrar of chits/Arbitration
Karimnagar**

**BEFORE THE DEPUTY REGISTRAR
OF CHITS KARIMNAGAR
ARB NO. 119 OF 2022**

**Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar.**
...Applicant/Disputant
AND
G. Bhagyalaxmi & others
.....Opponents/Respondents
NOTICE

To,
Opponent No.3). Nalamancha Srinivas s/o. Shankaraiah, Aged (56) years, Occ: Business Kiranam Shop H.No: 10-1-645/1, Santhoshnagar, Karimnagar-505001.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is **posted on 16 MAR 2023** for your appearance. On that day you have to appear in person **at 11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
**Deputy Registrar of chits/Arbitration
Karimnagar**

**BEFORE THE DEPUTY REGISTRAR
OF CHITS KARIMNAGAR
ARB NO. 695 OF 2021**

**Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar.**
....Applicant/Disputant
AND
Sardar Ajith Singh & others
.......Opponents/Respondents

To,
Opponent No.1). Sardar Ajith Singh. S/o.Jeevan Singh. Aged about (35) years Occ Business, H.No:9-2-1, Bhagathnaga, Karimnagar.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is **posted on 16 MAR 2023** for your appearance. On that day you have to appear in person **at 11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
**Deputy Registrar of chits/Arbitration
Karimnagar**

**BEFORE THE DEPUTY REGISTRAR
OF CHITS KARIMNAGAR
ARB NO. 117 OF 2022**

**Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar.**
...Applicant/Disputant
AND
Jampala Raghu & others
...Opponents/Respondents
NOTICE

To,
Opponent No.1). Jampala Raghu S/o. Mallaiah aged about (43) Years, Occ: Business Vijaya Men's Parlour H No: 10-2-300, Vidyanagar, Karimnagar, H No: 4-73/3/17, Saraswathinagar, Karimnagar-505001.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is **posted on 16 MAR 2023** for your appearance. On that day you have to appear in person **at 11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
**Deputy Registrar of chits/Arbitration
Karimnagar**

**BEFORE THE DEPUTY REGISTRAR
OF CHITS KARIMNAGAR
ARB NO. 693 OF 2021**

**Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar.**
.......Applicant/Disputant
AND
Earla Soloman Raj & others
....Opponents/Respondents
NOTICE

To,
Opponent No.2). Shaik Abdulla, S/o.Shaik Salam, Aged about (54) years Occ Govt employee Roneo Operator AO/Expr circle office TSNPDCL, Karimnagar. H.No.8-5-20, Ameednagar, Laxminagar, Karimnagar.
Opponent No.4). Md. Khaja Moinuddin, S/o. Khamruddin, Aged about (47) years Occ Govt employee Office Subordinate AAO/ERO/NPDCL Metpally, H.No: 6-6-1013, Subhashnagar, karimnagar.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is **posted on 16 MAR 2023** for your appearance. On that day you have to appear in person **at 11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
**Deputy Registrar of chits/Arbitration,
Karimnagar**

**IN THE COURT OF THE HON'BLE
PRL. DISTRICT JUDGE::
AT KARIMNAGAR
I.A No. 353 OF 2022
In
U/Regd. A.S. No. OF 2023**
BETWEEN:
Penchala Rajeshwar Rao
...Petitioner/Appellant
AND
**1]Velichala Rayapu Reddy
2] Ravapalli Tirupathi Rao
3] Chilka Laxma Reddy**
..Respondents/ Respondents

To
R-2] Ravapalli Tirupathi Rao, S/o Not known to petitioner, Age: 40 yrs, Occ: Agriculture, R/o Ranipur H/o Kothapally(H) town of Karimnagar district

WHEREAS the above named petitioner/ appellant has filed the I.A under sec. 5 of Indian Limitation Act against you.

If you or anybody having any objection or claim in respect of above I.A he may directed to appear in person or through his pleader and file Counter, if any before the above said Court **on 01-03-2023 at 10:30 a.m.,** in case of making default the matter will be heard and decided as per available records.

Hence the notice.

// By order of the Court //
Date: 15-02-2022

Sd/-
**K. SHARATH CHANDER RAO
Advocate for Petitioner/Appellant**
#10-3-626, Bank Colony,
KARIMNAGAR-505 001.
Cell: 9701199469

**BEFORE THE DEPUTY REGISTRAR
OF CHITS KARIMNAGAR
ARB NO. 118 OF 2022**

Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar.
......Applicant/Disputant
AND
Kola Prabhakar & others
...Opponents/Respondents
NOTICE

To,
Opponent No.4). Maganti Srikanth S/o. Rajendra Prasad, aged about (42) Years Occ: Teacher LP II, ZPHS Gundam Pally, Mdl: Mallapur, Dist: Jagitial. R/o. H.No.9-19/5, Vill: Mogilipeta, Mdl: Mallapur, Dist: Jagitial-505331.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is **posted on 16 MAR 2023** for your appearance. On that day you have to appear in person **at 11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
**Deputy Registrar of chits/Arbitration
Karimnagar**

**IN THE COURT OF THE HON'BLE
JDUGE FAMILY COURT CUM ADDL.
DISTRICT JUDGE AT KARIMNAGAR
I.A.No.(473) of 2015
in
O.S.No.(26)of 2009**
Between:-
Smt. Etta Bharathi Devi & others
...Petitioners/Plaintiffs.
AND
Smt. Gudipati Kamala & others
...Respondents/Defendants.

To
1. Smt. Gudipati Kamala w/o. late Ramgopal Reddy, aged 55 years, Occ: Government Teacher, and Agriculture, R/o. Julapalli village proper and mandal, Karimnagar District.
2. Gudipati Hemantha Reddy S/o. late Ramgopal Reddy, aged 27 years, Occ: Student, R/o. Julapalli village proper and mandal and Karimnagar District.
3. Gudipati Shivani D/o. late Ramgopal Reddy, aged 25 years, Occ: Student, R/o. Julapalli village proper and mandal and Karimnagar District.

WHEREAS the above named appellant has filed the above petition, against you in which you are arrayed as Respondents No.1 to 3, the notices sent to you through court and registered post were returned as unnerved.

Hence Take notice that the above appeal is **posted on 09-03-2023, at 10:30 a.m.,** before the afore mentioned court, for your appearance and written statement, if any?. You are hereby directed to appear, in person or through pleader. In case of making default the said appeal will be heard and determined in your absence.

// By order of the Court //
Sd/-
**H. THIRUPATHI REDDY,
ADVOCATE
Counsel for the Plaintiffs**
H.No. 3-62, Arepally,
KARIMNAGAR
Cell: 9848797075.

త్రిపుర పోరు
03-2023 కౌంటింగ్ తేది
VOTE
CPI(M)

ఓటువేస్తామా?

బీజేపీ తీరుతో భయం గుప్పెట్లో త్రిపుర ఓటరు

బెదిరింపులు.. దాడులు.. విధ్వంసాలతో కాషాయపార్టీ భయానక తీరు
వామపక్ష పార్టీల నాయకులపై వరుస దాడులు
పార్టీ కార్యాలయాలు, అనుబంధ సంస్థల ఆఫీసుల ధ్వంసం
నగదు, మద్యం ప్రవాహం.. అధికార దుర్వినియోగం
నేడే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

ఈశాన్య రాష్ట్రం త్రిపుర అసెంబ్లీ ఎన్నికల సమరానికి సిద్ధమైంది. నేడు ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార బీజేపీ-ఐపీఎఫ్‌టీ కూటమి, ప్రధాన ప్రతిపక్షం సీపీఐ(ఎం) నేతృత్వంలోని కూటమి, ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు నేడు ఎన్నికల సంగ్రామంలో ఓటరు తీర్పును కోరనున్నారు. బీజేపీ పాలనలో మాత్రం త్రిపురలో రాజకీయ పరిస్థితులు గతంలో ఎన్నడూ లేనంతగా కిందకు దిగజారాయి. అధికార పార్టీకి కాస్త వ్యతిరేకంగా ఉన్నా.. ప్రతిపక్షానికి మద్దతు ఇచ్చినా.. భౌతిక దాడులు, బెదిరింపులు, హత్యా రాజకీయాలతో బీజేపీ చౌకబారు రాజకీయాలు చేసిందని విశ్లేషకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు సాధారణ ఓటరూ అభిప్రాయపడ్డారు.

అగర్తల : గతంలో ఎన్నికలు ఎప్పుడున్నా.. ప్రజలు టీస్టాళ్ల వద్దనో, దుకాణాల వద్దనో.. తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా పంచుకునే వారు. అయితే, ఇప్పుడు మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా మారింది. బీజేపీ పాలనలో రాజకీయాలపై చర్చ చేసుకునేంత స్వేచ్ఛకూడా ఇప్పుడు త్రిపురలో కనబడటం లేదు. 2018లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపురలో రాజకీయాలు దారుణంగా దిగజారాయని విశ్లేషకులు తెలిపారు. ఐదేండ్ల బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు పడిపోయాయన్నారు. ఈ ఐదేండ్ల పాలనలో లోక్‌సభ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, ఇతర ఉప ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కునూ స్వేచ్ఛగా వినియోగించుకోలేకపోయారని అన్నారు. దీంతో ఈ ఎన్నికల్లోనూ ఇవే పరిస్థితులు ఎదురవుతాయేమోనన్న భయంలో త్రిపుర ఓటరు ఉన్నారని విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్ర చరిత్రలో గతంలో చూడని పరిస్థితులను మించిన దృశ్యాలు బీజేపీ పాలనలో కనబడ్డాయన్నారు. ఐదేండ్ల పాలనలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీ ఎన్నికలలో బెదిరింపుల, హింస వంటివి చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. 2008, 2013, 2018 ఎన్నికలలో ఎన్నడూ కనిపించని ఆందోళన ఇప్పుడు త్రిపుర ఓటరులో కనిపిస్తున్నదన్నారు. గతేడాది డిసెంబర్ 31న 'జీరో హింస'కు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కిరణ్ గిట్టె పిలుపునిచ్చే స్థాయికి వెళ్లడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నదని అన్నారు. అయినప్పటికీ.. ప్రజలలో మాత్రం భయం పోవడం లేదు. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఓటరు లేవనెత్తుతున్న ప్రశ్న ఒక్కటే.. 'ఈ సారి మనం ఓటు వేయగలమా?' అని.

రాష్ట్రంలో బీజేపీ పాలనపై ప్రజలు విసుగు చెందారని సీపీఐ(ఎం), కాంగ్రెస్‌లు ఆరోపించాయి. దీంతో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారానికి దూరం చేయడమే లక్ష్యంగా సీపీఐ(ఎం)-కాంగ్రెస్ కూటమి ఎన్నికల బరిలో నిలుస్తున్నది. విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు మా ఐక్యత కోరుకున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరీ, ఆలిండియా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గత ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య ఓట్లు చీలి అది బీజేపీకి లాభం చేకూర్చిందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 నుంచి భయానక వాతావరణం నెలకొని ఉన్నది. రాష్ట్రంలో మంత్రుల ప్రమాణస్వీకారానికి ముందు బీజేపీ కార్యకర్తలు సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయాలు, లెనిన్ విగ్రహ ధ్వంసానికి దిగడం గమనార్హం. పంచాయతీ ఎన్నికలు, ఇతర స్థానిక ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు.. ఇలా ఏ ఒక్కటీ ఈ ఐదేండ్ల కాలంలో శాంతియుతంగా జరగలేదని విశ్లేషకులు తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో తూర్పు త్రిపుర ఎంపీ నియోజకవర్గంలోని 160 బూత్‌లలో రీపోలింగ్ జరిగింది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ తీరు ఎంత దారుణంగా ఉన్నదో ఇలాంటి ఘటనలే తెలియజేస్తాయని జితేంద్ర చౌదరీ అన్నారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలలకు వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ 96.6 శాతం సీట్లను సాధించిందని దూరదర్శన్ న్యూస్ రాసుకొచ్చింది. 6,646 సీట్లలలో 5,652 సీట్లు ఏకగ్రీవం అయ్యాయని పేర్కొన్నది. ఎన్నికలు జరగకుండా అంత భారీ మొత్తంలో సీట్లు ఏకగ్రీవం కావడమనేది ఎన్నికలు సక్రమంగా జరిగాయనడానికి నిదర్శనం కాదని విశ్లేషకులు తెలిపారు. ఈ ఎన్నికల్లో బెదిరింపులు, డబ్బు పంపకం, అధికార దుర్వినియోగం కీలక పాత్ర వహించిందని చెప్పారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదురు కావనడానికి హామీ ఏమిటని ప్రశ్నించారు.

కరోనా కాలంలో 2020లో త్రిపుర ట్రైబల్ ఏరియా అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (టీటీఏఏడీసీ) పదవీ కాలం ముగిసింది. ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం జరపకుండా చాలా కాలం పాటు వాయిదా వేశారు. అయితే, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరపాలని త్రిపుర హైకోర్టు ఆ సమయంలో ఒక ఉత్తర్వును జారీ చేయడం గమనార్హం.

సుదీర్ఘ వాయిదా అనంతరం 2021 ముగింపులో రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. హింస, రిగ్గింగ్ ఘటనలు చోటు చేసుకున్నాయి. అభ్యర్థులు పోలింగ్ బూత్‌లలోకి వెళ్లే అవకాశమూ లేకుండా పోయింది. బయటి వ్యక్తులు ఈవీఎంల బటన్‌లు నొక్కుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం కావడం గమనార్హం. ఈ ఘటనలతో అదనపు బలగాల మోహరింపునకు ఆ సమయంలో సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

మద్యం.. నగదు ప్రవాహం

ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ మద్యం, నగదును విచ్చల విడిగా ప్రయోగిస్తున్నది. రాష్ట్రమంతటా ఇవే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇందుకు బీజేపీ తన చేతిలో ఉన్న అధికారాన్ని వినియోగిస్తున్నది. గోమతి జిల్లాల్లో లక్షల రూపాయాల్లో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 15 కార్టున్ల మద్యం, 7500 గంజా మొక్కలను ధ్వంసం చేసినట్టు ఎన్నికల అధికారి చెప్పారు.

బరిలో 259 మంది

ఈనెల 4న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత చివరకు ఎన్నికల బరిలో 259 మంది నిలిచారు. మొత్తం 60 స్థానాలకు గానూ బీజేపీ 55 మందిని, ఐదింటిలో దాని మిత్రపక్షం ఐటీపీఎఫ్‌టీ నిలుపుతున్నది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వామపక్ష కూటమి 46 స్థానాలు (ఇందులో సీపీఐ(ఎం) 43 స్థానాలు, సీపీఐ, ఆర్ఎస్‌పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చెరొక స్థానాల్లో), అలాగే ఈ కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్ 13 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలుపుతున్నాయి. ఇంకొక స్థానాన్ని ఇండిపెండెంట్‌కు ఇచ్చాయి. ఇక టీఎంసీ పార్టీ 28 స్థానాల్లో, టిప్రా మోతా 43 సీట్లలో అభ్యర్థులను నిలిపింది. ఇతర చిన్న పార్టీల నుంచి 14 మంది, ఇండిపెండెంట్లు 55 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. త్రిపురలో మొత్తం 28 లక్షల మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించనున్నారు. మొత్తం 3337 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 28 బూత్‌లను తీవ్ర సమస్యాత్మక బూత్‌లుగా గుర్తించారు.

త్రిపుర ఎన్నికల్లో అమిత్ షా ప్రత్యక్ష జోక్యం ఎన్నికల సంఘానికి సీపీఐ(ఎం) లేఖ

త్రిపుర శాసనసభ ఎన్నికల్లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని ప్రభావితం చేస్తుండటంపై సీపీఐ(ఎం) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌కు సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి లేఖ రాశారు. సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కార్యదర్శి రాసిన లేఖను ఆయన జత చేశారు. శాసనసభ ఎన్నికల్లో నేరుగా కేంద్ర హెూంమంత్రి జోక్యం చేసుకోవడం చాలా ఆందోళనకర అంశమని ఏచూరి పేర్కొన్నారు. ఇదివరకు జరిగిన ఇసి సమావేశంలో కేంద్ర హెూంమంత్రి జోక్యం చేసుకొనే వీలుందని తాము ఆందోళన వ్యక్తం చేశామని ఆయన తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఆ సమావేశంలో ఈసీ హామీ ఇచ్చిందని ఏచూరి గుర్తు చేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జన హృదయ నేతలకు
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీహరిరావు
న్యామతాబాద్ శివాజీ

నిర్మల్ జిల్లా అభివృద్ధి ప్రదాత
ఇంద్రన్న గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
మేడారం ప్రదీప్ - అపర్ణ
లక్కాకుల నరహరి

కష్టజీవులపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

కలుపుకుపోవాలని సూచించారు. అలాగే బెంగాల్‌లో కార్మిక ఉద్యమం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే ముందుకెళుతోందని అన్నారు.

పేదరికం పోవాలి : సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

పేదరికం పోవడం ద్వారానే ప్రజల మనుగడ సాధ్యమవుతుందనీ, దీనికోసం కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా పోరా డాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పదో మహాసభలో ఆయన సౌహార్థ్ర సందేశమిచ్చారు. ఇటీవల కాలంలో అన్నిరంగాల కార్మికులు తీవ్ర దుర్భర పరిస్థితులను, అలాగే మతోన్మాదుల దాడులను ఎదుర్కొంటున్నారని వివరించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రక్రియ మరింత వేగవంతమైందని తెలిపారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థను బీజేపీ దెబ్బతీస్తున్నదనీ, నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్నదని వివరించారు. దీన్ని అడ్డుకోవాలంటే ప్రజలను మరింత చైతన్యం చేయాలని తెలిపారు. కలిసి పనిచేయడానికి ఉన్న అన్ని అవకాశాలనూ గుర్తించి ముందుకెళ్లాలని అన్నారు.

అన్ని పోరాటాలకు మా మద్దతు : భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల్

దేశంలో కీలకమైన పరిస్థి తుల్లో ఏఐఏడబ్ల్యూయూ మహాసభలు జరుగుతు న్నాయనీ, పేదరికం పోవా లనీ, సామాన్య ప్రజల మను గడ కోసం సంఘం నిర్వహించే అన్ని పోరాటాలకు బీకేఎంయూ తరుపున పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఏఐఏడబ్ల్యూయూ మహాసభలో సౌహార్ద్ర సందేశమిచ్చారు.

కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లోకి చొచ్చుకొస్తూ ప్రజల మధ్య చీలికలు తెస్తోందని అన్నారు. ఈ తరహా చర్యల వల్ల నష్టపోయేది పేదలు, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులేనని అన్నారు. దీన్ని ఐక్యంగా అడ్డుకోకపోతే దేశం తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందని అన్నారు.

10th All India Conference
BANSHERKELLA

అమరవీరులకు నివాళి...

దేశంలో వివిధ ఘటనల్లో అశువులు బాసిన అమరవీరులకు మహాసభ నివాళులర్పించింది. ఏఐఏడబ్ల్యూయూ జాయింట్ సెక్రటరీ అమియపాత్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో చనిపోయిన 33 మందికి సంతాపం ప్రకటించారు.

అలాగే వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాల్లో ఉంటూ మరణించిన 95 మందికి సంతాపం తెలిపారు. రైతాంగ పోరాట సమయంలో మరణించిన 735 మందితోపాటు లఖింపూర్ ఖేరీ ఘటనలో మృతిచెందిన వారికీ మహాసభ సంతాపం ప్రకటించింది. వీరితోపాటు బెంగాల్, త్రిపుర, కేరళలో ఉన్మాదుల చేతుల్లో హత్యకు గురైన వామపక్ష నాయకులు, కార్యకర్తలకు మహాసభ సంతాపం ప్రకటించింది.

ఆత్మహత్యలకు పాల్పడిన రైతులు మహిళలు, యువత, విద్యార్థులకూ సంతాపం ప్రకటించారు. హిందూత్వ వాదుల చేతుల్లో హతులైనవారికి, సీఏఏ ఆందోళనల్లో ప్రభుత్వ హింసలో ప్రాణాలు కోల్పోయిన వారికీ, వేర్పాటువాదులు, ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైన వారికీ సంతాప సూచకంగా ఒక నిముషం మౌనం పాటించారు.

మహాసభ నిర్వహణకు వేర్వేరు కమిటీల ఏర్పాటు

మహాసభ నిర్వహణకు వేర్వేరు కమిటీలను ప్రధాన కార్యదర్శి వెంకట్ ప్రతిపాదించారు. దీనికి మహాసభ ఆమోదం తెలిపింది. అధ్యక్షవర్గం : ఎ.విజయరాఘవన్, అమియపాత్ర, ఒ.ఎస్. అంబిక, ఎ.లాజర్, వి.వెంకటేశ్వర్లు, భూప్‌చంద్ ఛానూ, బ్రిజ్‌లాల్ భర్తీ

తీర్మానాల కమిటీ : వి.శివదాసన్, ఎన్.చంద్రన్, తుషార్‌ఘోష్, ఆర్.వెంకట్రాములు, దుర్గాస్వామి, శ్యామల్‌దే, చంద్రప్ప హెూష్కేర,

అర్హతల కమిటీ : విక్రమ్‌సింగ్, సిబి దేవదర్శనమ్, ఎ.అమృతలింగం, డి.సుబ్బారావు, బి.ప్రసాదు, బోలాప్రసాదు దివాకర్, సరితా శర్మ ప్రేమసింగ్, నిర్భన్ సర్దార్

మినిట్స్ కమిటీ : బలిరామ్ ఖుంబే, నిర్మల్‌నాయక్, పి.అరవిందాక్షన్ మాస్టారు, షకీర్ హుస్సేన్, సతీష్‌కుమార్, గీతా సాగర్ రామ్, నయన్‌భూయాన్, టి.బాబూమోహన్

స్టీరింగ్ కమిటీ : ఎ.విజయరాఘవన్, బి.వెంకట్, ఎం.వి.గోవిందన్‌మాస్టార్, అమియ పాత్ర, భానూ లాల్ సాహా, నిత్యానందస్వామి, ఎ.లాజర్‌భూప్, చాంద్‌ఛాను, కె.కోమలకుమారి, తుషార్ ఘోష్, వి.వెంకటేశ్వర్లు, బ్రిజ్‌లాల్ భార్తి, వి.శివదాసన్, విక్రమ్ సింగ్.

జన హృదయ నేతకు
జన్మదిన శుభాకాంక్షలు
జనం నచ్చిన నేత
శ్రీ అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ,
దేవాదాయ శాఖ మంత్రి గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
గండ్రత్ వెంకట రమణ
కౌన్సిలర్ 42వ వార్డు
పురపాలక సంఘం, నిర్మల్

జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు
శ్రమించడం మీ సుగుణం.. సాధించడం మీ నైజం..
అసాధారణ వ్యక్తిత్వమే మీ సొంతం.. అందరికీ అండగా నిలుస్తూ
ప్రగతే లక్ష్యంగా చేసుకొని నిరంతరం పట్టణ,
నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర అభివృద్ధి చేస్తున్న ప్రియతమ నాయకులు
శ్రీ అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ,
దేవాదాయ శాఖ మంత్రి గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
పోతుగంటి రమేష్‌కుమార్
కోఆప్షన్ సభ్యులు - గ్రామం పొట్టపెల్లి(కె)
ఎస్ఆర్ఎస్‌పి ముంపు గ్రామాల జిల్లా ప్రెసిడెంట్
రాష్ట్ర బీసీ సంఘం నాయకులు. నిర్మల్ జిల్లా ఆర్/ఓ పొట్టపెల్లి (కె)

క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం

బెంగాల్లో తృణమూల్ గూండాగిరీ, మతోన్మాద బీజేపీ దాడులను ఎదుర్కొంటున్నామనీ, అదే సమయంలో కార్యకర్తలు, వాలంటీర్లు కష్టపడి ఏర్పాట్లను పూర్తి చేశారని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య తెలిపారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ సందర్భంగా తొలిరోజు ఆయన మాట్లాడారు. తీవ్ర ఒత్తిడుల మధ్య ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. బెంగాల్లోని మిడ్నాపూర్‌లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ మరోసారి ఇక్కడ జరగడం అనందంగా ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో తృణమూల్ దాడులను ఎదుర్కొంటున్నామని వివరించారు. వామపక్ష ఉద్యమంలో బెంగాల్‌కు ముఖ్యంగా హౌరా ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు అనంతరం ఇటీవల కాలంలో బలోపేతమవుతోందని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో అన్నివైపుల నుంచి ఒత్తిడి వచ్చిందనీ, అయినా తాము ముందుకు వెళ్లామని చెప్పారు. వేదికలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం నిరాకరించిందని, ఇచ్చిన వారిపైనా ఒత్తిడులు పెంచిందని వివరించారు. అయి నా మొక్కవోని ధైర్యంతో తాము మహాసభ నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అయినా ఏర్పాట్లలో స్వల్ప లోపాలు ఏర్పడ్డాయనీ, వాటిని అధిగమించామని అన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన బెంగాల్లో ముఖ్యంగా కోల్‌కతా, హౌరా లాంటి నగరాల్లో ప్రస్తుతం భయానక వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రజాతంత్ర ఉద్యమాలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, కార్యకర్తలను, నాయకులను కోల్పోతున్నామని చెప్పారు. ప్రశ్నిస్తే చంపడం, దాడులు చేయడం తృణమూల్ పనిగా పెట్టుకుందని అన్నారు. వాటిని కూడా ధైర్యంగా ఎదుర్కొంటున్నామన్నారు.

ఉద్యోగ అవకాశం

ప్రముఖ తెలుగు దినపత్రిక నవతెలంగాణ అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పనిచేయుటకు ట్రాన్స్‌లేటర్లు (ఇంగ్లీషు నుండి తెలుగు అనువాదకులు) కావలెను. ఆకర్షణీయమైన వేతనం + ఇతర అలవెన్సులు ఉంటాయి. ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్ల పై లేదా క్రింది చిరునామాలో నేరుగా సంప్రదించగలరు.

నవతెలంగాణ
యం.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500020.
ఫోన్ : 9490099090, 9490099054

జన హృదయ నేతకు
జన్మదిన శుభాకాంక్షలు
శ్రమించడం మీ సుగుణం.. సాధించడం మీ నైజం...
అసాధారణ వ్యక్తిత్వమే మీ సొంతం..
అందరికీ అండగా నిలుస్తూ
ప్రగతే లక్ష్యంగా చేసుకొని నిరంతరం పట్టణ,
నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర
అభివృద్ధి చేస్తున్న ప్రియతమ నాయకులు
శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
శ్రీ అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ,
దేవాదాయ శాఖ మంత్రి గారికి
Happy Birthday
జన్మదిన శుభాకాంక్షలు
గండ్రత్ ఈశ్వర్
చైర్మన్
పురపాలక సంఘం, నిర్మల్

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.